
అక్టోబర్ - 2019

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



మహాత్మా గాంధీజీ
150వ జయంతి

## 5 oct 2019 World Teachers' Day



## YOUNG TEACHERS, THE FUTURE OF THE PROFESSION



గిరిజన టీచర్ల రాష్ట్ర సదస్సులో ఎమ్మెల్సీ రాము సూర్యారావు




ఆర్టికల్ 370 రద్దుపై గుంటూరు సదస్సులో ప్రసంగిస్తున్న ప్రొ॥ కె.నాగేశ్వర్

## కేంద్ర ప్రభుత్వ చట్టాలపై సదస్సులు




నెల్లూరులో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం




పశ్చిమగోదావరిలో ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు




అనంతపురంలో ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి




విశాఖపట్నంలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు




రాష్ట్ర ఆడిట్ వర్క్‌షాప్‌లో రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ కె.సత్తిరాజు



దిండిగల్‌లో జరిగిన మహిళా టీచర్ల వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ డెలిగేట్స్



ఇహెచ్‌ఎస్ సబ్ కమిటీ సమావేశంలో
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ




మోడల్ స్కూల్స్ టీచర్ల రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశంలో
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

అక్టోబర్ - 2019

సంపుటి- 45 సంచిక : 10



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు

కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు

యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం - అంతర్జాతీయం | - 4 |
| ఓ మహాత్మా! ఓ మహర్షీ! | - 5 |
| ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పథకం | - 7 |
| యువతరం ఉపాధ్యాయులు..... | - 9 |
| భూతాపంపై నిగ్గతీస్తున్న భావితరం | -11 |
| మహాత్మాగాంధీ చిన్ననాటి చదువు | -13 |
| నూతన విద్యావిధానం పయనమెటు? | -15 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -17 |
| జిల్లాలలో ప్రాతినిధ్యాలు | -19 |
| జాతీయ మహిళా టీచర్ల నాయకత్వ... | -22 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| సదస్సులు - సమవేశాలు | -24 |
| మండల/పట్టణ శాఖల నూతన కమిటీ | -36 |
| జిల్లా కలెక్టరేట్ల వద్ద ఫ్యాప్టో ధర్నాలు | -37 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా : | ₹ | 650-00 |
| సం॥ చందా : | ₹ | 150-00 |
| విడిప్రతి : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# గాంధీజీ వారసులు ఏవరు?

మహాత్మా గాంధీ 150వ జయంతిని జరుపుకుంటున్నాము. స్వాతంత్ర్యోద్యమ కాలంలో వలసవాదులకు వ్యతిరేకంగా జాతిని నడిపించడంలో నాయకత్వం వహించారు గాంధీజీ. జాతీయోద్యమాన్ని నడిపించడంలో సామాన్యుడి నుండి మేధావి వరకు ఏకోన్ముఖంగా నడిపించడంలో కృతకృత్యుడయ్యారు. భారతీయు లందరిలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చి స్వాతంత్ర్య సంగ్రామం ఉవ్వెత్తున జరిగేలా గాంధీజీ చేసిన కృషి మరవలేనిది.

స్వాతంత్ర్యం లభించిన సమయంలో ఆయన దేశ సమైక్యతకే ప్రాధాన్యత యిచ్చారు. అయినా దేశ విభజన జరగడం, అందునా దానికి మతం ప్రాతిపదిక కావడం ఆయనను కలిచివేసింది. చివరికి మతోన్మాదుల చేతిలోనే ఆయన బలి కావలసివచ్చింది.

గ్రామస్వరాజ్యం పరిఢవిల్లాలని గాంధీ ఆశించారు. గ్రామీణ ప్రాంతాలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలని భావించారు. అవసరమైన మేరకు భారీ పరిశ్రమలు రావాలని భావిస్తూనే, కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

స్వాతంత్ర్యం వచ్చి 70 సం॥లు దాటింది. ఈ కాలంలో పాలకులు గాంధీ ఆశయాలను ఏ మేరకు ముందుకు తీసుకెళ్ళారనేది చర్చనీయాంశమే. గాంధీని చంపిన వారి వారసులుగా ఎదిగిన వారు నేడు మేమే గాంధీకి వారసులమని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తున్నామని చెప్పకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. వికేంద్రీకరణ దిశగా గాంధీ ఆశయాలు ఉంటే, రాష్ట్రాల హక్కులు హరిస్తూ, ఫెడరలిజానికి తూట్లు పొడుస్తున్న పాలకులు గాంధీకి వారసులెలా అయ్యారో చెప్పాలి. మతోన్మాద చర్యలతో, మత ఆలోచనలతో కాశ్మీర్ వంటి సమస్యలను చూసే పాలకులు తామే దేశ భక్తులమని, గాంధీ వారసులమని చెప్పకోగలుగుతారా? వారికి ఆ హక్కు ఎక్కడది?

గాంధీ వారసులంటే కేవలం గాంధీ జయంతి రోజున ఆయనకు నివాళి అర్పిస్తే సరిపోతుందా! ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తూ పాలన కొనసాగించడం ఆయన వారసులకుండాల్సిన లక్షణమా! మతతత్వానికి వ్యతిరేకంగా గాంధీజీ 1936లో యంగ్ ఇండియాలో వ్రాసిన వ్యాసం ఈ వారసుల కళ్ళకు కనపడలేదా? హిందూ-ముస్లిం ఐక్యతకు, లౌకిక విధానానికి గాంధీ ప్రాధాన్యమిస్తే హిందూ-ముస్లింల మధ్య చిచ్చురేపే విధంగా పరిపాలన సాగించడం వారసుల విధానమా? ప్రశ్నించే గొంతులను నొక్కివేయడం గాంధీజీ బోధించిన అహింసా వాదానికి తార్కాణమా?

స్వాతంత్ర్య సంగ్రామంలో జాతి మొత్తాన్ని ఏకంచేసి జాతిపితగా నిలిచిన వ్యక్తి గాంధీజి. కాని మతతత్వ ధోరణులతో జాతుల మధ్య చిచ్చురేపుతున్న వ్యక్తులు నేటి తరం జాతిపితగా పిలిపించుకోవడం అది కూడా జాత్యహంకార ధోరణి ఉన్న వ్యక్తులతో పిలవబడటం దేనిని సూచిస్తుంది? కేవలం రాజకీయ అవసరాలకోసమే భారత దేశం మీద ప్రేమ నటిస్తున్న దేశాధినేతలతో అంటకాగడం మన దేశానికి ఏ విధమైన లాభమో చెప్పాలి. కేవలం ఇంటిపేరు గాంధీ అని ఉంటేనో, తామే వారసులమని ప్రకటించుకుంటేనో నిజమైన వారసులు కాలేరని గ్రహించాలి.

లౌకికతత్వం, మత సామరస్యం, గ్రామ స్వరాజ్యం అహింసా విధానం వంటి గాంధీ మార్గాలు నేటి పాలకులకు స్ఫూర్తి కావాలి. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే పాలకులకు కనువిప్పకావాలి. గాంధీజీ 150 జయంతి సందర్భంగా దేశ ప్రజలు ఆలోచించాలి. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలి. కీలెరిగి వాత పెట్టాలి. ఆ విధమైన చైతన్యం వస్తుందని, గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం వస్తుందని ఆశిద్దాం.

# జాతీయం అంతర్జాతీయం

## పెను ఒత్తిడిలో ప్రైవేట్ టీచర్! - NFER

తీవ్ర ఒత్తిడి గల కార్పొరేట్ ఉద్యోగాలు వదులుకొని చాలామంది టీచింగ్ ప్రొఫెషన్ లోకి వస్తున్నట్లు వింటున్నాం. ఈ వృత్తిలో ఇంటికి ముందుగా రాగలగడం, అధిక సెలవులు ఉండటం ఆకర్షణగా ఉంది. కానీ ఇటీవల NFER (National foundation for educational research) చేసిన అధ్యయనం బోధన మిగిలిన వృత్తుల కంటే చాలా ఒత్తిడితో కూడినదిగా చెప్పింది. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో బోధనా సమయం సాఫ్టువేర్ ఉద్యోగులు అంతగా ఎక్కువ గంటలు ఉంటోంది. ప్రతి ఐదు మందిలో ఇద్దరు టీచర్లు విశ్రాంతి సమయం తక్కువగా ఉన్నందున తీవ్ర అసంతృప్తితో వున్నట్లు అధ్యయనం తెలిపింది. నిరంతర టార్గెట్లే కాదు, అడ్మిషన్ మరియు పరీక్షల కాలాల్లో ఇంటి పనులు చేసుకోవడానికి కూడా అవకాశం ఉండడం లేదని టీచరు ఆవేదన చెందుతున్నారు. మరోవైపు అధిక మార్కుల ఫోబియా ఆవరించిఉన్న కాలంలో తల్లిదండ్రుల ప్రశ్నలు మా ఒత్తిడిని ద్విగుణీకృతం చేస్తున్నాయని ప్రైమరీ టీచర్లు ఆందోళన చెందుతున్నారు.

పిల్లల తల్లిదండ్రుల మధ్య, యాజమాన్యాల మధ్య నలిగిపోతున్న ప్రైవేట్ టీచర్ స్థితి ఇది. బోధన ఆహ్లాదకరంగానూ, వ్యక్తిత్వ వికాసంగానూ కాకుండా అధిక మార్కుల సంపాదనగా మారిపోయిన స్థితిలో సగటు కార్పొరేట్ టీచరు సంస్పందన ఇది.

## జమ్ము కాశ్మీర్లో పిల్లలు లేని తరగతి గదులు

60 రోజుల తర్వాత జమ్ము కాశ్మీర్ లో ప్రారంభమైన హై స్కూళ్లు పిల్లలు లేక ఎడారిని తలపించేలా బోసిపోయి ఉన్నాయి. స్కూళ్లలో ఎక్కువ భాగం బిల్డింగులు భద్రతా బలగాల వసతి గృహాలుగా నేటికి ఉన్నాయి. శ్రీనగర్లో లాలా చౌక్ లో ఉన్న హైయర్ సెకండరీ స్కూల్ లో 1500 మంది పిల్లలకు గాను ఇద్దరు మాత్రమే అదీ పరిస్థితిని కనుక్కోవడానికి స్కూలుకు వచ్చారు. భద్రతా బలగాల ప్రశ్నలతో హడలి వెనక్కి వెళ్లిపోయారు. బోధన ఎలా సాధించాలో తెలియని అయో మయంలో టీచర్లు ఉన్నారు. ఆగస్టు 5 తర్వాత నుండి ఆ స్కూల్లో 500 మంది భద్రతా బలగాలు తిష్ట వేసి ఉన్నాయి. వీళ్లను ఖాళీ చేయించడం ద్వారా మాత్రమే భోజనం వాతావరణం వస్తుందని టీచర్లు అంటున్నారు. దగ్గర్లో ఉన్న కోటి బాగ్ బాలికల స్కూలు స్థితి కూడా ఇలాగే ఉంది రేపు బడి ఉంటుందా? ఉండ దా? ఉంటే ఆటలు చదువులు సాఫీగా సాగుతాయా? ముళ్లకంచెలు, బారికేడ్లు దాటుకొని బడికి వెళ్లడం ఎలా ? ఎంతకాలం ఇలా? ఇది ఆట పాటల్లేని, చదువు సంధ్యలు లేని కాశ్మీరు బాల్యానికి క్షణక్షణం ఎదురవుతున్న, వేధిస్తున్న ప్రశ్నల పరంపర.





సిహెచ్. శ్రీహరి
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి


## నాణ్యమైన విద్యపై నీతిఅయోగ్ రిపోర్ట్

విద్య నాణ్యత పై నీతి అయోగ్ ఇటీవల విడుదల చేసిన రిపోర్టులో కేరళ, రాజస్థాన్ రాష్ట్రాలు ముందు పీఠిన నిలిచాయి. దేశం మొత్తంగా చూస్తే కేంద్ర పాలిత ప్రాంతం చండీగర్ ప్రథమ స్థానంలో వుండగా, ఎప్పట్లాగే ఉత్తర ప్రదేశ్ అట్టడుగు స్థానంలో నిలిచింది. అభ్యసన ఫలితాలు, స్కూలు అందుబాటు, విద్యావకాశాలు, భౌతిక వసతులు ఆధారంగా School Education Quality Index మొదటిసారిగా రిపోర్టు ఇచ్చింది. ఈ రిపోర్టు నేషనల్ అచీవ్ మెంట్ సర్వే (NAS), UDISE, రాష్ట్రాల ఇతర రిపోర్టుల ఆధారంగా ఈ అధ్యయనం జరిగింది. ఈ సర్వేలో పశ్చిమ బెంగాల్ నిరాకరించడంతో ఆ రాష్ట్రం ఈ ర్యాంకుల్లో లేదు. "సమాన అవకాశాలు" అనే ప్రమాణం ఆధారంగా చూస్తే దేశంలో తమిళ్ నాడు మొదటి స్థానంలో ఉంది. "అభ్యసన ఫలితాలు" అంశంలో కర్ణాటకది మొదటి స్థానం. 60% స్కోర్ చేసిన అయిదారు రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్ర ప్రదేశ్గా ఉండడం గమనార్హం.

## నో డిటెన్షన్ నుండి వైదొలిగిన తమిళనాడు

ఇకనుండి తమిళనాడు రాష్ట్రంలో 5,8 తరగతులకు కూడా బోర్డు పరీక్షలు నిర్వహిస్తారు. ఫలితాలు వచ్చిన తర్వాత రెండు నెలలకు మళ్లీ పరీక్ష పెడతారు. అందులో కూడా విద్యార్థులు ఫెయిల్ అయితే అదే తరగతి మళ్లీ చదవాల్సిఉంటుంది. ఈ మేరకు తమిళనాడు ప్రభుత్వం సర్కులర్ విడుదల చేసింది. రాబోయే విద్యా సంవత్సరం నుండి ఇది అమలు అవుతుందని ప్రకటించింది. దీంతో 8వ తరగతి వరకు "నో డిటెన్షన్" అని చెప్పిన విద్యాహక్కు చట్టం ప్రక్కన పెట్టినట్లయింది. RTE చట్టసవరణ చేయడం, నూతన విద్యా విధానం డ్రాఫ్ట్ లో 5, 8 తరగతుల డిటెన్షన్ ప్రతిపాదన నేపథ్యంలో ఈ తమిళనాడు పరిణామం జరిగింది. ఒక విద్యార్థి నేర్చుకోవడంలో వెనకబడటాన్ని అతని వ్యక్తిగత అంశంగా పరిగణించి ఫెయిల్ చేయడం అమానవీయం. నాణ్యమైన విద్యను అందించే భౌతిక పరిస్థితుల్ని సమకూర్చకుండా తప్పుకొనేందుకు ప్రభుత్వాలు ఎంచుకున్న అక్రమమైన మార్గం ఇది. ◆



# ఓ మహాత్మా! ఓ మహర్షీ!
# ఏది నీ తత్వం? ఏది నీ వారసత్వం?



వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

మన దేశంలో పుట్టి మనను గాదు ప్రపంచాన్ని సైతం తీవ్రంగా ప్రభావితం చేసిన వారిద్దరు. ఒకరు గౌతమబుద్ధుడు, మరొకరు మహాత్మా గాంధీ. దీనికి మనం గర్వపడాలి. ఇప్పుడు మనం గాంధీజీ 150వ జయంతి జరుపుకొంటున్నాం. సహజంగానే ఎవరికి వారు మేమే గాంధీ వారసులం అని ఈ సందర్భంగా ప్రకటించు కొంటున్నారు. "గాంధీయిజం అంటే ఏమిటి? ఆయ నిచ్చినది ఏ సందేశం, ఆయన జీవితాంతం నమ్మిన ఆచరించిన 'ఏ దృక్పథం ఆయనకింత అజరామర ఖ్యాతిని తెచ్చి పెట్టింది?. ప్రస్తుత కాలానికి ఆయన పాఠాలు ఏవి అత్యవసరం?" అనే దానిపైనా పెద్ద చర్చ జరుగుతోంది. పుంఖానుపుంఖాలుగా మేధావులు దీనిపై రాస్తున్నారు.

కేంద్రం భారత దేశాన్ని బహిరంగ మల విసర్జనరహిత దేశంగా ప్రకటించి దీన్ని గాంధీకి నిజమైన నివాళిగా పేర్కొంది. గత అయిదేళ్ళనుంచి స్వచ్ఛ భారత్‌లో చీపురు కట్టలకు గాంధీ కళ్ళద్దాలు జోడించి ప్రచారాన్ని హూరెత్తించింది. గౌతమబుద్ధుడిని దశావతా రాల్లో చేర్చి సరిపెట్టినట్టు గాంధీని కూడా పరిశుభ్రతకు ప్రతినిధిగా మార్చేసింది. నిజమే గాంధీజీ సబర్మతిలో పాయిఖానాలు శుభ్ర పరిచేవాడు. పారిశుద్ధ్యానికి ప్రతిరూపంగా తన ఆశ్రమం వుండాలని పట్టుబట్టేవాడు. మురికివాడల శుభ్రతకు కూడా నిర్విరామ పోరాట సమయంలోనూ పూనుకొనేవాడు. పరిసరాలు, శరీరాలు, మనస్సులూ స్వచ్ఛంగా వుండాలని బోధించేవారు. అయితే గాంధీయిజం అంటే ఇంతేనా?

### స్వాతంత్ర్యానికి కొంచెం ముందూ కొంచెం తర్వాతా!

తాత్విక చర్చల్లోకి పోకుండా ఆయన చివరి జీవితంలోకి కొంచెం తొంగిచూస్తే గాంధీ ఎందుకు మహాత్ముడయ్యాడో తెలుస్తుంది. "దురదృష్టవశాత్తు మన చరిత్ర స్వాతంత్ర్య సిద్ధితో ముగుస్తుంది" అంటారు ప్రముఖ చరిత్రకారులు రామచంద్ర గుహా. స్వాతంత్ర్యా నంతర చరిత్ర మరీ ముఖ్యంగా 1846-1948 కాలాన్ని తరచిచూస్తే అప్పుడు గాంధీ పోషించిన పాత్రను, పడ్డ మనోవేదనను, చివరకు ప్రాణత్యాగాన్ని మనసు పెట్టి అధ్యయనం చేస్తే అసలుసిసలు మహాత్ముడు అప్పుడు మనకు సాక్షాత్కరిస్తాడు. దీన్నివదిలేసి కళ్ళజోడునీ, కిర్రు చెప్పుల్నీ, దుడ్డు కర్రను, బోసి నవ్వుల్నీ ముందుకు తెచ్చి పక్కదారి పట్టిస్తే గాంధీజీకి ఇంతకన్నా చేసే అన్యాయం వుండదు.

భారత జాతీయ కాంగ్రెసు లాహోరు మహాసభ 1930 జనవరి 26న (చివరి ఆదివారం) స్వాతంత్ర్య దినోత్సవం వాడవాడలా జరుపుకోవాలని తీర్మానిం చింది. మానసికంగా భారతీయులు తాము స్వతంత్రులైనట్లు ఆనాటినుంచే భావించారు. రెండో ప్రపంచ యుద్ధం మొత్తం ప్రపంచ చరిత్రనే మలుపు తిప్పింది. దీంతో ఇక బ్రిటిష్ వారి పలాయనం ఖాయమని తేలిపోయింది. స్వయంగా తెల్లవారేదానికి 1948 జనవరి 26గా ముహూర్తం పెట్టారు. కానీ వైస్‌రాయ్, మౌంట్‌బాటన్ దీన్ని ముందుకు జరిపి ఆగష్టు 15కే అప్పగింతలు చేసేశారు. దీనివల్ల మత విద్వేషాల్ని, మారణకాండను అదుపు చెయ్యడంలో వైఫల్యం జరిగిందని కొందరు చరిత్ర కారులంటారు. అది వేరే సంగతి.

"చివరి బ్రిటిష్ సైనికుడు ఓడ ఎక్కగానే భారతదేశం శత్రు జాతుల మధ్య, మత శక్తుల మధ్య యుద్ధ భూమి అవుతుంది. గ్రేట్ బ్రిటన్ మెల్లగా స్థిరంగా భారత దేశానికి తీసుకువచ్చిన శాంతియుత, ప్రగతిశీల నాగరికత ఒక్క రాత్రిలో వినాశమవుతుంది" అనేది పాశ్చాత్య మేధావుల జోస్యం. అది తెల్లవారి ఆకాంక్ష కావచ్చు!

దీన్ని వమ్ము చెయ్యడం, భారతజాతిని ఏకతాటిమీద నిలబెట్టడం భవిష్యత్‌కోసం ఏకోన్ముఖంగా కదిలించడం అప్పటి మన నాయకత్వం ముందున్న సవాలూ, కర్తవ్యమూ. ఈ దశలో ఎవరు ఏ విధంగా వ్యవహరించారు?

### రెండు వాదాలూ, రెండు దుర్మార్గాలూ

"హిందూస్తాన్‌లోని హైందవేతర ప్రజలు హిందూ సంస్కృతి, భాషలను స్వీకరించాలి. హిందూ మతాన్ని తెలుసుకొని గౌరవించాలి. హిందూజాతి సంస్కృతులకు భిన్నంగా ఏ భావాలనూ కలిగి వుండకూడదు.... ఒక్క మాటలో వాళ్ళు విదేశీయులుగా వుండటం ఆపెయ్యాలి. లేక ఏమీ అడగకుండా ఏ హామీలూ కోరకుండా తమని ప్రథమగణ్యంగా, గొప్పగా చూడాలన్న భావం లేకుండా, పౌర హక్కులు కూడా కోరకుండా హిందూజాతి పూర్తి ఆధీనంలో ఈ దేశంలో వుండవచ్చు" (we or our Nation defined గోల్వల్కర్) ఇది ఒక వాదం. ఈ లక్ష్యం "ఏ అధికారం లేక వ్యక్తుల వల్ల వెనకంజవెయ్యడు" అనేది ఈ వాదానికి జోడింపు.

"హిందువులు, ముస్లింలు ఒక ఉమ్మడి జాతీయతపై పరిణయి స్తారనుకోడం ఒట్టికల. ఒకే భారత జాతి అనే తప్పుడు భావన. పరిమితులు దాటి ఎంతో దూరం వెళ్ళింది. మన కష్టాలన్నిటికి ఆదే

కారణం. మనంకనుక మన చర్యలను సమత్యులంలో సవరించు కోలేకపోతే అది భారత దేశాన్ని వినాశనం చేస్తుంది. హిందువులు, ముస్లింలు రెండు భిన్న మత దర్శనాలకు, సామాజిక ఆచారాలకు, సాహిత్యానికి చెందినవారు. వారిలో వారికి వివాహాలుండవు. కలిసి భోజనం కూడా చెయ్యరు. నిజానికి వాళ్ళు విరుద్ధ భావాలు ఊహాలపై ఆధారపడిన రెండు భిన్న నాగరికతలకు చెందినవాళ్ళు. జీవితంమీదా, జీవితం గురించీ వారి దృష్టికోణం భిన్నం" (ఎం.ఏ. జిన్నా ముస్లిం అధ్యక్షోపన్యాసం 1940.) ఇది రెండోవాదం. దీనికి తగ్గటు "ప్రస్తుతం అనుభవిస్తున్న బానిసత్వాన్ని, భవిష్యత్తులో హిందూ మత ప్రాబల్యాన్ని తొలగించుకోడానికి ప్రత్యక్షచర్యకు అగాల్సిన సమయం ఆసన్నమైందని 1946 జులైలోనే జిన్నా ప్రకటించి ప్రత్యక్షచర్యకు (డైరెక్ట్ యాక్షన్ డే) పిలుపునిచ్చారు.

ఇలా ద్విజాతి సిద్ధాంతాన్ని హిందూ, ముస్లిం మతతత్వ వాదులిద్దరూ ముందుకు తెచ్చారు. ఒకరి చర్యను దుర్మార్గాన్ని, మరొకరు తెలివిగా వాడుకొన్నారు. జనాన్ని విడదీసి స్వాతంత్ర్యానికి దాదాపు ఏడాదికి ముందే భారతదేశాన్ని మతకల్లోలాలతో తగలబెట్టనారంభించారు.

ఈ దుస్థితిలో మనకు స్వరాజ్యం వచ్చింది. తెల్ల దొరలు కూడా దీనికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఆజ్యంపోసారు.

### మన దృక్పథం–మన ప్రయత్నం

కానీ గాంధీజీ అప్పుడేమన్నారు? "స్వాతంత్ర్యం వచ్చింది భారత దేశానికిగానీ కాంగ్రెసుకు కాదు. ఏ పార్టీకి చెందిన వారైనా సరే సమర్ధులనిపించిన వారిని క్యాబినెట్లో చేర్చుకో"మని నెహ్రూకు సలహా ఇచ్చారు. కాంగ్రెసు బద్ధ శత్రువులైన మరొక మద్రాసు వ్యాపారి షణ్ముఖం, దళిత నాయకుడు అంబేడ్కర్, హిందూ మత నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ మొదటి క్యాబినెట్లోకి అలానే వచ్చారు. మౌలానా అబుల్ కలాం కాంగ్రెసు నాయకుడిగా వుండనే వున్నారు. 1947 ఆగష్టు 14 రాత్రి జరిగిన రాజ్యాంగ ప్రత్యేక సమావేశంలో మాట్లాడిన ముగ్గురిలో మొదటివాడు భారతీయ ముస్లింలకు ప్రాతినిధ్యం వహించే చౌదరీ ఖాలిజ్జమాన్! తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్, నెహ్రూలు ప్రసంగించారు! వారణాసిలో జాతీయ జండాను ఒక ముస్లిం ఎగురువేస్తే షిల్లాంగ్‌లో హిందూ, ముస్లిం యువజంటలు రెండు ఎగురువేశాయి. ఇదీ గాంధీ కోరుకొన్న భారతం.

"హిందువులకు తప్ప మరెవ్వరికీ ఇక్కడ చోటు లేదనీ, హిందువులు కానివాళ్ళు, ముఖ్యంగా ముస్లింలు ఇక్కడ వుండాలనుకొంటే హిందువుల బానిసలుగా మాత్రమే బ్రతకాలని హిందువులు భావించినట్లు యితే వాళ్ళు హిందూమతాన్ని చంపేస్తున్నారు" అని గాంధీ నేరుగా ఆర్.యస్.యస్. సభ్యులకే 1925లో చెప్పారు. ఇదీ గాంధీ తత్వం.

### అసాధారణ తపనా, సాహసం

కానీ 1946 ఆగష్టు 16న కలకత్తాలో ప్రారంభమైన హింస బీహారుకు, పంజాబుకూ, ఢిల్లీకి కూడా దావానలంలా ప్రాకింది. ఒక చోట ఒక మతం వారు ముందుంటే మరోచోట మరొకరు ముందున్నారు. సరిహద్దు అవార్డు ప్రకటించే నాటికి ముందే వలసలు మొదలయ్యాయి. ఎందరు దేశం వదిలివెళ్ళారు? ఎందరు కాందిశీకులయ్యారు? మరణించిన వారెంతమంది? ఆస్తినష్టం ఎంత? అనే లెక్కలు రకరకాలు వున్నా భారతదేశం కనీవినీ ఎరుగని ఘోరకలి ఇది.

గాంధీజీని ఇది తీవ్రంగా కలిచివేసింది. ఆయన దీనికి మౌనసాక్షిగా వుండలేకపోయ్యాడు. మళ్ళీ కర్ర తీసుకొని, కాలికి బలపం కట్టుకొని బయలుదేరాడు. దౌర్జన్యాలు మొదట తలెత్తిన గ్రామీణ బెంగాల్‌కు వెళ్ళాడు. ఆ ప్రాంతంలో నడవడమే కష్టం. బురద, రాళ్ళు. అప్పటికాయన వయస్సు 77 ఏళ్ళు! నడిచింది 116 మైళ్ళు! సుమారు వంద గ్రామాల్లో సమావేశాలు పెట్టాడు. ఆ తర్వాత బీహారులో పర్యటించాడు. అక్కడినుంచి ఢిల్లీ వెళ్ళాడు. అక్కడికి కాందిశీకులు పంజాబ్‌నుంచి వెల్లువెత్తుతున్నారు. స్వాతంత్ర్య దినానికి రెండు వారాల ముందు ఆయన ఢిల్లీ వదిలేసి కాశ్మీరంలో నాలుగు రోజులు గడిపాడు. అక్కడినుంచి మళ్ళీ కలకత్తాకు వెళ్ళాడు. మహ్మదీయులు అధికంగా వుండే బెలిఘాటియాలో నివాసం ఏర్పర్చుకొన్నారు.

ఆయన వున్నది ఒక శిధిల భవంతి, దీనికి తలుపులూ కిటికీలు ఏమీ లేవు. ఏ వైపునుంచయినా గుంపులు జొరబడవచ్చు. ఆయన పెట్టిన సభకు ఓ కథనం ప్రకారం ముప్పైవేలమంది హాజరయ్యారు. అవి పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల ప్రాంతాల్ని భారత్ పాక్‌లుగా విభజిస్తున్న రోజులు, అంతా అనుమానాస్పదం. అల్లకోల్లాలమయం. కలకత్తాలో సెప్టెంబరు 2న ఆయన చేసిన ఉపవాస దీక్ష చరిత్రాత్మకమైంది. మూడు రోజుల తర్వాత హిందూ, ముస్లిం నాయకులందరూ వచ్చి ఇక దొమ్మిలు జరగవని హామీ ఇచ్చిన తర్వాతనే ఆయన దీక్ష విరమించారు. ఏభైవేలమంది సైనికులకంటే ఆయుధ రహితుడైన ఒక వ్యక్తి ఎంతో ప్రభావితం చేశాడని మౌంట్‌బాటిన్ గాంధీ పాత్ర గురించి చెప్పుకొచ్చాడు. గవర్నరు జనరల్ సిబ్బంది ఒకరు తన డైరీలో "మానవ నాగరికతా మేధస్సుల పట్ల మన విశ్వాసాల్ని గాంధీజీ ఋజువు చేస్తున్నట్టున్నాడు. ఆ మత కలహాలు కాలంలో, వ్యక్తిగత కుట్రలనుండి, మూకల ఉన్మాదం దాకా మతోన్మాదపు రూపాలన్నీ చెలరేగుతున్న సమయంలో ఆయన ఒంటిరిగా, హేతుబద్ధంగా మాట్లాడగలిగారు" అని రాసుకొన్నాడు!

ఆయన పాకిస్తాన్‌కూ వెళ్ళాలనుకొన్నాడు. కానీ ఢిల్లీలోని ముస్లింలకు భద్రత కల్పించుకుండా అక్కడకు వెళ్ళడం నైతికంగాదని వాయిదా వేసుకొన్నాడు.

ఈ దశలోనే గాంధీ ప్రేరణతో కాంగ్రెసు అల్పసంఖ్యాక వర్గాల హక్కులపై 1947 సం॥లో ఒక తీర్మానం చేసింది "...పాకిస్తాన్ పరిస్థితి ఏదైనప్పటికీ భారతదేశం ఒక ప్రజాస్వామిక, లౌకిక రాజ్యాంగానే వుంటుంది. వారే మతానికి చెందిన వారయినప్పటికీ ఇక్కడి పౌరులందరూ అన్ని హక్కులు పూర్తిగా అనుభవిస్తారు... భారత దేశం తన సామర్థ్యం మేరకు అల్పసంఖ్యాకులను రక్షిస్తుంది. దురాక్రమణల నుండి వారి పౌర హక్కులను కాపాడుతుంది". ఇది భారతదేశ స్వభావాన్ని ఇప్పటికీ అర్థం పడుతుంది.

**(తరువాయి 8వ పేజీలో)**

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం

# ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పథకం

## ఇ.హెచ్.ఎస్. సబ్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు



షేక్ సాబ్జీ
రాష్ట్ర అధ్యక్షులు
యుటియఫ్

రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్స్‌కు అమలు చేస్తున్న ఎంప్లాయీస్ హెల్త్‌స్కీమ్ హెల్త్‌కార్డుల సక్రమ అమలు కోసం జిఓ ఆర్‌టి నం.162 హెల్త్, మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్, తేది.12.03.2019న ప్రభుత్వం దిగువ కమిటీని ఏర్పాటు చేసింది. ఫైనాన్స్ సెక్రటరీ ఛైర్మన్‌గాను, ఇహెచ్ఎస్ సిఇఓ ట్రస్ట్ కన్వీనర్ గాను, సభ్యులుగా డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ & అకౌంట్స్, ప్రెసిడెంట్ ఏపి ఎన్‌జిఓ, ఏపిఆర్ఎస్ఏ, ఎస్‌టియు, యుటియఫ్, ఏపిటిఎఫ్ 1938, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కలిపి 9మందితో సబ్ ఏర్పాటు చేసింది. కమిటీ మొదటి సమావేశం 2019 అక్టోబర్ 4న ఫైనాన్స్ సెక్రటరీ అధ్యక్షతన సచివాలయంనందు జరిగింది. సమావేశంనందు ఇహెచ్ఎస్ సిఇఓ, ట్రెజరీస్ డైరెక్టర్, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మరియు ఏపిఎన్‌జిఓ, ఏపిఆర్ఎస్ఏ, ఎస్‌టియు, ఏపిటిఎఫ్ మరియు పెన్షనర్ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

సమావేశంలో చర్చించిన ఆమోదించిన అంశాలు....

1. ప్రస్తుతం హెల్త్‌కార్డులపై చేసిన వైద్యానికి ప్రభుత్వం నెట్‌వర్క్ హాస్పటల్స్ యాజమాన్యాలకు చెల్లించవలసిన బకాయిలు 200 కోట్లు వుండటం వలన హెల్త్‌కార్డులపై వైద్యం సక్రమంగా అందటం లేదని సిఇఓ తెలిపారు. ఇప్పటికి ప్రభుత్వం విడుదల చేసిన 100 కోట్లు చెల్లించినప్పటికి ఇంకా 100 కోట్లు బకాయి వుందని వాటి చెల్లింపులకు మరో 100 కోట్లు విడుదల చేయాలని ఫైనాన్స్ సెక్రటరీని కోరటం జరిగింది. ఫైనాన్స్ సెక్రటరీ నిధుల విడుదలకు అంగీకరించారు.

   హెల్త్‌కార్డులు జనరేట్ అయి స్కీమ్‌లో చేరని వారి నుండి బకాయిలు వసూలు చేయాలని ఫైనాన్స్ సెక్రటరీ సూచించారు.
2. ఎంప్లాయీస్ హెల్త్‌స్కీమ్‌లో 2017-18 ఆర్థిక సంవత్సరంలో 396.18 కోట్లు, 2018-19 ఆర్థిక సంవత్సరంలో 407.68 కోట్లు ఖర్చు అయిందని ఎంప్లాయీస్ షేర్ సంవత్సరానికి 78 కోట్లు మాత్రమే వచ్చిందని తెలిపారు.
3. స్కీమ్ సక్రమంగా అమలు కావాలంటే ప్రస్తుత ఆర్థిక సం॥లో 384.85 కోట్లు ఖర్చు అవుతుందని అంచనావేశారు. 50% ఎంప్లాయీస్ షేర్‌గా 192.43 కోట్లు చెల్లించవలసి వుంటుందని, దీని ప్రకారం ప్రస్తుతం స్కీమ్‌లో వున్న ఉద్యోగులు 3,12,661, రిటైర్డ్ పర్సన్స్ 3,20,790 ప్రస్తుతం చెల్లిస్తున్నది 78 కోట్లు మాత్రమే అని తెలిపారు. ఎంప్లాయీస్ షేర్ 50% మేరకు ప్రస్తుతం వున్న 90,120 స్లాబ్‌లను 225,300 రూపాయలకు పెంపుదల చేయమని ప్రతిపాదించారు. జనవరి 2020 నుండి మెడికల్ రీయింబర్స్‌మెంట్ నిలుపుదల చేస్తామని తెలిపారు.
4. హెల్త్‌కార్డులపై అన్ని నెట్‌వర్క్ హాస్పటల్స్ 1885 డిసీజెస్‌లలో ఆయా హాస్పటల్‌లో వున్న వైద్య సేవలు అన్ని ఉచితంగా అందించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్న పక్షంలో సబ్ స్క్రిప్షన్ పెంపుదలకు అభ్యంతరము లేదని సంఘాలన్ని తెలిపాయి.
5. హెల్త్‌కార్డుపై వైద్యం చేయడానికి సంబంధించి ఏఏ ఆసుపత్రులలో ఏఏ వైద్య సేవలు అందిస్తారో వాటిని ఆన్‌లైన్‌లో పొందుపరచి హాస్పటల్ డిస్‌ప్లే బోర్డులో ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటిలో ఏ డిసీజ్‌కి సంబంధించి అయిన హెల్త్‌కార్డుపై వైద్యం నిరాకరించిన చో ఇహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పటల్స్ జాబితానుండి సదరు ఆసుపత్రిని తొలగించాలని  ఇహెచ్ఎస్ సిఇఓకు ఫైనాన్స్ సెక్రటరీ సూచించారు.
6. పెరిగిన సబ్‌స్క్రిప్షన్ ప్రకారం ఎంప్లాయీస్, పెన్షనర్స్ జీతాల నుండి మినహాయించిన సొమ్ము ప్రతినెల 15 కోట్లు అవుతుందని ఈ 15 కోట్లు ప్రతినెల 1వ తేదీ పిడి అక్కౌంట్‌లో జమ చేయటానికి చర్యలు తీసుకుంటామని ట్రెజరీస్ డైరెక్టర్ తెలిపారు. ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రతినెలా 15 కోట్లు ఇహెచ్ఎస్ పిడి అక్కౌంట్‌కు జమ చేయటానికి ఫైనాన్స్ సెక్రటరీ ఆమోదించారు.
7. ఏపి వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు 4038, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు 3,148, యూనివర్శిటీ ఉద్యోగులు 4453, లైబ్రరీ ఉద్యోగులు 709, ఏపి మోడల్ స్కూల్సు ఉపాధ్యాయులు 2043, ఎయిడెడ్ ఉపాధ్యాయులు 8125 మొత్తం 22516మందికి హెల్త్‌కార్డులు జారీ చేయాలని తీర్మానించింది. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు జారీ చేయటానికి ఎయిడెడ్ యాజమాన్యము నుండి అనుమతి పొందాలని నిర్ణయించారు.

6. అర్హత వుండి ఇంకా స్కీమ్‌లో చేరకుండా వున్న ఉద్యోగులు, పెన్షనర్స్ వివరాలను ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ నుండి డేటా తెప్పించి వారందరికి కార్డులు జారీచేయాలని తీర్మానించడం జరిగింది.

7. డెప్యుటేషన్‌పై ఇతర డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న వారికి హెల్త్ కార్డులు జారీ చేయటానికి నిర్ణయించారు.

8. జిఓ 492 హెల్త్, మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ తేది.27.09.2018 ప్రకారం వన్‌టైమ్ మాస్టర్ హెల్త్ చెకప్‌కి సంబంధించి 50% ప్రభుత్వం, 50% ఉద్యోగులు, పెన్షనర్స్ భరించే విధంగా జిఓ జారీచేశారు. దీని అమలుకు సంబంధించి వన్‌టైమ్ హెల్త్ చెకప్‌కి అయ్యే ఖర్చు పూర్తిగా ప్రభుత్వమే భరించే విధంగా సవరించాలని కోరాం.

తదుపరి సమావేశంలో చర్చించాలని వాయిదావేశారు. ◆

(6వ పేజీ తరువాయి)

# ఓ మహాత్మా! ఓ మహర్షీ!

### అసలుసిసలు కర్మయోగి

ఢిల్లీలో రాజ్యాంగ సభ సమావేశం స్వాతంత్ర్య దినాన అర్ధరాత్రి జరుపుకొంటున్నప్పుడు, అందరూ గాంధీకి జేజేలు పలికారు. కానీ దేశమంతా కోలాహల తరంగాలలో ఉయ్యాలలూగుతున్నప్పుడు గాంధీజీ ఢిల్లీలో లేరు! ఏ ఉత్సవాల్లోనూ ఆయన పాల్గొనలేదు! అప్పుడాయన కలకత్తాలో వున్నారు" మర్నాడు ఏ విధంగా ఉత్సవాలు జరపాలని బెంగాల్ ముఖ్యమంత్రి ఆయన్ను అడిగితే "జనం తిండిలేక ఛస్తున్నారు. ఈ విధ్వంసంలో నువ్వు ఉత్సవాలు జరపాలను కొంటున్నావా?" అని చీవాట్లు పెట్టాడు.

అప్పటి పెద్ద పత్రిక "హిందూస్తాన్ టైమ్స్" ఏదైనా సందేశం ఇమ్మని అడిగితే 'తనకేం తట్టడం లేదన్నాడు! బి.బి.సి. ఆయన్ను ఇంటర్వ్యూ కోరితే" నాకు ఇంగ్లీషు తెలుసునన్న సంగతి వారిని మరిచి పొమ్మనండి'' అన్నాడు. నిజానికది భూఖండమంతా ప్రసారమయ్యే సందేశం! ఆగష్టు 15ను ఇరవైనాలుగు గంటల ఉప వాసంలో గడిపాడు!

### ఆత్మార్పణం

రెండో ప్రపంచ యుద్ధంలో భారతీయులిచ్చిన చందాలవల్ల బ్రిటన్ 550 మిలియన్లు మన దేశానికి అప్పు పడింది. అది స్వరాజ్యం వచ్చేనాటికి ఇండియాలో వుండి పోయింది. అందులో పాకిస్తాన్‌కూ వాటా వుంది. కానీ కాశ్మీర్‌పై పాకిస్తాన్ దాడి చెయ్యడంతో భారత ప్రభుత్వం దాన్ని తొక్కిపట్టింది. ఇంత చిన్న సొమ్ము దగ్గర పేచీ ఎందుకని, వివాదాలు వీలున్నంత తగ్గించుకోవాలని గాంధీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. ప్రభుత్వం కదలకపోవడంతో ఉపవాస దీక్షబూనాడు. 1948 జనవరి 15న ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసింది. దీంతో ఆయన దీక్ష విరమించాడు.

దీన్ని భరించలేక జనవరి 20న పంజాబీ కాందిశీకుడు మదన్‌లాల్ ప్రార్ధనా మందిరంలో బాంబు విసిరి గాంధీని చంపాలని ప్రయత్నించి విఫలమయ్యాడు. ఇంత జరిగినా గాంధీ జనం మధ్యనే వున్నాడు. "భౌగోళికంగా, రాజకీయంగా ఇండియా రెండుగా విడిపోయినప్పటికీ, హృదయాలలో మనం ఇప్పటికీ స్నేహితులుగా సోదరులుగా వుంటాం" అని ఆయన జనవరి 26న అదే ప్రార్ధనా స్థలంలో వివరించాడు. ఈ పాపానికే గాడ్సే చేతిలో ప్రాణాలు వదిలాడు. "మహాత్ముడిది అనునిత్యం, నిరంతరంగా ముస్లింల పట్ల కొనసాగించే తార్పుడు వ్యవహారం. ఆయన చివరి పక్షపాత ఉప వాస దీక్షలో ఇది పతాక స్థాయికి చేరింది. వెంటనే అతని ఉనికిని అంతం చేయాలనే నిర్ధారణకు వచ్చేట్లు – అది అంకుశంలా నన్ను పొడిచింది" అని గాడ్సే తనని సమర్ధించుకొంటూ మరణశిక్షకు ముందు ఉపన్యాసం ఇచ్చాడు. గాంధీకి తగిలింది ఒక తూటానే గావచ్చు కానీ "మంచిగా వుండటం ఎంత ప్రమాదకరమో ఇది మీకు తెల్పుతుంది'' (బెర్నార్డ్‌షా) అన్న మాటలు చరిత్రలో ఎన్నేళ్ళయినా మనకు తూటాల్లా తగులుతూనే వుంటాయి.

"మహాత్మాజీ మన ముందుంచిన ప్రేమ, అహింసల సందేశాన్ని ప్రచారం చెయ్యండి. మనం చేసిన పాపాలకు ప్రపంచంలోనే మహాత్ముడయిన వ్యక్తి ప్రాణాలర్పించాల్సి రావడం మనకు సిగ్గుచేటు ఆయన బతికి వున్నప్పుడు మనం ఆయన్ని అనుసరించలేదు. ఇప్పుడాయన చనిపోయాడు, ఇప్పుడయినా ఆయన అడుగు జాడలవెంట నడుద్దాం" నిర్వేదంతో అన్నాడు పటేల్.

"భారతీయులు ఇప్పుడు కలిసిమెలిసి మతతత్వమనే విషపు పురుగుతో పోరాటం చేస్తారు. అది మన యుగంలోనే మహా పురుషుడయిన వ్యక్తిని చంపింది" అంటాడు నెహ్రూ.

### ఏది గాంధీయిజం? ఎవరు గాంధీ వారసులు?

ఇప్పుడు మళ్ళీ ఒకసారి మనం వెనక్కి వద్దాం. ఏది గాంధీ యిజం? ఆది మహాత్ముడికి నిజమైన నివాళి? ప్రపంచంలో విముక్తి పోరాటాలకు అంతర్యుద్ధాలకు నాయకత్వం వహించిన వారందరూ ఆ దేశ ప్రధానులు, అధ్యక్షులు అయ్యారు. ఒక్క గాంధీజీనే దానికి మినహాయింపు. మన ప్రస్తుత రాజకీయ నాయకులు దీన్నుంచి ఆవగింజంత అయినా నేర్చుకొంటారా?

దాదాపు 30 ఏళ్ళు జాతిని ఏకతాటి మీద నడిపించి, అవిశ్రాంత పోరాటం చేసి స్వరాజ్యం వచ్చిన రోజుల్లోనయినా సంబరాల్లో పాల్గొనకపోగా "ఈ విధ్వంసంలో ఉత్సవాలు జరుపుకోవడమా" అనగల్గడం గాంధీకి తప్ప మరెవ్వరికి సాధ్యం!

ప్రపంచమంతా మార్మోగే అవకాశంవున్నా బిబిసి లాంటి ఛానళ్ళకు కూడా స్వాతంత్ర్య దినాన ఇంటర్వ్యూ ఇవ్వకుండా వుండిపోయిన గాంధీజీ నుంచి మన నాయకులేమైనా నేర్చుకోగలరా? వేలకోట్లు కేవలం ప్రచార్భాటాలకు ఖర్చుచేసి జనాన్ని భావోద్వేగాల్లో ముంచి తేల్చాలనుకొనే ప్రస్తుత నాయకులకు అసలు గాంధీ అర్ధమవుతాడంటారా?

ఉన్మాదం తలకెక్కి నిట్టనిలువునా చీలి రక్తం పారిస్తున్న రెండు మతశక్తుల మధ్య నిలబడి శాంతి అహింసల్ని, సోదరత్వాన్ని ప్రబోధిస్తూ ప్రాణాలర్పించడానికి సిద్ధమైన మహాత్ముడికి ఇప్పటి పాలకులకు పోలికేమిటి? మనిషిని మతంవైపు నుంచి తప్ప మనిషిగా చూడలేని వారికి గాంధీజీ అర్ధమవుతాననుకోడం భ్రమకాదా?

అవును మనం అహింసను అంగీకరించం. సామరస్యాన్ని ఒప్పుకోం. మతంలోని నైతికతను చూడం గాక చూడం. ప్రజల కోసం ఏ త్యాగం చెయ్యం. రేపు ఏమవుతుందని దేశం గురించి ఆలోచించం. మనకు అఖండ భారతం కావాలి. ఎన్నికలొచ్చి నప్పుడల్లా ఏదో యుద్ధం కావాలి. భావోద్వేగాలు కావాలి. మనకు దేశమంటే మనుషులుకాదు, మట్టి.

అయినా గాంధీ కూడా కావాలి. అది రాజకీయ అవసరం. ప్రజల్ని నమ్మించడానికి అవసరం. ప్రపంచాన్ని మభ్య పెట్టడానికి అవసరం. అందుకే ఖద్దరు ధరిస్తాం. నెత్తిని గాంధీ టోపీ పెట్టు కొంటాం. తెలివిగా గాంధీయిజాన్ని పారిశుద్ధ్యానికి పరిమితం చేస్తాం. ఆ పేరుతో గాంధీజీని ఎంతయినా పొగుడుతుండొచ్చు. అడ్డం పెట్టుకోవచ్చు. సారాన్ని మాత్రం నిలువు లోతు గోతిలో పూడ్చి పెట్టవచ్చు!

కానీ ప్రపంచానికి మొత్తం గాంధీ కావాలి. ఆయన అహింసా సత్యాలు, శాంతి సామరస్యాలు, లౌకికతా సహనాలు, నిజాయితీ నిరాడంబరతలు, దీక్షా త్యాగాలు దానికి కావాలి. కులం, మతం, జాతి, ప్రాంతాలతో నిమిత్తం లేని సర్వ మానవ సోదరతా సౌభ్రాతృత్వాలు ఆయన్నించి కావాలి!

దీన్ని మనసా, వాచా, కర్మణా నమ్మేవాడే ఆయనకు నిజమైన వారసుడు. దీన్ని చిత్తశుద్ధితో ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి. ◆




# యువతరం ఉపాధ్యాయులు - వృత్తి గౌరవం

నాగటి నారాయణ
ఎస్‌టిఎఫ్ఐ పూర్వ ఉపాధ్యక్షులు
9490300577

అక్టోబర్ 5 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం. ఈ సందర్భంగా జగమెరిగిన ఉపాధ్యాయ వృత్తిని, వివిధ దేశాల్లో ఉపాధ్యాయుల పరిస్థితిని పరామర్శించడం పరిపాటి. 'ఏమి చదువుతున్నావ్, చదువుకుని ఏమి కావాలనుకుంటున్నావ్' అని పిల్లలను పెద్దలు అడగడం, విద్యార్థులను అధికారులు ప్రశ్నించడం ఆనవాయితీ. 'కలెక్టర్ అవుతా, డాక్టర్ అవుతా, లాయర్ అవుతా, టీచర్ అవుతా' అని పిల్లలు జవాబు చెబుతుంటే 'శభాష్, వెరీ గుడ్' అని ప్రోత్సహించడం షరా మాములే. కాగా వర్కీ ఫౌండేషన్ అనే అంతర్జాతీయ సంస్థ అధిక జనాభా గల 35 దేశాలలో 2013లో మరియు 2018లో ఓ సర్వే చేసింది. సమాజానికి ఉపయోగ పడుతున్న 14 రకాల వృత్తులలో దేనికి ఏ ర్యాంక్ యిస్తారో చెప్పాలని ప్రతి దేశంలో వెయ్యిమంది సాధారణ ప్రజల అభిప్రాయాలను సేకరించింది. హైయస్ట్ ర్యాంక్ 14 నుండి లోయస్ట్ ర్యాంక్ 1 వరకు వివిధ వృత్తుల వారి యావరేజ్ ర్యాంక్స్‌లో మూడు స్థాయిల (హెడ్మాస్టర్, సెకండరీ, ప్రైమరీ) ఉపాధ్యాయులకు కలిపి చూస్తే మధ్యస్తంగా 7వ ర్యాంక్ లభిస్తుంది.

| వృత్తి | సగటు ర్యాంక్ |
|---|---|
| 1. డాక్టర్ | 11.6 |
| 2. లాయర్ | 9.5 |
| 3. ఇంజినీర్ | 9.1 |
| 4. హెడ్ టీచర్ | 8.1 |
| 5. పోలీస్ ఆఫీసర్ | 7.8 |
| 6. నర్స్ | 7.4 |
| 7. ఎకౌంటెంట్ | 7.3 |
| 8. స్థానిక ప్రభుత్వ అధికా | 7.3 |
| 9. మేనేజిమెంట్ కన్సల్టెంట్ | 7.1 |
| 10. సెకండరీ స్కూల్ టీచర్ | 7.0 |
| 11. ప్రైమరీ స్కూల్ టీచర్ | 6.4 |
| 12. వెబ్ డిజైనర్ | 5.9 |
| 13. సోషల్ వర్కర్ | 5.8 |
| 14. లైబ్రేరియన్ | 4.6 |

ప్రజాభిప్రాయం మేరకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కంటే సెకండరీ స్కూల్ టీచర్స్‌కు, వారికంటే హెడ్మాస్టర్లకు ఎక్కువ గౌరవం లభిస్తున్నట్లు సర్వే పేర్కొన్నది. ఇతర వృత్తులతో పోల్చితే డాక్టర్లతో సమానమని చైనా, మలేషియా, రష్యా, దేశాల వారు చెబితే, లైబ్రేరియన్లతో సమానమని ఇండియాతో సహా అమెరికా, స్పెయిన్, టర్కీ, కెనడా, ఫ్రాన్స్ దేశాల్లో చెప్పారట. ఉపాధ్యాయులు బుక్కిష్ నాలెడ్జి మాత్రమేనని యిస్తారని వారి అభిప్రాయం కావచ్చు. ఎక్కువ దేశాల్లో సోషల్ వర్కర్స్‌తో సమానమని కూడా చెప్పినట్లు సర్వేలో నమోదు చేసారు. సంపద, ఆదాయం, ఆర్థిక హోదాను బట్టి సామాజిక హోదా వుంటుందనే విషయం తెలిసిందే. పనికి తగిన వేతనం కావాలనే డిమాండ్ సర్వే సర్వత్రా వుంటుంది. కాగా సింగపూర్, స్పెయిన్, జర్మనీ, స్విట్జర్లాండ్ తదితర కొన్ని దేశాల్లో ఉపాధ్యాయులకు అధిక జీతాలు లభిస్తున్నా చాలా దేశాల్లో తక్కువ జీతాలే చెల్లించడం జరుగుతోంది. 'ప్రోగ్రామ్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ అసెస్మెంట్ (పిఐఎస్ఏ)' ద్వారా వివిధ దేశాల్లోని పదిహేను సంవత్సరాల వయసు గల విద్యార్థులకు మూడేళ్లకోసారి చదవడం, లెక్కలు చేయడం, సైన్స్ పరిజ్ఞానంలో అంతర్జాతీయ పరీక్ష నిర్వహించ బడుతోంది. అందులో అధికంగా అభ్యసన సామర్థ్యాలు సాధించిన విద్యార్థులు వుండే దేశాల్లోని ఉపాధ్యాయులకు జీతాలు కూడా అధికంగా వున్నట్లు తెలుస్తోంది.

చైనా, ఇండియా, మలేషియా, ఘనా మరో నాలుగు దేశాల్లోని తల్లిదండ్రుల్లో దాదాపు సగం మంది తమ బిడ్డలు ఉపాధ్యాయులు కావాలని కోరుకుంటున్నట్లు సర్వే తెలిపింది. ప్రజల అభిప్రాయాలు, తల్లిదండ్రుల ఆకాంక్షలు, అధిక జీతాలు, వృత్తిలో నైపుణ్యత, బోధనా సామర్థ్యం, విద్యార్థుల అభ్యసన స్థాయి మున్నగు ప్రాతిపదికల ఆధారంగా ఉపాధ్యాయులకు లభిస్తున్న గౌరవాన్ని బట్టి "గ్లోబల్ టీచర్ స్టేటస్ ఇండెక్స్ 2018" రూపొందించబడింది. ఒకటి నుండి వంద ర్యాంకుల ఇండెక్సులో చైనా టీచర్లకు మొదటి ర్యాంక్ లభించగా, భారత దేశ ఉపాధ్యాయులకు ఎనిమిదో ర్యాంక్ వచ్చింది.

| దేశం | ర్యాంక్ |
|---|---|
| 1. చైనా | 100.0 |
| 2. మలేషియా | 93.3 |
| 3. తైవాన్ | 70.2 |
| 4. రష్యా | 65.0 |
| 5. ఇండోనేషియా | 62.2 |
| 6. కొరియా | 61.2 |
| 7. టర్కీ | 59.1 |
| 8. ఇండియా | 58.1 |
| 9. న్యూజిలాండ్ | 56.0 |
| 10. సింగపూర్ | 51.7 |

అభివృద్ధి చెందిన దేశాలైన బ్రిటన్ 13, అమెరికా 16, ఫిన్లాండ్ 17 మరియు జపాన్ 18 స్థానాల్లో వున్నవి.

జన్మనిచ్చేది తల్లిదండ్రులే అయినా జీవితాన్నిచేది ఉపాధ్యాయులే అంటారు. గురువులు తల్లిదండ్రులతో సమానం అనే నానుడి వుంది. అయినా ప్రపంచంలో సమాజానికి ఉపయోగ పడే వృత్తుల్లో మొదటి స్థానంలో ఉండాల్సిన ఉపాధ్యాయులు ఏడో స్థానంలో ఎందుకున్నా రు? గురువును దైవంతో సమానంగా భావించి గురుపూజోత్సవాలు నిర్వహించే భారత దేశంలో ఎనిమిదో స్థానమే దక్కడమేంటి? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పి పరిష్కార మార్గాలను అనుసరించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే వుంది. వర్కీ ఫౌండేషన్ సర్వేలో ఉపాధ్యాయుల హోదాను పరిశీలించడానికి ఎంచుకున్న ప్రాతి పాదికలకంటే మౌలికమైనది విద్యారంగం. ఏ దేశంలో విద్యా రంగానికి ఎంత ప్రాధాన్యత వుంటుందో ఆ దేశంలో ఉపాధ్యా యులకు అంతటి గౌరవం హోదా లభిస్తుందనేది అసలు ప్రాతిపదిక.

మార్కెట్ యుగంలో పోటీ ప్రపంచంలో విద్యారంగం, ఉపా ధ్యాయ వృత్తి అనేక సవాళ్ళను వత్తిళ్ళను ఎదుర్కొంటున్నవి. ఉపాధ్యాయుల పని హాయిగా జాయిగా వుంటుందని, త్వరగా ఇంటికి వస్తారని, సెలవులు ఎక్కువగా వుంటాయని చెప్పు కుంటారు. కానీ ఇటీవల నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అనే సంస్థ ఓ.ఈ.సి.డి దేశాల్లో చేసిన సర్వేలో ఉపా ధ్యాయులే అధిక వత్తిడికి గురవుతు న్నారని తేల్చింది. ప్రతి వందమంది ఉపాధ్యాయుల్లో ఇరవైమంది వృత్తిపరమైన వత్తిడితో వున్నట్లు, ఇతర వృత్తుల్లో వారిలో పదమూడు మందే అలా ఫీలవుతున్నట్లు చెప్పారు. సెలవుల్లో కూడా వృత్తికి సంబంధించిన పని చేయాల్సి వస్తుందని ప్రతి ఐదుగురిలో ఇద్దరు (40%) టీచర్స్ చెబితే ఇతర వృత్తుల్లో వారిలో 32% మందే చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లోని ఉపాధ్యాయుల్లో చాలామంది దసరా, సంక్రాంతి సెలవుల్లో పరీక్ష పేపర్లు దిద్దడం, సీసీఈ రికార్డులు వ్రాసుకోవడం తెలిసిందే. ఢిల్లీలోని 60 వేలమంది ఉపాధ్యా యులు ఏడాదికి 30 లక్షల గంటలు పరీక్షల కోసమే వెచ్చిస్తున్నట్లు, ఒక హెడ్మాస్టర్ 310 గంటలు ప్రోగ్రెస్ కార్డుల పనిలో సతమతమవుతున్నట్లు ఆ ప్రభుత్వం చెప్పింది. అలాంటి అదనపు పని వత్తిడిని తగ్గించే ప్రయత్నాలు ప్రారంభించినట్లు కూడా తెలుస్తోంది. అన్ని దేశాల్లోని, రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు కూడా ఉపాధ్యాయుల పని వత్తిడి తగ్గించేందుకు కృషి చేయాలి. రికార్డులు, రిపోర్టులు, పరీక్షలు మున్నగు పనులకు డిజిటల్ సదుపాయాలు, బోధనేతర సిబ్బందిని వినియోగించాలి. సమీక్షలు, మీటింగులు, సర్వేలు వంటి బోధనేతర పనులు తగ్గించాలి. వృత్తి వత్తిళ్ళను తట్టుకుంటూ ఆధునిక సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటేనే బోధనా సామర్థ్యం పెరిగేది. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో విద్యారంగ వికాసానికి తోడ్పడుతూ వృత్తి గౌరవాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయుల స్వయంకృషి యినుమడించాలి. ఏ వృత్తి అయినా 'అప్ డేట్' అవుతుంటూనే సమాజంలో తన అవసరాన్ని, హోదాని నిలబెట్టుకుంటుందనే ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సందేశం సత్యం. ఈ గురుతర బాధ్యతను ఈ తరం యువతరం ఉపాధ్యాయులు స్వీకరించాలని 2019 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందేశం. ◆

## JOINT MESSAGE FROM UNESCO, ILO, UNICEF, UNDP AND EDUCATION INTERNATIONAL

“"With the theme: “Young Teachers: The Future of the Profession,” we recognize the critical importance of reaffirming the value of the teaching mission. We call upon governments to make teaching a profession of first choice for young people. We also invite teacher unions, private sector employers, school principals, parent-teacher associations, school management committees, education officials and teacher trainers to share their wisdom and experiences in promoting the emergence of a vibrant teaching force. Above all, we celebrate the work of dedicated teachers around the world who continue to strive every day to ensure that “inclusive and equitable quality education” and the promotion of “lifelong learning opportunities for all” become a reality in every corner of the globe."““Joint Message from Ms Audrey Azoulay, Director-General of UNESCO, Guy Ryder, Director-General, International Labour Organization, Henrietta H. Fore, Executive Director, UNICEF Achim Steiner, Administrator, UNDP and David Edwards, General Secretary, Education International, on the occasion of World Teachers’ Day “Young Teachers: the Future of the Profession”, 5 October 2019.




# భూతాపంపై నిగ్గతీస్తున్న భావితరం

తాము చేస్తున్నదే అభివృద్ధి అని.. తమవే అగ్రరాజ్యాలని.. చంకలు గుద్దుకుంటున్న వివిధ దేశాల అధినేతలనూ, పాలకులనూ భావితరం ప్రశ్నిస్తోంది. గ్లోబల్ వార్మింగ్‌పై గొంతెత్తుతోంది. ప్రపంచవ్యాప్తంగా పాలకుల నిర్లక్ష్యం, పెట్టుబడిదారీ విధానాలు, ప్రకృతి వనరులను కొల్లగొడుతుండడం వంటి కారణాల వల్ల వాతావరణం శరవేగంగా మార్పులకు లోనవుతోంది. పర్యావరణం ప్రమాదానికి గురవుతోంది. భవిష్యత్ తరానికి ఈ భూమి మీద జీవించే పరిస్థితులను లేకుండా చేస్తుండడంపై నవతరం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా రెండొందల కోట్ల మంది చిన్నారులు జీవించే హక్కులకు తీరని విఘాతం కలుగుతోందని వారంతా ప్రశ్నిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి వేదికపై నుంచి 16 ఏళ్ల గ్రెటా థన్‌బర్గ్ 'హౌ డేర్ యూ?' అంటూ ప్రపంచ దేశాధినేతలనే నిగ్గదీసి అడిగింది. ఆమె గత రెండేళ్లుగా కొనసాగిస్తున్న ఉద్యమం ఇప్పుడు ప్రపంచంలో 157 దేశాలకు విస్తరించింది. ప్రతి శుక్రవారం వాతావరణాన్ని పరిరక్షించడానికి కోట్లాది మంది ఉద్యమం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రెటా థన్‌బర్గ్‌తో పాటు వివిధ దేశాల్లో ఈ ఉద్యమంలో భాగస్వామ్యం వహించినవారి విశేషాలు....

**- శాంతిశ్రీ**, ప్రజాశక్తి జీవన

అటు ఆసియాలో.. ఇటు ఆఫ్రికాలో.. అటు ఉత్తర అమెరికాలో.. ఇటు దక్షిణ అమెరికాలో, పైన ఆర్కిటిక్ దేశాల్లో కింద ఆస్ట్రేలేషియా లో, మధ్యనున్న యూరప్ దేశాల్లో, అన్ని టైమ్ జోనుల్లో, అన్ని మూలలా, అంతటా శుక్రవారం నాడు అవే నినాదాలు. 'మాకు మంచి వాతావరణం కావాలి!' 'మేము పీల్చే గాలి పరిశుభ్రమైనదై ఉండాలి! మేము తాగే నీరు స్వచ్ఛమైనదై ఉండాలి! కాలుష్యకాసారమైన భూగ్రహాన్ని భవిష్య తరాలకు అందించే హక్కు మనకు లేదు!' ఎక్కడ చూసినా ఇవే ప్రదర్శనలు, ఇవే నినాదాలు.

**గతేడాది ఆగస్టు 20న మొదలై..**

భూతాపం సమస్యను తక్షణం పట్టించుకుని, పరిష్కారాలు వెదకాలని ప్రపంచ దేశాధినేతలను కోరుతూ ప్రతి శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో ప్రదర్శనలు జరుగుతున్నాయి. ప్రపంచ చరిత్రలోనే ఇప్పటివరకూ చూడని ఈ అతిపెద్ద వాతావరణ మార్పు నిరసనకు స్ఫూర్తి 16 ఏళ్ల గ్రెటా థన్‌బర్గ్. గత సంవత్సరం ఆగస్టు 20న గ్రేటా థన్‌బర్గ్ స్కూలు మానేసి, భూతాపం తగ్గించడానికి గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ స్వీడన్ పార్లమెంట్ ముందు స్వీడిష్ భాషలో రాసిన ప్లకార్డు పట్టుకుని, నిలుచుంది. ఆ రోజు ఆ ఉద్యమంలో ఆమెకు ఎవరూ తోడుగా నిలవలేదు. ఆమె తల్లిదండ్రుల నుంచీ ఆమెకు ప్రతికూలత ఎదురైంది. క్లాస్‌మేట్స్ ఆమెను పక్కనబెట్టారు. పదిహేనేళ్ల గ్రెటా ఒంటరిగా పర్యావరణ పరిరక్షణ కోసం చేతిలో బ్యానర్‌తో రాతిపై కూర్చుని, ఉద్యమం చేస్తుంటే.. చాలామంది జాలిపడ్డారు. ఎనిమిది నెలలు గడిచినా ఆమె పోరాటంలో తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. దీంతో ఆమె పర్యావరణ పరిరక్షణకు ప్రపంచ రోల్‌మోడల్‌గా మారిపోయింది. జాతీయ అధ్యక్షులు, కార్పొరేట్ అధికారులు ఆమెను విమర్శించారు. 'స్కూల్ స్ట్రయిక్ ఫర్ క్లయిమేట్ !' అనే బ్యానర్‌తో ఆమె చేపట్టిన ఉద్యమం.. నినాదం.. వందలాది భాషల్లోకి అనువాదమై ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యింది. ఆనాటి నుంచి మంచి వాతావరణం కోసం స్కూలు సమ్మెలు మొదలయ్యాయి. ప్రపంచంలో ఏదో ఒకమూల వరుసగా జరుగుతూనే ఉన్నాయి. ఇదిప్పుడు 'గ్లోబల్ స్ట్రయిక్ ఫర్ క్లయిమేట్'గా మారింది.

**యుఎన్ఓ వేదికపై ...**

భూతాపాన్ని తగ్గించాలని డిమాండ్ చేయడం.. కర్బన ఉద్గారాలను అదుపులో ఉంచాలని కోరడం.. పర్యావరణ పరిరక్షణ కోసం గ్రెటా ఎంచుకున్న దారిలో ఇప్పుడు కొన్ని కోట్ల మంది చిన్నారులు నడుస్తున్నారు. గతేడాది గ్రెటా థన్‌బర్గ్ ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించింది. 'ప్రపంచ దేశాధి నేతలు మాలాంటి కొత్త తరానికి ద్రోహం చేస్తున్నారు. మా కలల్ని, మా బాల్యాన్ని వట్టి మాటలతో దొంగలించారు. ప్రజల ప్రాణాలు పోతున్నాయి. పర్యావరణ వ్యవస్థలు ధ్వంసమవుతున్నాయి!' అంటూ ఏకిపారేసింది. 'స్కూల్లో హాయిగా చదువుకోవాల్సిన నేను.. మీ నిర్లక్ష్యం, అలసత్వం కారణంగానే ఇక్కడికి వచ్చాను' అని మండి పడింది. 'మనమంతా సామూహిక వినాశనం ముందు ఉన్నాం' అని హెచ్చరించింది. 'మీ ప్రయోజనాల కోసం మమ్మల్ని మోసం చేస్తారా..? మీకెంత ధైర్యం?' అంటూ గ్రెటా థన్‌బర్గ్ నిగ్గదీసి అడిగింది. అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ దేశాధినేతల వైఖరి సరిగాలేదని భావోద్వేగానికి లోనవుతూ తన ప్రసంగాన్ని ముగించింది. ఈ ప్రసంగం ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యింది. ఇప్పటికీ సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తోంది. ఎంతోమందిని ఆలోచింపజేస్తోంది. ఈ ఏడాది మే నెలలో గ్రెటా ఫొటోను టైమ్ మ్యాగజైన్ కవర్‌పేజీగా ముద్రించి, ఆమెపై కథనాన్ని ప్రచురించింది. అందులో గ్రెటాని ఆ పత్రిక రేపటి తరం నాయకురాలిగా అభివర్ణించింది.

### సైన్స్ మాట వినండి

అమెరికా కాంగ్రెస్ గ్రేటాని ఆహ్వానించి, ఆమె ప్రసంగాన్ని వింది. భూతాపం సిద్ధాంతం ఉత్త కల్పితం అని వాదించే రిపబ్లికన్ పార్టీ సభ్యుడు గారెట్ గ్రేవ్స్ సంధించిన ప్రశ్నకు గ్రేటా ఏమాత్రం తత్తర పడకుండానే అమెరికా కాంగ్రెస్ ముందు మాట్లాడింది. అతని ప్రశ్నలకు ఆమె జవాబిచ్చిన తీరు ప్రపంచాన్ని ఆకట్టుకుంది. గ్రేటా అప్పటి నుంచి తాజాగా జరిగిన సమావేశం వరకూ ప్రపంచదేశాల నాయకులకు ఒకటే సందేశం ఇస్తోంది. అదేమిటంటే 'భూమి వాతావరణం ఉష్ణోగ్రత ఇలాగే పెరుగుతూ పోతే.. సర్వనాశనం తప్పదని సైన్స్ చెబుతోంది. నామాటో మరొకరి మాటో వినక్కర లేదు. సైన్స్ చెప్పే మాట వినండి!' అంది.

### గ్రేటాకు మాటిచ్చిన స్వీడన్ ప్రభుత్వం

'వాతావరణ మార్పుల వల్ల కలుగుతున్న ప్రమాదం నుంచి భూమిని రక్షించాలంటే ప్రభుత్వాలన్నీ ఏకం కావడమే పరిష్కారం!' అని గ్రేటా భావించింది. మొదట స్థానిక ప్రభుత్వాన్ని ఈ సమస్యకు స్పందించేలా చేయాలనుకుంది. అందుకే పోరాటంతో పాటు ర్యాలీలూ నిర్వహిస్తోంది. ప్రస్తుతం గ్రేటా మద్దతుదారులు లక్షల్లో ఉన్నారు. భౌగోళిక మార్పులు సాధారణ స్థాయికి రావాలంటే ప్రభుత్వాలు, ప్రజలు ఇందులో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిస్తోంది. తమలాంటి వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చవద్దని.. సోషల్ మీడియాలో గ్రేటా పొందుపరిచే సమాచారాలకు లక్షలాది మంది ఫాలోయర్లు ఉన్నారు. కొన్ని నెలల కిందట పార్లమెంటు ఎదుట ఎప్పటిలాగే గ్రేటా పోరాటం చేస్తుంటే.. స్వీడన్ ఉప ప్రధాని మార్గట్ వాల్‌స్ట్రోం అక్కడికొచ్చి, దీనిపై తక్షణం చర్యలు తీసుకుంటామని మాటిచ్చారు.

### గ్రేటా బాటలో

ఏడాది కిందట గ్రేటా చేపట్టిన ఉద్యమం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా 157 దేశాలకు విస్తరించింది. సుమారు 1700 ప్రాంతాల్లో 'గ్లోబల్ స్ట్రయిక్ ఫర్ క్లయిమేట్' జరుగుతోంది. మనదేశంలోని పలు నగరాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా దీనిని ఈ నెల 28 వరకూ నిర్వహిస్తున్నారు. గ్రేటా థన్‌బర్గ్‌ని స్ఫూర్తిగా తీసుకొని, పర్యావరణ పరిరక్షణని ఒక ఉద్యమంగా సాగిస్తున్నవారు చాలామందే ఉన్నారు. ఓక్ హార్బర్ హైస్కూల్ విద్యార్థిని ఎల్లా లాంగ్‌రాక్ తన పాఠశాలలోని సాకర్ క్రీడా బృందంతో ఈ ఉద్యమాన్ని ప్రారంభించి, ఇప్పటికి వేలాది మందిని సమీకరించింది. థాయ్‌ల్యాండ్‌లో లిల్లీ సటితాన్సర్న్ కూడా ఇదే దారిలో వేలాదిమందిని సమీకరించి, పర్యావరణ ఆవశ్యకతని వివరిస్తూ ఉద్యమంలో భాగస్వామిగా మారింది. ఉత్తరాఖండ్‌కు చెందిన రిధిమా పాండే, ఢిల్లీకి చెందిన రిషికాసింగ్, తోటి విద్యార్థులతో కలిసి ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. కెన్యాలో నటాలీ కాపోస్సిడారిస్ అనే విద్యార్థిని పెద్దఎత్తున విద్యార్థులతో వాతావరణ మార్పుకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని సాగిస్తోంది. డబ్లిన్‌లో ల్యూక్ కోర్కెరీ, గవిన్ షోయర్ వంటి విద్యార్థినులు ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఎవరెక్కడ ఎలా ఉద్యమిస్తున్నా, నిరసన తెలుపుతున్నా వారి నినాదాలు మాత్రం ఒక్కటే 'భావితరానికి ద్రోహం చేయకండి..! సహజ వాతావరణాన్ని కాపాడి, బాలల జీవించే హక్కుని పరిరక్షించండి!!' అన్నవే.

### ఐరాస బాలలహక్కుల కమిటీలో పిటిషన్

గ్లోబల్ క్లయిమేట్ స్ట్రయిక్ ఉద్యమాన్ని ప్రపంచ వ్యాప్తంగా సాగిస్తూనే ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల కమిటీలో గ్రేటా థన్‌బర్గ్‌తో సహా మొత్తం 16 మంది చిన్నారులు పిటిషన్ దాఖలు చేశారు. వీరిలో మనదేశానికి చెందిన రిధిమా పాండేతో పాటు అర్జెంటీనా, బ్రెజిల్, ఫ్రాన్స్, జర్మనీ, నైజీరియా, దక్షిణాఫ్రికా, టునీషియా, అమెరికా, మార్షల్ దీవుల వారు ఉన్నారు. వీరి పిటిషన్ ప్రధానంగా జి-20 కూటమి సభ్యదేశాలైన అర్జెంటీనా, బ్రెజిల్, ఫ్రాన్స్, జర్మనీ, టర్కీ దేశాలపైన. ఈ ఐదు దేశాలకూ వాతావరణ మార్పుల వల్ల కలుగుతున్న అనర్థాలు.. కొన్ని దశాబ్దాల కిందటే తెలుసు. అయినా సరే హానికారక ఉద్గారాలను తగ్గించడంలో అవి విఫలమయ్యాయి. శిలాజ ఇంధనాల వాడకాన్ని ప్రోత్సాహిస్తూ వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి అనేది ఈ చిన్నారుల అభిప్రాయం.

**గ్రేటాలా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలి. పర్యావరణ పరిరక్షణ చేపట్టకపోతే పెనుముప్పు పొంచి ఉంది. పిల్లలూ పెద్దలూ తమ కర్తవ్యంగా భావించాలి. తాము నివసించే చోట, చదువుకునే స్కూలులో పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూనే గ్రేటాలా ఉద్యమంలో భాగస్వాములు కావాలి.. రేపటి తరం కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ కోసం ప్రతినబూనాలి.** ◆

## మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద రావు ఆత్మహత్య



రాష్ట్ర విభజన జరిగిన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ తొలి సభాపతి మాజీమంత్రి డా॥ కోడెల శివప్రసాదరావు 2019 సెప్టెంబర్ 16న ఆత్మహత్య చేసుకున్నారు. గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపంలో కండ్లగుంట గ్రామంలో 1947 మే 2న కోడెల జన్మించారు. నరసరావుపేట అసెంబ్లీ స్థానం నుండి 5సార్లు, సత్తెనపల్లి నుండి ఒకసారి మొత్తం 6 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. హోంమంత్రిగా, భారీ మరియు మధ్యతరహా నీటి పారుదల శాఖా మంత్రిగా, పంచాయితీరాజ్ మంత్రిగా పనిచేశారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో శాసనసభకు తొలి సభాపతిగా బాధ్యతలు నిర్వహించారు. కోడెల మృతికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సంతాపం తెలియజేస్తోంది.

# మహాత్మాగాంధీ చిన్ననాటి చదువు

**(ఆత్మకథ నుండి)**

**పో**రు బందర్‌లో నా శైశవం గడిచింది. నన్ను బడిలో చేర్చడం నాకు గుర్తు వుంది. ఎక్కాలు వల్లించాలంటే నాకు ఇబ్బందిగా ఉండేది. అప్పుడు తోటి పిల్లలతో బాటు మా పంతుల్ని తిట్టటం తప్ప నేను నేర్చిందేమీ గుర్తులేక పోవడాన్ని తలచుకుంటే నా బుద్ధి మందమైనదనీ, నాకు జ్ఞాపకశక్తి తక్కువనీ స్పష్టంగా చెప్పవచ్చు. పిల్లలమంతా అప్పడం పాట పాడేవాళ్లం. ఆ పాటను ఇక్కడ వుటంకిస్తున్నాను.

***ఒకటే ఒకటి అప్పడం ఒకటి***

***అప్పడం వచ్చి... కొట్టో కొట్టు..***

మొదటి ఖాళీ చోట పంతులు పేరు, రెండవ ఖాళీ చోట తిట్టు వుండేవి. వాటిని వ్రాయను.

నా తండ్రి పోరుబందరులో వదిలి, ప్రభుత్వం వారి స్థానిక కోర్టు సభ్యునిగా రాజకోటకు వెళ్ళినప్పుడు నాకు ఏడేండ్ల వయస్సు. నన్ను అక్కడ ఒక ప్రైమరీ స్కూల్లో చేర్చారు. అక్కడ నాకు చదువు చెప్పిన ఉపాధ్యాయుల పేర్లు, ఇతర విషయాలు నాకు గుర్తు వున్నాయి. పోరుబందరు వలె ఇక్కడ కూడా నా చదువును గురించి వ్రాయ వలసిన విషయాలేమీ లేవు. నేను ఒక సామాన్య విద్యార్థిగా వున్నాను. ఈ స్కూలు నుండి సబర్బను స్కూల్లోను, అక్కడ నుండి హైస్కూల్లోను చేరాను. అప్పటికి నాకు పన్నెండేళ్లు. ఈ కాలంలో అటు ఉపాధ్యా యులతో కానీ, ఇటు తోటి విద్యార్థులతో కానీ అబద్ధాలాడిన గుర్తు లేదు. నాకు సిగ్గు ఎక్కువ. అందువల్ల సమాజాన్ని తప్పించుకు తిరిగేవాణ్ణి. నా పుస్తకాలు, నా పాఠాలు, నా జతగాళ్లు, వేళకు బడికి పోవడం, బడి మూసివేయగానే పరిగెత్తుకుని ఇంటికి చేరడం ఇదే నా నిత్య కార్యక్రమం. నిజంగా నేను పరిగెత్తే వాణ్ణి. ఇతరులతో మాట్లాడటం అంటే కష్టంగా వుండేది. ఎవరన్నా ఎగతాళి చేస్తారేమో అని భయంగా వుండేది.

హైస్కూల్లో చేరిన మొదటి సంవత్సరం పరీక్షా సమయమప్పుడు జరిగిన ఒక విషయం వ్రాయడం అవసరం. విద్యాశాఖకు చెందిన జైయిల్స్ అను పేరుగల ఇన్‌స్పెక్టరు మా స్కూల్‌కు ఇన్‌స్పెక్షన్‌కై వచ్చాడు. అతడు మా పిల్లల అక్షరజ్ఞానాన్ని పరిక్షీంచేందుకై ఐదు శబ్దాలు ఇచ్చాడు. వాటిల్లో కేటిల్ అను శబ్ధం ఒకటి. నేను దాన్ని తప్పుగా వ్రాశాను. ఇది గమనించి ఉపాధ్యాయుడు తన బూటు కాలుతో నొక్కి తప్పుదిద్దుకోమన్నట్లు సైగ చేశాడు. కాని నేను దిద్దలేదు. ఎదురుగా వున్న పిల్లవాడి పలక చూచి తప్పుదిద్దుకోమని మాష్టారు సైగ చేస్తున్నారన్న విషయం తెలుసుకోలేకపోయాను. ఒకరి పలక మరొకరు చూచి వ్రాయకుండా వుండేందుకే మాష్టారు అక్కడ వున్నారని నా భావం. మిగతా పిల్లలంతా వ్రాసిన ఐదు శబ్దాలు సరిగా వున్నాయి. నేను ఒక్కణ్ణి మాత్రం దద్దమ్మనైనాను. తరువాత మాష్టారు నా మూర్ఖత్వాన్ని నాకు తెలియజేశారు. కాని ఆయన



మాటలు నామీద పనిచేయలేదు. ఇతరుల్ని చూచి వ్రాయడం నేను ఎప్పుడూ నేర్చుకోలేకపోయాను.

వేము ముగ్గురు సోదరులం ఒకే స్కూల్లో చేరి చదువుతున్నాము. మా పెద్దన్నయ్య పెద్ద తరగతిలో ఉన్నాడు. నాతోపాటు పెండ్లి అయిన రెండో అన్నయ్య నాపై తరగతిలో వున్నాడు. పెండ్లివల్ల ఒక సంవత్సరం పాటు మా చదువు ఆగిపోయింది. మా అన్న పని మరీ అన్యాయ. ఆయన బడి మానివేశాడు. మా అన్నవలె ఎంతమంది పిన్నవయస్సులో ఈ విధంగా చదువు మానివేశారో ఆ భగవంతునికే ఎరుక. ఈనాటి మన హిందూ సమాజంలో విద్య వివాహం రెండు వెంట వెంట నడుస్తున్నాయి.

నా చదువు మాత్రం ఆగిపోలేదు. హైస్కూల్లో నాకు మొద్దబ్బాయి అని పేరు రాలేదు. ఉపాధ్యాయులకు నా యెడ వాత్సల్యం మెండు. పిల్లవాడి నడతను గురించి, అతని చదువును గురించి ప్రతి సంవత్సరం స్కూలు నుండి ఒక సర్టిఫికెట్ తల్లిదండ్రులకు పంపుతూ వుంటారు. వాళ్లు ఎప్పుడూ నా నడతను గురించిగానీ, నా చదువును గురించి గానీ వ్యతిరేకంగా వ్రాయలేదు. రెండవ తరగతి తరువాత నేను బహుమతులు కూడా ఒకన్ని సంపాదించాను. అయిదవ, అరవ తరగతుల్లో నెలకు నాలుగు రూపాయలు. ఆ తరువాత పది రూపాయల చొప్పున విద్యార్థి వేతనం కూడా పొందాను. ఇందుకు నా తెలివి తేటలకంటే నా అదృష్టం ఎక్కువగా పనిచేసిందని నా అభిప్రాయం.

నాకు తెలిసినంతవరకు తెలివితేటల్ని గురించిన గర్వం నాకు వుండేది కాదు. బహుమతులు లేక స్కాలర్‌షిప్పులు లభించి

నప్పుడు ఆశ్చర్యం కలిగేది. కాని నడతను గురించి మాత్రం జాగ్రత్తగా వుండే వాణ్ణి, ఆవరణలో దోషం కనబడితే ఏడుపు వస్తూ వుండేది. ఉపా ధ్యాయులు నన్ను మందలించటంగానీ, అట్టి పరిస్థితి ఏర్పడటం గానీ నేను సహించలేకపోయేవాణ్ణి. నాకు బాగా జ్ఞాపకం. ఒక పర్యాయం నేడు దెబ్బలు తినవలసి వచ్చింది. దెబ్బలు తగిలినందుకు నేను విచారించలేదు. దండనకు గురి అయినాననే బాధ అమితంగా కలిగింది.

నేను వ్యాయామంలో పాల్గొనలేకపోయేవాణ్ణి. వ్యాయమానికి బదులు హవ్యాళికి వెళ్లడం అలవాటు చేసుకున్నందువల్ల అనారోగ్యం బారినుండి తప్పించుకోగలిగాను. కాని మరో పొరపాటు వల్ల కలిగిన ఫలితం నేను ఈనాటికీ అనుభవిస్తు న్నాను. చదువుకునేటప్పుడు అందంగా వ్రాయడం నేర్చుకో వలసిన అవసరం లేదనే తప్పు అభిప్రాయం నా బుర్రలో ఎలా దూరిందో తెలియదు దూరి పోయింది. విదేశానికి బయలు దేరేంతవరకు ఆ అభిప్రాయం మారలేదు. కాని దక్షిణాఫ్రికా వెళ్లిన తరువాత, అక్కడి వకీళ్లు అక్కడి ప్రజలు ముత్యాల్లాంటి అందమైన అక్షరాలు వ్రాస్తూవుంటే చూచి సిగ్గుపడ్డాను. వంకరటింకర అక్షరాలు అసంపూర్ణ విద్యకు చిహ్నంగా భావించాలనే భావం అప్పుడు నాకు కలిగింది. తరువాత నా అక్షరాల్ని అందంగా వ్రాద్దామని ఎంతో ప్రయత్నించాను. కానీ వ్యవహారం చేయి దాటిపోయింది. దస్తూరి మార్చుకోలేక పోయాను. నన్నుచూచి ప్రతి బాలుడు, బాలిక జాగ్రత్తపడాలని కోరుతున్నాను. మంచి దస్తూరి విద్యలో భాగమని అందరూ గుర్తించాలి. అక్షరాలు దిద్దుంచుటకు ముందు బాలురకు చిత్రలేఖనం నేర్పటం అవసరమని నాకు అన్పించింది. పూవులు, పిట్టలు మొదలుగా గల వాటిని పరిశీలించి చిత్రించినట్లే అక్షరాల్ని కూడా పరిశీలించి వ్రాయడం అవసరం. వస్తువుల్ని చూచి గీయడం నేర్చుకున్న తరువాతే వ్రాత నేర్పడం మంచిది. అప్పుడు అక్షరాలు అందంగా వుంటాయి. ◆

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్:**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

**- సంపాదకవర్గం**

## గిరిజన సంక్షేమ టీచర్ల రాష్ట్ర విద్యాసదస్సు



తగిన సౌకర్యాలు లేని కారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా భివృద్ధి కుంటుపడుతుందని యుటియఫ్ ఆధ్వర్యంలో రాజ మండ్రిలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కళ్యాణ మండపంలో సెప్టెంబర్ 15న జరిగిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు అన్నారు. యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు సదస్సుకు ఆహ్వానం పలికారు. ఈ సదస్సుకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఐ.వెంక టేశ్వరరావు, రాము సూర్యారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ పాఠశాలల్లో సౌకర్యాలను వెంటనే సమకూర్చాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలల సమస్యలు, అక్కడ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావించామని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సదస్సు ఏర్పాట్లకు ముందే ట్రైబల్ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి రవిచంద్రతో గిరిజన పాఠశాలల సమస్యలపై మాట్లాడామన్నారు. సదస్సులో ప్రస్తావించిన సమస్యలను, తీర్మానాలను జోడించి రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమస్యలకు పరిష్కారం లభించకపోతే పోరాటానికి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు డి.రాము, జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు తదితరులు సమస్యలను వివరించారు. ఐటిడిఏ ఉపసంఘం నివేదికను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము ప్రవేశపెట్టారు.

ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, సవర భాషా వాలంటీర్ల సమస్యలపై తీర్మానాలను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకరవర్మ సదస్సులో ప్రవేశపెట్టారు. వివిధ జిల్లాల ఐటిడిఏ రిపోర్టులను చిట్టిబాబు, కె.ఆదిరెడ్డి, బాలకృష్ణ, సత్యవతి, కృష్ణా రెడ్డి, జ్యోతి వివరించారు.

ఈ సదస్సులో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి, సీనియర్ నాయకులు పి.పుల్లయ్య, యుటియఫ్ విజయనగరం జిల్లా అధ్యక్షులు జె.రమేష్‌పట్నాయక్, ప్రధాన కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు, జిల్లా నాయకులు చక్రవర్తి, విజయగౌరి, పి.వెంకటేశ్వరరావు, సిహెచ్.వి.రమణ, సోనీ, కె. నగేష్, జి.వి.రమణ, ఎస్.నాగేశ్వరరావు, కె.ఆదిరెడ్డి, ప్రసాద రావు, బి.ఆంజనేయులు, ఇ.శ్రీమణి, బి.సురేంద్ర, గణేష్, కె.కృష్ణా, టి.జి.వాషింగ్టన్, ఎస్.జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు. ◆



# నూతన విద్యా విధానం పయనమెటు?

**కే**ంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన విద్యా విధానం ముసాయిదాపై దేశవ్యాప్తంగా పెద్ద చర్చ నడుస్తోంది. బాగుందని fine tuning the education policy అని కొందరు చెబుతుంటే; ప్రైవేటీకరణకు, కాషాయీకరణకు దారితీస్తుందంటూ విద్యావేత్తలు, మేధావులు చెబుతున్నారు. The Devil in the detial అంటూ Frontline కథనం రాసింది.

ఈ ముసాయిదాలో ఏముంది అని పరిశీలించడానికిగానీ, దాని స్వభావం ఏమిటి అని అర్థం చేసుకోవడానికి గానీ ఒక ముఖ్యమైన అంశాన్ని గమనంలో వుంచుకోవాలి. అదేమంటే విద్యా విధానం అనేది ఆనాటి సమాజపు పాలక వర్గాల ప్రయోజ నాలకు, వారి భావజాల విస్తరణకనుగుణంగా వుంటుందనేది ఏ చారిత్రక సందర్భంలో చూసినా ఇది మనకు కనిపిస్తుంది.



సిహెచ్. శ్రీహరి

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

**విద్యా చరిత్ర :**

సాంప్రదాయక వృత్తుల దశలోనే ఉత్పత్తి విధానం వుండిన భూస్వామ్య వ్యవస్థలో పాలక వర్గానికి తప్ప మిగిలినవారికి చదువు చెప్పాల్సిన, అందుకొక విద్యా విధానం ఉండాల్సిన అవసరం లేదు. పారిశ్రామిక యుగంలోకి వచ్చిన బ్రిటీష్ ఇండియాకు కొంతమంది గుమాస్తాలను, కొంత నైపుణ్యంగల కార్మికులను తయారు చేసుకోవల్సిన అవసరం ఏర్పడిన దృష్ట్యా విద్యా కమీషన్లు, విద్యాపాలసీలు ముందుకొచ్చాయి. అయితే ఏఏ వర్గాలకు చెప్పాలి. ఎంతవరకు బాధ్యత వహించాలి అనే గీతలు ఉండనే ఉండినయ్. స్వాతంత్ర్యానంతరం అప్పటి పాలక వర్గానికి వున్న స్వావలంబన దృక్పథం, విద్యావ్యాప్తి లక్ష్యం "అందరికీ చదువు" విధానం తీసుకొచ్చింది. ప్రైవేట్‌గా వున్న బ్యాంకులు, ఇన్స్యూరెన్స్ కంపెనీలు జాతీయాకరించే ఆ కాలంలో (ఇందిరా గాంధీ హయాంలో) 1968లో మొదటి జాతీయ విద్యా విధానం వచ్చింది. అందులో విద్యకు జాతీయ ఆదాయంలో 6% కేటాయించాలని, 14యేళ్ళ వరకు నిర్బంధ విద్య అందించాలని, త్రిభాషా విధానం వుండాలని అది సెకండరీ విద్య నుండి మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదనలు వుండినాయి.

తర్వాత, ప్రపంచీకరణ ముంగిటకు భారత దేశం ప్రవేశిస్తున్న కాలంలో అనగా 1986లో జాతీయ విద్యా విధానం మరొకటి వచ్చింది. ఎక్కువమంది పౌరులు వినియోగదారులుగా మారాలి. వేపపుల్ల స్థానంలో టూత్‌బ్రష్‌లు అందురూ వాడాలి. అందుకు 14యేళ్ళ వరకే చదువంటే సరిపోదు. వయోజన విద్య కూడా వుండాలి. అందువల్ల 1986 విద్యా విధానంలో వయోజన విద్యా వ్యాప్తి ప్రముఖంగా వుండడం, అక్షరాస్యత ఉద్యమాలు దేశ వ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. నవోదయ లాంటి నిపుణులను తయారు చేసుకొనే "కొత్త బడులు" కూడా 1986 విద్యా విధానంలో ప్రారంభమైనాయి. కామన్ స్కూల్ స్వప్నానికి మొదట అక్కడే గండిపడింది. తర్వాత సరళీకరణ విధానాలు మొదలై అమలవుతున్న కాలమైన 1992లో 1986 జాతీయ విద్యా విధానాన్ని సవరించారు. విస్తరిస్తున్న ప్రైవేట్‌కు ఆమోదంగా ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌కు అధికార ముద్ర అప్పుడే పడింది. అప్పటి వరకు ఒకటి అరా ఎంట్రన్స్ ఎగ్జామ్స్ వుండేవి. తర్వాత ఎలా పుట్టగొడుగుల్లా కోచింగ్ సెంటర్లు పుట్టుకొచ్చి విద్య వ్యాపార మయం అయిందీ, ఎంట్రన్స్ ఎగ్జామ్ గట్టెక్కడమే విద్యా లక్ష్యంగా మారిపోయిందీ చూస్తున్నాం. పాలకవర్గాల అవసరాలకు, అభీష్టాలకనుగుణంగా విద్యా విధానాల్లో మార్పులు చోటు చేసుకోవడంపై పరిణామాలలో మనకు కనిపిస్తుంది.

**ఉదారవాద విధానాలు – విద్యా విధానం :**

ఉదారవాద విధానాలు అమలవుతున్న నయా ఉదారవాద ప్రపంచంఓ మనం వున్నాం. దాని ప్రయోజనాలకనుగుణంగా వుండే విధానాలు తప్ప సామాన్య, మధ్య తరగతి ప్రయోజనాలు కాదు అనేది చుట్టూ సవరించబడుతున్న అనేక బిల్లుల ద్వారా మనకు తెలుస్తూనేవుంది. Neo liberlism ఆకాంక్షలే విద్యా విధానంలో ప్రతి ఫలిస్తాయి. Neo liberlism ఆకాంక్షలు, లక్షణాలు ఏమిటి?

- పౌరులు అంటే వినియోగదారులు. స్వేచ్ఛగా కొనడం, అమ్మడమే ప్రజాస్వామిక హక్కులుగా వుంటాయి.
- ఉద్యోగ కల్పనతో సహా సకలం మార్కెట్‌కు అప్పజెప్ప బడుతుంది. ప్రభుత్వ బాధ్యత మార్కెట్ పనులు చక్కబెట్టే కమిటీ మాత్రమే. అందువల్ల పంచవర్ష ప్రణాళికలు లాంటి ప్లాన్‌లు ఏమీ అక్కరలేదు.

- ప్రైవేట్ సంస్థలు అసంఖ్యాకంగా ఉద్భవిస్తాయి. విస్తరిస్తాయి.
- మెరిట్‌కే బహుమతి. మెరిట్ చుట్టే అంతా తిరుగుతూ వుంటుంది.
- మనిషిని సరుకుల పట్ల వ్యామోహంతో, ఉన్మాదంతో ఉండే టట్లు చేస్తుంది.
- నిపుణులూ కావాలి. నిరుద్యోగ సైన్యమూ కావాలి.

అంతేగానీ కళాభిరుచి వున్నవాళ్ళు, సైన్స్ పట్ల, సమాజం పట్ల బాధ్యత వున్నవాళ్ళు, సహకార దృక్పథం వున్నవాళ్ళు అవసరం లేదు. ఈ వ్యవస్థకు కావాల్సింది "కొనే మనిషి". సెల్‌ఫోన్ కొనాలి, వాడ గలగాలి. అమెజాన్, ఫ్లిప్‌కార్డ్ వినియో ఇంచగలగాలి. డబ్బు ట్రాన్స ఫర్ చేయగలగాలి. ఎప్పటి కప్పుడు కొత్తగా ఉత్పత్తి అవు తున్న సరుకుల పట్ల up to date అవగాహన కల్గివుండే సామర్థ్యం వుండాలి. దానికి ఏ చదువు, ఎంత చదువు అవసరమౌతుందో అదే విద్యా విధానంగా రూపుదిద్దుకొం టుంది. ఇదే ఈ ముసాయిదా లో కనిపిస్తుంది.



**జాతీయ విద్యా విధానం ముసాయిదా :**

33యేళ్ళ తర్వాత విడుదలైన నూతన విద్యావిధానం ముసాయిదా గత విద్యావిధానం విజయాల్ని, వైఫల్యాల్ని సమీక్షి స్తుందని ఆశించాం. అలాగే ఇంకనూ 30కోట్లమంది నిరక్ష్య రాస్యులు వున్న నేపథ్యంలో నేషనల్ లిటరసీ మిషన్ (NLM), విద్యా ప్రణాళికా చట్రం NCFల ఆచరణాత్మక వైఫల్యాలను విశ్లేషిస్తుందని చూశాం. ఇవేమీ చేయలేదు సరికదా, ముసాయిదానిండా వాగాడంబరం కనిపిస్తుంది. ఇందులో వున్న 8 చాప్టర్లను రేఖా మాత్రంగా చూద్దాం.

**1. పూర్వ ప్రాథమిక విద్య :**

85% మేదస్సు అభివృద్ధి 6 యేళ్ళలోపే జరుగుతుంది. కావున 3 యేళ్ళనుండే స్కూలింగ్ వుండాలంటుంది. "ప్రస్తుత స్థితిలో అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలలకు అవసరమైన సంసిద్ధత, సామర్థ్యాలు అందించే స్థితిలో లేవు. కాబట్టి విద్యా హక్కు చట్టాన్ని సవరించి ప్రాథమిక పాఠశాలకు అంగన్వాడీని కలిపేయాలి" అంటుంది.

బాగానే వుంది కానీ 3వ ఏటనుండే పాఠాలా? ఏ దేశంలో అయినా ఈ పద్ధతి వుందా? ఇతర దేశాలు 6,7 ఏళ్ళనుండే కదా చదువు మొదలు పెట్టేది! తల్లిదండ్రుల దగ్గరా, చుట్టూ ప్రకృతిలో నేర్చుకోవాల్సిన కాలాన్ని బడిలో కుక్కితే బిడ్డ వికాసం దెబ్బతినదా?

**2. ప్రాథమిక విద్య :**

"అధ్యయన సంక్షోభం అంతటా వుంది. వెంటనే చర్య తీసుకోకపోతే 10కోట్లకంటే ఎక్కువమంది విద్యార్థులు నిరక్ష రాస్యతలోకి జారిపోతారు. NTP, RIAP ల ద్వారా పిల్లలతో (Peer tutors) స్థానిక మహిళల(Para tutors)తో బోధించి అభ్యస సంక్షోభాన్ని అధిగమించాలి. స్వచ్ఛంద సంస్థల ప్రమేయా నికి భారీ ప్రోత్సాహం వుంటుంది. 1,2,3 తరగతులకు గణితానికి, పఠనానికి తప్పక పీరియడ్లు కేటాయించాలి. 4,5 తరగతులకు రాత పీరియడ్లు కేటాయించాలి. MDMను ద్రవ్యోల్భణానికి అనుసంధానం చేయాలి" అని చెబుతుంది.

అధ్యవన సంక్షోభాన్ని గుర్తించడం, 4,5 తరగతుల నుండే రాతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పడం, MDM ను ద్రవ్యోల్భ ణానికి అను సంధానం చేయడంలాంటి అంశాలు బాగానే వున్నా అధ్యవన సంక్షోభానికి పరిష్కారం ఏమిటి? 10 లక్షల టీచర్ పోస్టులు (తనే చెప్పినట్లు) భర్తీ చేయడం, మౌలిక వసతులు పెంచడం కదా చేయాల్సింది! కానీ పిల్లల చేత, స్థానిక మహిళల చేత పాఠాలు చెప్పించి పరిష్కరించాలనుకోవడం చిన్నగా తన బాధ్యతను వదిలించుకోవడం అవుతుంది. అలాగే స్వచ్ఛంద సంస్థల ప్రమేయానికి ప్రోత్సాహం అంటే ఇతర దేశాల ఫండ్స్‌తో నడిచే NGOల దగ్గర నుండి, ధార్మిక సంస్థలు, కార్పొరేట్ సంస్థల వరకు ద్వారాలు తెరవడంగా మారుతుంది.

**3. డ్రాపౌట్స్ :**

"2016-17 యు-డైస్ ప్రకారం 1-5 తరగతుల్లో 91.5% నమోదు అయితే 11-12 తరగతులకు వచ్చేసరికి 51.3% మాత్రమే కొనసాగుతున్నారు. 9-12 తరగతులు అందుబాటు లోకి తేవడం పరిష్కారం అంటుంది. మౌలిక సౌకర్యం, రవాణా సౌకర్యాలు, వసతి గృహాలు కల్పించాలని చెబుతుంది".

కానీ డ్రాపౌట్లకు కారణమైన సామాజిక, ఆర్థిక పరిస్థితుల ప్రస్తావనగానీ, చక్కబెట్టే ఆలోచనలుగానీ కన్పించవు. బడ్జెట్ గురించి కూడా ఏమీ సూచించదు.

**4. విద్యా ప్రణాళిక :**

"గత 50 సం॥లుగా 10+2 ఎంతో ఉపయోగపడింది. కానీ 21వ శతాబ్దంలోకి తగ్గట్లు మార్చాలి. అందుకోసం 5+3+3+4గా మార్చాలి. సాధ్యమైనంతవరకు 5వ తరగతి వరకు, వీలైతే 8వ తరగతి వరకూ మాతృభాషలో బోధన

**(తరువాయి 18వ పేజీలో)**

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు



పి.బాబురెడ్డి
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

**12 సం॥ల స్కేలు మంజూరులో వివరణ ఇవ్వాలి**

డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు ఆలస్యంగా ఉత్తీర్ణులైన వారి విషయంలో 12 సం॥ స్కేలు మంజూరు చేయడంలో ట్రెజరీ అధికారులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా వ్యవహరిస్తున్నారని దీనిపై వివరణ ఉత్తర్వులు ఇవ్వాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శికి సెప్టెంబర్ 26న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**పిఎఫ్, ఏపిజిఎల్ఐ ఋణాల మంజూరుకు నిధులు విడుదల చేయాలి**

పిఎఫ్, ఏపిజిఎల్ఐ ఋణాలు మరియు తుది చెల్లింపులు నిధులు లేక నిలిచిపోయాయని, దీనివలన అనేకమంది ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిధులు విడుదల చేయాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శికి సెప్టెంబర్ 26న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**398/- వేతనంపై పనిచేసి సర్వీస్‌లో వున్న ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు వర్తింపచేయాలి**

398/–ల వేతనంపై పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన తేదీనుండి నోషనల్ ఇంక్రిమెంట్లు పెన్షన్‌కు మాత్రమే లెక్కించేవిధంగా యిచ్చిన ఉత్తర్వులను సర్వీస్‌లో వున్న ఉపాధ్యాయులకు కూడా నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చేవిధంగా సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శికి సెప్టెంబర్ 26న ప్రాతినిధ్యం చేయడమైనది.

**ఉద్యోగుల ఆరోగ్య సేవలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలి**

డా॥ వై.ఎస్.ఆర్.ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 24న డా॥ వై.ఎస్.ఆర్. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ముఖ్య కార్యనిర్వహణాధికారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

1. పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లైమ్‌లను వెంటనే పరిష్కరించి సి & డిఎస్‌సికి పంపాలి.
2. మెడికల్ బోర్డులో కాలిపోయిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను డూప్లికేట్ బిల్లులతో డ్రా చేసుకొనుటకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి.
3. మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లైమ్ లక్ష రూపాయల వరకు జిల్లా స్థాయిలో పరిష్కరించుటకు ఉత్తర్వులు జారీ చేయాలి.
4. హెల్త్‌కార్డులపై వైద్య సేవలు అందించుటకు ప్రీ ఆథరైజేషన్ బదులుగా పోస్ట్ ఆథరైజేషన్ ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి.
5. ఎయిడెడ్, మున్సిపల్ స్కూల్స్, గురుకులాల ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు జారీ చేయాలి.
6. మెడికల్ రీయింబర్స్‌మెంట్ నుండి తొలగించిన అన్ని రకాల వైద్య సేవలు పునరుద్ధరించాలి.
7. జిఓలో పేర్కొన్న ప్రొసీజర్స్‌తోపాటు, మిగిలిన జబ్బులను కూడి చేర్చి వైద్య సేవలు అందించాలి.
8. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక, తెలంగాణాలోని ప్రముఖ ఆసుపత్రులలో హెల్త్‌కార్డులతో వైద్యం పొందేలా చర్యలు తీసుకోవాలి.

**కొత్త హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి**

1. ముంపు మండలాలలోని ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని
2. 2014 డిఎస్‌సి ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని
3. మెడికల్ క్లైమ్ ఆమోదించిన 10 రోజులలోగా ఉత్తర్వులు పంపడం మరియు ఉద్యోగికి మేసేజ్ పంపేలా చర్యలు తీసుకోవాలని

డా॥ వై.ఎస్.ఆర్. ఎంప్లాయిస్ హెల్త్‌స్కీమ్ కార్య నిర్వహణాధికారికి సెప్టెంబర్ 24న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

## అన్ని శాఖల ఆడిట్స్ పూర్తి చేయాలి




విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంనందు సెప్టెంబర్ 28న రాష్ట్రస్థాయి ఆడిట్ వర్క్‌షాప్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ అన్ని జిల్లాలలో ఆడిట్ కమిటీలు అన్ని శాఖల జమా ఖర్చులు ఆడిట్ చేసిన తర్వాతే నిర్మాణాలు జరపాలని సూచించారు. సంఘ ఆర్థిక క్రమశిక్షణే యుటియఫ్‌కు బలమన్నారు.

సత్తిరాజు ప్రసంగిస్తూ రాష్ట్రంలో అన్ని జిల్లా శాఖలు మధ్యంతర ఆడిట్‌లు పూర్తి చేయాలన్నారు. అలాగే జిల్లా శాఖలు కూడా అన్ని మండల శాఖల ఆడిట్‌లు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు ప్రారంభించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు యస్.కిశోర్‌కుమార్, ఎన్.కుమార్‌రాజా, ఎస్.వి.కె.రాజేశ్వరరావులు పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో 13 జిల్లాల కోశాధికారులు, ఆడిట్ కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

(16వ పేజీ తరువాయి)

## నూతన విద్యా విధానం పయనమెటు?

వుండాలి. 3వ తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థి 3 భాషల్లో పట్టు సాధించాలి. 9వ తరగతి నుండి సెమిస్టర్ల పద్ధతి వుంటుంది. వృత్తి విద్యా పరిచయం చేయాలి".

ఇప్పటివరకు ఉన్నత విద్య లేక వృత్తి విద్య కోర్సుకా ఎటూ వెళ్ళాలి అనేది 10వ తరగతి తర్వాతే నిర్ణయించుకొనేవారం. ఇప్పుడు 5+3+3+4లో 8వ తరగతి అయిన వెంటనే ఆ నిర్ణయం చేసుకోవాలి. 8వ తరగతిలోనే మార్గాన్ని చీల్చాల్సిన అవసరం ఏమొచ్చింది? అలాగే మాతృభాషలో బోధన ''సాధ్య మైనంతరవకు'', "వీలయినంత వరకూ" అనడం స్థానికతను ధ్వంసం చేసి అంత ర్జాతీయ ఫైనాన్స్ క్యాపిటల్ అవసరాలకు మడుగులొత్తడం కాక మరేమిటి?



**5. ఉపాధ్యాయులు :**

"ఉపాధ్యాయుల స్థాయి దిగజారింది. 17000 ఉపాధ్యాయ శిక్షణా సంస్థల్లో 92% ప్రైవేట్‌వి. జస్టిస్ జెఎస్ వర్మ కమీషన్ (2002) కూడా ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు డిగ్రీలు అమ్ము కుంటున్నాయి అని చెప్పింది. 4 సం॥ల సమీకృత కోర్సు ఉపా ధ్యాయులకు వుండాలి. ఉపాధ్యాయులకు పనితీరు సూచికలు అభివృద్ధిచేసి వాటి ఆధారంగా బదిలీలు, పదోన్నతులు, జీతం పెంపు చేయాలి". అధిపత్య ధోరణులు అన్ని చోట్ల వున్నా నేటి పరిస్థితిలో ఈ పని తీరు సూచికలు టీచర్లకు ఉరితాడులాగా పరిణమిస్తాయి.

**6. సమ్మిళిత విద్య :**

"URG (Under Representive Groups) గుర్తించి విద్యనందించాలి. మదరసాల, గురుకులాల పాఠ్య ప్రణాళికలు ఆధునీకరించాలి. ప్రత్యేక విద్యా మండళ్ళు ఏర్పాటు చేయాలి". ఆచరణలో ఎలా వుంటుందో చూడాలి.

**7. స్కూలు కాంప్లెక్సులు :**

"ప్రతి కి.మీ.కు బడి అనేది కొన్ని సవాళ్ళకు దారితీసింది. నేడు, 1,19,303 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. చిన్న చిన్న పాఠశాలల్లో టీచర్లు ఏకాకులుగా, ప్రేరణ లేకుండా వున్నారు. పాఠశాలల విలీనం జరగాలి. 80-100 టీచర్లు వున్న స్కూళ్ళను ఒక స్కూల్ కాంప్లెక్స్ పరిధికిందకు తేవాలి. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ప్రిన్సిపాల్‌గా వుంటాడు. ఎస్ఎంసిలకు పాఠశాల పర్యవేక్షణ, టీచర్ల పదోన్నతి, జీతాల పెంపుపై నిర్ణయాధికారం వుంటుంది".

పాఠశాలల విలీనం వల్ల 1,50,000 స్కూళ్ళు అదృశ్యం అవుతాయని అంచనా. 30మంది పిల్లలు కనీసం వుండాలంటే గ్రామ జనాభా 2000 వుండాలి. 30లోపు స్కూళ్ళు విలీనం చేయడం వల్ల 60% గ్రామాల్లో ఇక స్కూలు అనేది వుండదు.

**8. పాఠశాల విద్య నియంత్రణ :**

"విద్యార్థుల ఒక దశ చదువు ముగిసిన తర్వాత ధృవీకరణ పత్రాల మదింపును Board of Assessment (BoA) చేస్తుంది. No Den-tention విధానాన్ని పున: సమీక్షించాలి. ప్రైవేట్ ధార్మిక పాఠశాలలను ప్రోత్స హించాలి".

ఇక (BoA) పేరుతో మదింపు సంస్థలు (అంతర్జా తీయమైనవి కూడా) అవత రిస్తాయి. వీటిల్లో నెగ్గుకురావ డానికి మళ్ళీ కోచింగ్ సెంటర్లు పుట్టుకొస్తాయి.

మొత్తంగా చూస్తే విద్యలో ఫెడరల్ స్థానే ప్రధానమంత్రి అధిపతిగా ఆర్ఎస్ఏ లాంటి కేంద్రీకృత విధానం అమలు కాబోతుంది. పిల్లలు నేర్చు కోవడంలో భిన్న సామాజిక సందర్భాలు, ఆర్థిక పరిస్థితులకు ఆటంకంగా వుంటాయి. వీటిని పరిగణనలోకి తీసుకోకుండా ఫలితాలే ప్రధానంగా వుండే విద్యా వ్యవస్థ చాలా నష్టం తెస్తుంది. కామన్ స్కూల్ వ్యవస్థ ఎప్పటికైనా నిజమౌతుందనుకున్న కలగా, ఆశగా వుండింది. ఎన్‌జిఓలకు, మదరసాలకు, గురుకులాలకు, కార్పొరేట్ సంస్థలకు ఈ విధానం ద్వారాలు తెరవడంతో కామాన్ స్కూల్ కల చెదిరిపోయింది. ఈ ముసాయిదా విద్యారంగ సమస్యలు, వాటి స్థితిగతులు కొంత మాట్లాడినా పరిష్కారం వైపున చూస్తే "వదిలించుకోవడంగా" కనిపిస్తున్నది. ◆

### వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

**- సంపాదకవర్గం**

### సకాలంలో వార్తలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"కు** పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30,31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

తూర్పుగోదావరి జిల్లా

### రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్‌కి ప్రాతినిధ్యం



సెప్టెంబర్ 13న యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.వి. రత్నకుమారి, రాష్ట్ర కౌన్సిలర్ ఐ.డి.కె.డి.రాజేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.ఎన్.సుధారాణి, నతీఫా సుల్తానా ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలపై కాకినాడలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మకి వినతిపత్రం అందజేశారు.

పాఠశాల విద్యార్థినులపై లైంగిక వేధింపులు ఆపడానికి మహిళా టీచర్లు, ఎస్ఎంసిలోని మహిళా సభ్యులతో కమిటీలు వేసి, నెలకొక సారి సమీక్ష నిర్వహించాలని, మండలస్థాయిలో కమిటీ వేయాలని, పాఠశాలలో మహిళా టీచర్లు, బాలికలకు సరిపడినన్ని టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ సౌకర్యాలు కల్పించాలని, శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్స్‌ను నియమించాలని, మహిళా టీచర్లకు 2 సం॥ల చైల్డ్‌కేర్ లీవ్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తదితర సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

### జిల్లా విద్యాశాఖాధికారితో చర్చలు



సెప్టెంబర్ 19న పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా విద్యాశాఖాధికారికి యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ బాధ్యులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, యస్.జ్యోతిబసు, జోగా అప్పారావు, ఇ.చైతన్యకిరణ్ ప్రాతినిధ్యం చేశారు.

2017 సం॥లో జరిగిన ప్రమోషన్స్‌నందు జరిగిన అసంబద్ధాల వల్ల నష్టపోయిన యస్‌టి టీచర్లకు నోషనల్ సీనియార్టీ మరియు జిల్లాకు 2100 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు కావాలని సిఎస్ఇకి ప్రతిపాదనలు, జ్ఞానాధార కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఇ.ఎల్., ఎంఎ(విద్య) 2011 వారికి నోషనల్ సీనియార్టీ తదితర సమస్యలపై చర్చించడం జరిగింది.

### జాతీయ యస్‌సి కమీషన్ సభ్యులకు స్టడీ లీవ్ అమలుకై ప్రాతినిధ్యం



సెప్టెంబర్ 21వ తేదీన రాజమండ్రి విచ్చేసిన జాతీయ యస్‌సి కమీషన్ సభ్యులు రాములుకి అన్‌ట్రైన్డ్ యస్‌సి/యస్‌టి ఉపాధ్యాయులకు పదోన్నతులకు కావలసిన అర్హత సాధించడానికి 342 ఉత్తర్వులను అనుసరించి స్టడీలీవ్ మంజూరు చేయాలని జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ ఇ.చైతన్యకిరణ్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించడమైనది.

### పిఎఫ్ సమస్యలపై సిఇఓకి ప్రాతినిధ్యం



2017-18, 2018-19 ఆర్థిక సం॥ల తాలూకు పిఎఫ్ స్లిప్పులు విడుదల చేయాలని కోరుతూ సెప్టెంబర్ 21వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి యం.జ్యోతికి జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, వై.మురళీమోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోగా అప్పారావులు కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది. వారంరోజులలో పిఎఫ్ స్లిప్పులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

### ఎంప్లాయీస్ గ్రీవెన్స్‌నందు సమస్యలపై ప్రాతినిధ్యం



సెప్టెంబర్ 21వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలునందు జరిగిన సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ

సభ్యులు జోగా అప్పారావు హాజరై ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. దాదాపు 21 సమస్యలపై లిఖితపూర్వక ప్రాతినిధ్యం చేయడమైనది. జిల్లా కలెక్టర్ వారు సానుకూలంగా స్పందించారు.

**డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ వారితో చర్చలు**



యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఇచ్చిన నోటీస్‌పై సెప్టెంబర్ 28వ తేదీన డిడి తో చర్చలు జరిగాయి. స్కూల్ అసిస్టెంట్స్ స్పెషల్ ఎడ్యుకేషన్ వారి జీతాల గురించి, ప్రీ ఆడిట్ బిల్లుల పరిష్కారంలో అనవసర మరియు విపరీత కొర్రీలు నివారిం చాలని, సబ్ ట్రెజరీ కార్యాలయాలలో పెన్షన్ చెల్లింపులో జరుగుతున్న అవినీతి గురించి, పిఠాపురం, ఆలమూరు వంటి ట్రెజరీలలో జరుగుతున్న జాప్యం, అవినీతి గురించి, మండపేట టౌన్ క్యాడర్ స్ట్రెంత్ సమస్యపై, ఆల్టరేషన్ మెమోరాండం ద్వారా పరిష్కారం అయిన షెడ్యూల్ సంబంధిత కార్యాలయంలకు పంపాలని, సరెండర్ లీవ్ చెల్లింపు విషయంలో ఏజి కొర్రి గురించి చర్చించడం జరిగింది. డిడి సానుకూలంగా స్పందించారు.

ఈ చర్చలలో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా బాధ్యులు టి.కామేశ్వర రావు, సిహెచ్.వి.రమణ, యస్.జ్యోతిబసు, పి.వి.ఎన్.గణేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్లు యం.ఆర్.సి.మోహన్, కె.గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా

**ప్రమోషన్స్ అర్హులైన దివ్యాంగులతో భర్తీ చేయాలి**

**ఆర్.జె.డి కి యుటియఫ్ ప్రాతినిధ్యం**



పశ్చిమ గోదావరి జిల్లా విద్యాశాఖలో ఉపాధ్యాయుల నెలవారీ ప్రమోషన్స్‌లో స్కూలు అసిస్టెంట్స్ జాబితాలో దివ్యాంగుల రోస్టర్ పాయింట్లలో అర్హులైన ఉపాధ్యాయులతో భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులుకి యుటియఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తిలు ప్రాతినిధ్యం చేశారు.

ప్రకాశం జిల్లా

**పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలి**

పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని జిల్లా పరిషత్ సిఇఓ మరియు జెసి షన్మోహన్‌కు యుటియఫ్ జిల్లా కమిటీ పక్షాన ప్రాతినిధ్యం చేయడం జరిగింది. పిఎఫ్ క్లోజర్లు మంజూరుకాక మే నెల నుండి అపరిష్కృతంగా వున్నాయని, పిఎఫ్ ఖాతాలకు వడ్డీలు కట్టకుండా కేవలం నమోదులు మాత్రమే వున్నాయని, అనేకమంది ఉపాధ్యాయుల ఖాతాలు అప్‌డేట్ కాలేదని, చాలామంది ఉపాధ్యాయుల మిస్సింగ్ క్రెడిట్స్ ఉన్నాయని వాటిని పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.రవి, ఓ.వీ.వీరారెడ్డి, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, నాయకులు పి.రమణారెడ్డి, డి.వీరాంజనేయులు, రాజసులోచన, లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. సంబంధిత అధికారుల తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని జెసి హామీ ఇవ్వడం జరిగింది.

**పదోన్నతుల షెడ్యూలు ప్రకటించాలి**

జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి పదోన్నతులు షెడ్యూలు ప్రకటించాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుచూ డిఇఓ వి.యస్.సుబ్బారావుని కలిసి ప్రాతినిధ్యము ఇవ్వడం జరిగింది. జిల్లాలో 5మంది హిందీ పండిట్స్ ఎగనెస్ట్ పోస్టులలో పనిచేస్తున్నారని వారిని రెగ్యులర్ పోస్టులలో సర్దుబాటు చెయ్యాలని, అక్రమ డెప్యూటేషన్లు రద్దుచేసి డైరెక్టరు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సర్దుబాటు చేయాలని, జిల్లాలో గతంలో మూసివేసిన 37 ప్రాథమిక పాఠశాల లను తిరిగి ప్రారంభించారని వాటిన్నింటిలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించుటలేదని వెంటనే అందించాలని, ఇటీవల ప్రమోషన్ పొందిన ఐఇడిఎస్ఎస్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం భర్తీ చేయాలని కోరుట జరిగింది.

సమస్యలు పరిష్కరించుటకు తక్షణ చర్యలు తీసుకుంటామని డిఇఓ హామీ ఇచ్చారు. యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.రవి, ఓ.వీ.వీరారెడ్డి, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వరరెడ్డి, డి.వీరాంజనేయులు ప్రాతినిధ్యం చేసినవారిలో వున్నారు.

కడప జిల్లా

**మైదుకూరు పట్టణంలో**

**బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలి**



మైదుకూరు పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు సెప్టెంబర్ 17న కడప ఆర్‌జెడిని కలిసి కోరారు. మైదుకూరు గ్రామ ప్రజలు బాలికల ఉన్నత పాఠశాల కొరకు 91 సెంట్ల భూమిని కొని జిల్లా పరిషత్ సిఇఓ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి అప్పగించారని తెలిపారు. స్థలము విలువ బాగా పెరగడం వలన కొంతమంది ఆక్రమించుటకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి డ్రాపౌట్స్‌ను నివారించాలని, పాఠశాలలో భవిష్యత్‌లో +2 కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్‌జెడి సానుకూలంగా స్పందిస్తూ బాలికల ఉన్నత పాఠశాల కొరకు ప్రతిపాదనలు కమీషనర్‌కి పంపిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, ఎస్.జాబీర్, సహాధ్యక్షులు హరిప్రసాద్, జిల్లా కార్యదర్శులు జె.రవికుమార్, మహేష్ బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు, జిల్లా అధ్యక్షులు జగదీష్ పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా

**అపరిష్కృత విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి**



యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో దీర్ఘకాలంగా వున్న అపరిష్కృత విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య, గౌరవాధ్యక్షులు జయచంద్రా రెడ్డిలు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 4 నెలలు అయినప్పటికి విద్యార్థులకు అందించాల్సిన ఉచిత పాఠ్య పుస్తకాలు 30% పైగా అందలేదని, ఉచిత షూస్, ఏకరూప దస్తులు అందలేదని, ఒక్క జత మాత్రమే ఇచ్చారని, మధ్యాహ్న భోజన పథక నిర్వహకులకు 6 నెలల బిల్లులు వేతనం చెల్లించాలని, ఆగష్టు 15, జనవరి 26 తేదీలలో మధ్యాహ్న భోజనం (ఎండిఎం) యాప్‌నందు హాలీడేగా గుర్తించారని, ఆ రెండు రోజులు భోజనం పెట్టాలని, నాణ్యమైన బయోమెట్రిక్ మిషన్లను, ఐరిష్‌లను పాఠశాలలకు సప్లై చేయాలని డిమాండ్ చేశారు.

డిఎస్‌సి 2003 నుండి అన్ని క్యాటగిరీల, అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొబిషన్ డిక్లరేషన్ చేయాలని, అన్ని డిఎస్‌సిల సీనియార్టీ జాబితాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. డిఇఓ శామ్యూల్ మాట్లాడుతూ సమస్యలన్నింటిని త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, అనిల్ కుమార్, కోటేశ్వరప్ప, లింగమయ్య, రాజేంద్ర, శివరుద్ర పాల్గొన్నారు.

**వివిధ సమస్యలపై వినతిపత్రాల సమర్పణ**

అనంతపురం జిల్లాలో 3 ప్రాంతీయ కేంద్రాల్లో వివిధ సమస్యల పరిష్కారము కోరుతూ వినతిపత్రాలు ఇవ్వడమైనది.

**గుంతకల్లు :**



గుంతకల్లు పురపాలక సంఘ పరిధిలోని ఉపాధ్యా యులకు సంబంధించి పెండింగ్‌లో వున్న ప్రమోషన్ పే ఫిక్సేషన్, మెడికల్ లీవ్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, 17 రోజుల సమైకాంధ్ర సెలవుల ఎంట్రీ, ఇ.ఎల్స్ సర్వీస్ పుస్తకంలో నమోదు తదితర అనేక సమస్యలపై పరిష్కారం కోరుతూ అసిస్టెంట్ కమీషనర్ కి వినతిపత్రం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాజ్ కుమార్, రాఘవ, మల్లికార్జున, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉరవకొండ :**



ఉరవకొండ మండల విద్యాధికారికి జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ ఆధ్వర్యంలో ఏపిటెల్ నందు అన్ని రకాల సెలవులు అప్‌లోడ్ చేయాలని, ఎస్ఆర్ నందు అన్ని రకాల సెలవులు మరియు నమోదులు చేయాలని, ప్రతి 3 నెలలకొకసారి కో-ఆర్డినేషన్ సమావేశం జరపాలని తదితర డిమాండ్స్‌తో ప్రాతినిధ్యం చేయడమైనది. ఎంఇఓ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సంజీవ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**విడపనకల్లు :** ఆంగ్లబోధన శిక్షణకు, జన్మభూమిలో సెలవు దినాల్లో పనిచేసినందుకు సచివాలయ ఉద్యోగ ఎంపిక పరీక్షకు విధులు నిర్వర్తించినందుకు, సిసిఎల్స్ ఇచ్చి ఎస్ఆర్ అప్‌డేట్ చేయాలని తదితర డిమాండ్స్‌పై విడపనకల్లు మండల విద్యాధికారికి వినతిపత్రము ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీధర్, ప్రధానకార్యదర్శి రఘు, నాయకులు బండయ్య, వెంకటేశ్వర్లు, నాగేంద్ర, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.




# NFWT జాతీయ మహిళా టీచర్ల నాయకత్వ వర్క్‌షాప్

తమిళనాడు రాష్ట్రం దిండిగల్ జిల్లాలో సౌత్ ఇండియా 5 రాష్ట్రాల మహిళా టీచర్ల నాయకత్వ శిక్షణకు సంబంధించిన వర్క్‌షాప్ ఎస్‌టిఎఫ్ఐ-ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటి ఆధ్వర్యంలో 2 రోజులపాటు అక్టోబర్ 1,2 తేదీలలో జరిగింది. ఈ వర్క్‌షాపు ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటి జాతీయ చైర్మన్ ఎం.సంయుక్త అధ్యక్షతన జరిగింది. 5 రాష్ట్రాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుండి 24మంది ప్రతినిధులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్క్‌షాప్ ప్రారంభోపన్యాసం చేస్తూ సంయుక్త మాట్లాడారు. ఈ రోజు దేశంలో విద్యారంగంలో పరిస్థితులు తిరోగమన ప్రభావం చూపుతుందని, కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాల అమలు కారణంగా బాలికావిద్య వెనుకబాటుకు దారితీస్తుందని అన్నారు. ఇటువంటి పరిస్థితులను మహిళా నాయకత్వంగా పరిశీలన చేసి కార్యాచరణకు వెళ్లాలని అన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ సీనియర్ నాయకులు కా॥ రాజేంద్రన్ సందేశాన్ని ఇస్తూ విద్య, సమాజాభివృద్ధి పాలకుల విధానాల మీద ఆధారపడి ఉంటుందని, నూతన విద్యావిధానం 2019 విద్యారంగానికి తీవ్రమైన నష్టం అని, దీనిపై పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటి జాతీయ కన్వీనర్ బదురున్నీషా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మహిళా టీచర్ల ప్లాట్‌ఫారంని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయ ఉద్యమంలో మహిళా టీచర్లు ఏ విధంగా పని చేయాలనే అంశాన్ని పేపర్ ప్రజంటేషన్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అనేకమైన మార్పులను మహిళా టీచర్ల పాత్ర చాలా అనివార్యమని అన్నారు. ప్రధానంగా సామాజిక ఉద్యమాలలో మనవంతు పాత్ర పోషించాలన్నారు. లిటరసీ పెరగాలంటే కేరళ మోడల్ ఎడ్యుకేషన్‌ను పరిశీలించాలన్నారు.

అనంతరం రాష్ట్రాలవారీ గ్రూపు చర్చలలో ఆయా రాష్ట్రాల ఆర్గనైజేషన్స్‌లో మహిళా టీచర్ల చొరవ, ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటి కార్యక్రమాలు, మొదటి రోజు జరిగిన కార్యక్రమాలపై చర్చ జరిగింది. చర్చల సారాంశాన్ని వర్క్‌షాప్‌లో మన రాష్ట్రం నుండి యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటి కో-కన్వీనర్లు ఎం.వాగ్దేవి, పి.లీల పాల్గొని మాట్లాడారు.

యుటియఫ్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కె.విజయగౌరి ఎడ్యుకేషన్‌లో జండర్ ఈక్వాలిటీ- సామాజిక న్యాయం అనే అంశంపై పేపర్ ప్రజంటేషన్ చేశారు. ఈ సెషన్‌లో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి స్వాగతం పలుకగా, ప్రకాశం నుండి రాజసులోచన ముగింపు పలికారు. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ బాలికా విద్యకోసం కేరళ ప్రభుత్వం వలె బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని, లైంగిక వేధింపులు అరికట్టాడానికి సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు.

కేరళ రాష్ట్రం నుండి ప్రజాస్వామ్యం-సెక్యులరిజంపై, తమిళనాడు నుండి మహిళలపై లైంగిక వేధింపులు-ఎదుర్కోవడం, తెలంగాణ నుండి నియోలిబరీ పాలసీల ప్రభావం-మహిళలపై ప్రభావం అనే అంశంపై పేపర్ ప్రజంటేషన్ చేశారు.

వర్క్‌షాప్‌లో చెన్నై హైకోర్టు న్యాయమూర్తులు బి.ఎస్.అజిత, విమెన్ స్టేటస్ ఆఫ్ రోల్ ఇన్ సొసైటీ, మరో న్యాయమూర్తి నిర్మలారాణి రాజ్యాంగ హక్కులు - మహిళల నూతన విద్యా విధానం అంశంపై డా॥ సి.రామకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు.

అన్ని అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 1వ తేదీ రాత్రి ఆంధ్ర డెలిగేట్స్ ఎం.విజయగౌరి బృందంగా సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ప్రదర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటాలలో చాకలి ఐలమ్మ పాత్రను, గంటేడ గౌరునాయుడు రచించిన పాడుదాం స్వేచ్ఛా గీతం గేయానికి నృత్యరూపకాలు చేశారు.

ఈసారి దిండిగల్‌లో జరిగిన వర్క్‌షాప్‌లో ప్రతి ఒక్క డెలిగేట్ చురుగ్గా పాల్గొనటం జరిగింది. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు బయలుదేరిన డెలిగేట్స్ రాష్ట్ర మహిళా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

ఈ వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ నుండి 13 జిల్లాల కన్వీనర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాల సహాధ్యక్షులు పాల్గొన్నారు. ◆

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : పదవీ విరమణ అనంతరం జిఐఎస్ సొమ్ము క్లెయిమ్ చేసినప్పుడు ప్రిన్సిపల్ మరియు వడ్డీ వేరు వేరుగా బిల్లులు చేయాలా? లేక ఒకే బిల్లు చేయాలా?

**– పంపన వెంకటేశ్వర్‌రావు**, రామచంద్రాపురం

జవాబు : **ఉద్యోగ విరమణ చేసిన సందర్భంలో సేవింగ్స్ ఫండ్ నుండి పొందగలిగిన మొత్తం ఎంతో ప్రభుత్వ వడ్డీతో లెక్కించి పట్టిక ఇస్తారు. కాబట్టి ఒకే బిల్లుగా క్లైమ్ చేయవలసివుంటుంది.**

ప్రశ్న : బి.సి. టీచర్లు క్రిమిలేయర్ క్రిందకు వస్తారా?

**– హెచ్.భాస్కర్, కొత్తచెరువు, అనంతపురం**

జవాబు : **రారు. నాన్ క్రిమిలేయర్ అవుతారు.**

ప్రశ్న : నేను రూ.398/–ల వేతనంపై 1–10–1985 నుండి 31–10–1989 వరకు పనిచేసాను. నాకు ఎన్ని ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

**– బండి గోవర్ధనరావు**

జవాబు : **ఎన్ని ఇంక్రిమెంట్లు వస్తాయనేది చెప్పలేము. 1–10–1985 నుండి 530/– మూలవేతనంగా నిర్ధారిస్తూ మీకు ఉద్యోగ విరమణ చేసే వరకు ఫిక్సేషన్ చేయాలి. అప్పుడు గాని మీకు ఎన్ని ఇంక్రిమెంట్లు లభిస్తాయో చెప్పలేము. అయినా ఆ ఉత్తర్వుల ద్వారా పెన్షన్ లెక్కింపు నిలుపుదల చేస్తూ డిటిఏ ఉత్తర్వులు ఇచ్చారు. వేచి వుండండి.**

ప్రశ్న : ఒక స్కూల్ అసిస్టెంట్ మొదటి పర్యాయం హెచ్ఎం పదోన్నతి నిరాకరించి రెండవసారి పదోన్నతి తీసుకున్నారు. ఆయనకు స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 18 సం॥ల ఇంక్రిమెంట్‌కు అర్హత ఉంటుందా?

**– పి.వి.రమేష్, శ్రీకాళహస్తి**

జవాబు : **స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 18 స॥ల సర్వీస్ పూర్తిచేసి వుంటే 18 సం॥ల ఇంక్రిమెంట్‌కు అర్హత ఉంటుంది. పదోన్నతికి శాశ్వతంగా అర్హత కోల్పోయిన సందర్భంలో మాత్రమే తదుపరి ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్‌కు అర్హత కోల్పోతారు.**

ప్రశ్న : 40 సం॥ల వయస్సులో నెలకు 6000/–లు ఏపిజిఎల్ఐ ప్రీమియం చెల్లించిన వారికి రిటైరయ్యే నాటికి ఎంత మొత్తం వస్తుందో చెప్పగలరు.

**– రాఘవులు**, కావలి

జవాబు : **భీమా పాలసీ విలువ 8,81,400/–లు, బోనస్‌గా 2,93,800 మొత్తం 11,75,200/–లు లభిస్తుంది.**

ప్రశ్న : ఎస్‌జిటిగా 18 సం॥ల స్కేలు తీసుకొని స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందితే స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 6 సం॥ల స్కేలు పొందడానికి ఇ.ఓ., జిఓ టెస్ట్ పాస్ కావాలా?

**– బాలకృష్ణ**

జవాబు : **అవసరం లేదు. ఏ కేడర్‌లో 6 సం॥ల స్కేలు పొందుతున్న అదనపు అర్హతలేమి అవసరం లేదు.**

ప్రశ్న : ముగ్గురు ఉపాధ్యాయులు ఎస్‌జిటిగా పనిచేస్తూ ఒకే తేదీన స్కూల్ అసిస్టెంట్‌లుగా వేరు వేరు సబ్జెక్టులలో పదోన్నతి పొందారు. ముగ్గురిలో ఎవరు సీనియర్ అవుతారు?

**– ఓ.అన్నపూర్ణేశ్వరి**

జవాబు : **ఒకసారి పదోన్నతి పొందినప్పుడు క్రింది కేడర్‌లో ఎవరు సీనియర్ అవుతారో వారే పదోన్నతి పోస్టులో సీనియర్ అవుతారు.**

ప్రశ్న : దసరా సెలవుల అనంతరము 10వ తేదీ ఒక రోజుకి ఏదైనా సెలవు పెట్టుకోవచ్చా?

**– బి.కిరణ్మయి, విశాఖపట్నం**

జవాబు : **ప్రస్తుత దసరా సెలవుల 12 రోజులు ఇవ్వబడ్డాయి. అందువలన సఫిక్స్ గాని ప్రిఫిక్స్‌గాని వర్తించదు. కావున 10వ తేదీ ఒక రోజుకు సెలవు పెట్టుకోరాదు.**

ప్రశ్న : మెడికల్ రీయింబర్స్‌మెంట్ నుండి కొన్ని వ్యాధులు తొలగించారు కదా ఆ వ్యాధులకు చికిత్స ఎలా పొందాలి?

**– పి.శివన్నారాయణ, నెల్లూరు**

జవాబు : **ఆ వ్యాధులకు ఇహెచ్ఎస్ ద్వారా చికిత్స పొందవలసి వుంటుంది. మెడికల్ రీయింబర్స్‌మెంట్ నుండి తొలగించిన వ్యాధులను తిరిగి చేర్చాలని ప్రభుత్వానికి యుటియఫ్ తరపున ప్రాతినిధ్యం చేయడం జరిగింది.**

## ఎస్ఎంఎస్ కోసం

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ–మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27–31–11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ–520002.

ఇ–మెయిల్ :**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

**– సంపాదకవర్గం**

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి




యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం సెప్టెంబర్ 22న జిల్లా కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పాల్గొని మాట్లాడుతూ దసరా సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని సర్వీస్‌రూల్స్ సమస్య పరిష్కరించి జిఓ 73,74 ప్రకారం కేటగిరి-3 ఉపాధ్యాయులతో అర్హతలు కల్గినవారికి కేటగిరి-2 పోస్టులకు ప్రమోషన్ కల్పించాలని కోరుతూ సెప్టెంబర్ 25న డిఇఓ కార్యాలయం వద్ద జరుగు ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి, ఆడిట్ నివేదికను కన్వీనర్ జి.మాధవరావు ప్రవేశ పెట్టారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, దండు ప్రకాశరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఏ.భాస్కరరావు, సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, ఎల్.బాబురావు, జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామమూర్తి, కె.వైకుంఠరావు, ఎం.పైడిరాజు, పద్మశ్రీ, రంగనాయకులు, కె.కృష్ణారావు, ఎస్.చంద్రశేఖర్, టి.వైకుంఠరావు, అన్ని మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలి




యుటియఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల అధ్యయన తరగతులు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో సెప్టెంబర్ 14న జరిగాయి. "ప్రస్తుత విద్యారంగ పరిణామాలు" అంశాన్ని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి బోధించగా, "ఉపాధ్యాయ ఉద్యమంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర" అంశాన్ని యుటియఫ్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కె.విజయగౌరి, 'లీవ్ రూల్స్' యుటియఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వాగ్దేవి బోధించారు.

యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి ప్రిన్సిపాల్‌గా అధ్యయన తరగతులు నిర్వహించారు. అధ్యయన తరగతులను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభిస్తూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై మహిళా ఉపాధ్యాయులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

అధ్యయన తరగతులలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు, జిల్లా కార్యదర్శులు జి.శారద, జి.సత్యవతి, మహిళా విభాగం కన్వీనర్ పి.వసుంధర్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఆర్.దమయంతి, రాజకుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, జిల్లా నాయకులు విజయకుమారి, పి.రమణికుమారి, ఎస్.భ్రమరాంబ, రుద్రాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా

### జమ్మూకాశ్మీర్ ప్రజలపై నిర్బంధాన్ని వ్యతిరేకించండి
### గిరిజన స్వయంపాలిత కౌన్సిల్ ఏర్పాటు చేయాలి



పాడేరు పి.ఎం. ఆర్.సి వద్ద యుటిఎఫ్, ఏపిటిఎఫ్, డాక్టర్॥ బి.ఆర్.అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 370 ఆర్టికల్ రద్దు-ఆదివాసీలపై ప్రభావం అనే అంశంపై యుటిఎఫ్ ఐటిడిఏ కన్వీనర్ చిట్టిబాబు అధ్యక్షతన సెమినార్ నిర్వహించగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో స్వయం ప్రతిపత్తికి చిహ్నంగా ఉన్న 370 ఆర్టికల్ రద్దు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. స్వయం ప్రతిపత్తి కలిగి ఉంది కాబట్టి జమ్మూ కాశ్మీరు అభివృద్ధి చెందలేదని కేంద్ర ప్రభుత్వం ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు. నీతి ఆయోగ్ గత ఏడాది ప్రకటించిన అభివృద్ధి నివేదికలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రం కంటే గుజరాత్ రాష్ట్రం అభివృద్ధిలో వెనుక ఉందనే అంశాన్ని విస్మరించి దేశ ప్రజలకు తప్పుడు సమాచారాన్ని మోడీ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. జమ్మూ కాశ్మీరు అస్థిత్వాన్ని కాపాడుకునే హక్కు కలిగిన 35ఎ రద్దు చేయడంతో కార్పొరేట్ సంస్థలకు భూమిని ధారాదత్తం చేసేందుకు అవకాశాన్ని సృష్టించిందని కేంద్ర ప్రభుత్వంపై మండి

పడ్డారు. గిరిజన విద్య బలోపేతానికి ప్రత్యేక గిరిజన డిఎస్సి ఏర్పాటు చేసి ఖాళీ టీచర్ల పోస్టులు భర్తీ చేయాలని, ప్రమోషన్ పొందిన జిపిఎస్ టీచర్ల వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.

గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రత్యేక హక్కులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, గిరిజన స్వయంపాలిత కౌన్సిల్ ఏర్పాటు ద్వారా గిరిజనులకు అస్థిత్వాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సెమినార్లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.అప్పారావు, చిన్నబ్బాయి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శెట్టి రాంబాబు, ఐటిడిఏ కన్వీనర్ నాగేశ్వరరావు, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు లక్ష్మీ, ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యామసుందర్, పాడేరు మండల కార్యదర్శి పోతురాజు, హుకుంపేట మండల కార్యదర్శి చిన్నారావు, ప్రభాకర్ గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడ సింహాద్రి, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు జే ఆనంద్ రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు శెట్టి నాగరాజు, చీకటి నాగేశ్వరరావు, యుటిఎఫ్ ఐటిడిఏ కోకన్వీనర్ కిల్లు పోతురాజు, ఏపీటీఎఫ్ మండల కార్యదర్శి, శెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా

## విభిన్న ప్రతిభావంతులకు అదనపు సౌకర్యాలు కల్పించాలి




**కాకినాడ :** విభిన్న ప్రతిభావంతులకు స్టడీలీవు, 5 రోజుల ప్రత్యేక ఆకస్మిక సెలవు, రీడర్ అలవెన్స్ పెంపుదల, కన్వేయన్స్ అలవెన్స్ 12 నెలలూ మంజూరు వంటి అదనపు సౌకర్యాలు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సి కమీషనర్‌కి యుటియఫ్ తరపున అందజేసిన ప్రతిపాదనలలో విభిన్న ప్రతిభావంతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. సెప్టెంబర్ 28న కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు జరిగిన విభిన్న ప్రతిభావంతుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.

యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.గోపాలకృష్ణారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. డిజేబుల్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.సుబ్బారావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులకు ప్రోత్సాహం అవసరమని, ఇట్లాంటి వేదిక కల్పించిన యుటియఫ్‌కి అభినందనీయమన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమావేశాలు రాష్ట్రంలో అన్ని జిల్లాలలో నిర్వహిస్తామని తదుపరి సమస్యలపై కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.

యుటియఫ్ తూర్పుగోదావరి ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విభిన్న ప్రతిభావంతులకు సబ్ కమిటీ వేస్తామని, అలాగే అన్ని స్థాయిలలో సబ్ కమిటీలు వేయిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు కె.వి.వి.నాగేశ్వరరావు, పి.వి.ఎన్.గణేశ్వరరావు, జిల్లా బాధ్యులు ఎస్.జ్యోతిబసు, ఎంఆర్‌సి మోహన్, ఎన్.గోవిందరాజులు, టి.విజయ కృష్ణ, జి.పెద్దిరాజా, సిహెచ్.తాతాజీ, ఎస్.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి మహిళా టీచర్ల సదస్సు




**కాకినాడ :** సెప్టెంబర్ 22న యుటియఫ్ హోమ్‌నందు జిల్లా స్థాయిలో మహిళా టీచర్ల సదస్సు యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.విజయగౌరి అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ చాలా మంది మహిళా టీచర్లు ఇల్లు-బడికి పరిమితమవుతున్నారని, ఉపాధ్యాయ ఉద్యమంలో మహిళలూ చురుకుగా పాల్గొనాలని అన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ మహిళా టీచర్లు అనేక సమస్యలకు గురవుతున్నారని, పరిష్కార మార్గాలు ఆలోచించే దిశగా టీచర్లు పోరాటాలలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు. సిఐటియు జాతీయ కార్యదర్శి జి.బేబిరాణి మాట్లాడుతూ మహిళా టీచర్లు నాటి యుటియఫ్ నాయకుల స్ఫూర్తితో పనిచేయాలని, రాజకీయ చైతన్యం, సైద్ధాంతిక అవగాహన వుండాలని కోరారు. వి.సోనీ కర్తవ్యాలు ప్రవేశ పెట్టగా, ఇ.శ్రీమణి మహిళా తీర్మానాలు ప్రవేశ పెట్టారు. నలుమూలల నుండి 52మంది టీచర్లు హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి ఎస్.సరోజనీదేవి, జిల్లా మహిళా నాయకులు ఎన్.వి.రత్నకుమారి, బి.సుమశ్రీ, కె.ఇందిర, టి.అన్నపూర్ణ, కె.విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం

**కాకినాడ :** సెప్టెంబర్ 15న రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాలునందు జరిగే గిరిజన సంక్షేమ టీచర్ల రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8న కాకినాడ హోమ్‌నందు జరిగిన యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆఫీస్ బేరర్స్ సమావేశానికి హాజరై మాట్లాడుతూ జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కావమేశ్వరరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు.

అక్టోబర్ 15వ తేదీ లోపుగా మండల / పట్టణ / నగర శాఖల కౌన్సిల్ పూర్తి చేయాలని, శాఖలను సమాయత్తం చేయడానికి సెప్టెంబర్ 11వ తేదీన ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు నిర్వహించాలని, మహిళా టీచర్ల సదస్సు, విభిన్న ప్రతిభావంతుల సమావేశం, ఉపాధ్యాయ రంగస్థలం పేరిట సాంస్కృతికోత్సవాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, యస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారితో పాటు జిల్లా బాధ్యులు సిహెచ్.వి.రమణ, యం.విజయగౌరి, పెంకే వెంకటేశ్వర రావు, ఆర్.వి..రమణమూర్తి, వి.సోనీ, కె.వి.వి.నాగేశ్వరరావు, కె. సురేష్‌కుమార్, యం.వి.సాయిరామ్, యు.వి.సత్యనారాయణ, కె. ఆదిరెడ్డి, యస్.వీరబాబు, ఇ.వి.ఎస్.ఎస్.ఆర్.ప్రసాదరావు, బి.ఆంజనేయులు, ఇ.శ్రీమణి, సి.సురేంద్రకుమార్, పి.వి.ఎన్.గణేశ్వరరావు, టి.దుర్గారావు, వై.మురళీమోహన్, యస్.జ్యోతిబసు, టి.జి.వాషింగ్టన్, ఐ.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

### సంఘానికి నిర్మాణమే ఆయుధం



**కాకినాడ :** సంఘానికి నిర్మాణమే బలమని, దానిని పటిష్ట పరుచుకోవాలని, పునాది శాఖలను బలోపేతం చేసుకునేలా కార్యాచరణ తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి అన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. అక్టోబర్ 12వ తేదీన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు అధ్యయన తరగతులు నిర్వహించాలని, అక్టోబర్ 13వ తేదీన క్యాడర్ క్లాసులు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజుతో పాటు జిల్లా బాధ్యులు సిహెచ్.వి.రమణ, చక్రవర్తి, పెంకే వెంకటేశ్వర రావు, ఆర్.వి.రమణమూర్తి, వి.సోనీ, కె.వి.వి.నాగేశ్వరరావు, జి.వి. రమణ, కె.సురేష్‌కుమార్, యం.వి.సాయిరామ్, యస్.సరోజినీ దేవి, కె.ఆదిరెడ్డి, యు.వి.సత్యనారాయణ, పి.సురేంద్రకుమార్, పి.వి.ఎన్. గణేశ్వరరావు, టి.దుర్గాప్రసాద్, కె.కృష్ణ, వై.మురళీమోహన్, యస్. జ్యోతిబసు, టి.జి.వాషింగ్టన్, ఐ.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు

**అమలాపురం :**



సెప్టెంబర్ 12న అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌నందు జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు అధ్యక్షతన కోనసీమ శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా బాధ్యులు జి.వి.రమణ, కె.సురేష్ కుమార్, వై.మురళీమోహన్, టి.దుర్గాప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్లు యం.టి.వి. ఎయస్.సుబ్బారావు, నల్లి విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

**రామచంద్రాపురం :**



సెప్టెంబర్ 12న శ్రీమతి ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్, చాకలిపేట, రామచంద్రాపురంనందు జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన రామచంద్రాపురం ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి పి.సురేంద్రకుమార్ నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశ పెట్టారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు యం.ఆర్. సి.మోహన్, కె.వి.కె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రాజమండ్రి :**



సెప్టెంబర్ 12న రాజమండ్రి పి.బి.ముత్తారావు యుటియఫ్ ఆఫీస్‌నందు జిల్లా సహాధ్యక్షురాలు యం.విజయగౌరి అధ్యక్షతన రాజమండ్రి ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. యస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎ.షరీఫ్, ఇ. చైతన్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ :**



సెప్టెంబర్ 12న కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు జిల్లా సహాధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి అధ్యక్షతన కాకినాడ ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో కుటుంబ సంక్షేమ పథకం సహ కార్యదర్శి ఎన్.గోవిందరాజులు, రాష్ట్ర కౌన్సిలర్ యస్.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

**జగ్గంపేట:** సెప్టెంబర్ 12న జగ్గంపేట యుటియఫ్ హోమ్‌నందు రాష్ట్ర కౌన్సిలర్ పి.వి.వి.సత్యనారాయణ అధ్యక్షతన జగ్గంపేట ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి యస్.వీరబాబు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ సమీక్ష నిర్వహించారు.

**తుని :**



సెప్టెంబర్ 12న తుని యుటియఫ్ ఆఫీస్‌నందు రాష్ట్ర కౌన్సిలర్ జి.అప్పలనాయుడు అధ్యక్షతన తుని ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి ఆర్.వి. రమణమూర్తి నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చాపత్రాన్ని ప్రవేశ పెట్టారు. సమావేవంలో జిల్లా బాధ్యులు యు.వి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రంపచోడవరం :**



సెప్టెంబర్ 12న రంపచోడవరం యుటియఫ్ హోమ్‌నందు జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి అధ్యక్షతన రంపచోడవరం ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి కె.ఆదిరెడ్డి నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి యస్.వీరబాబు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ సమీక్ష నిర్వహించారు.

### మహిళా సబ్ కమిటీ సమావేశం

**రాజమండ్రి :** సెప్టెంబర్ 15న రాజమండ్రిలో జిల్లా సహాధ్యక్షురాలు మరియు మహిళా సబ్ కమిటీ కన్వీనర్ యం.విజయగౌరి అధ్యక్షతన మహిళా సబ్ కమిటీ సమావేశం జరిగింది. యస్‌టియఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, జిల్లా కార్యదర్శులు వి.సోనీ, యస్.సరోజినీ దేవి, ఇ.శ్రీమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.వి. రత్నకుమారి, రాష్ట్ర కౌన్సిలర్లు పి.యస్.శిరోమణి, ఐ.డి.కె.డి. రాజేశ్వరి, బి.సుమశ్రీ తదితరులు హాజరైనారు.

### జిల్లా ఆడిట్ కమిటీ సమావేశం



**కాకినాడ :** తూర్పుగోదావరి జిల్లా యుటియఫ్ ఆడిట్ కమిటీ సమావేశం సెప్టెంబర్ 19న కాకినాడ యుటియఫ్ జిల్లా కార్యాలయం నందు జరిగింది. జిల్లాలో అన్ని మండల / పట్టణ / నగర శాఖల ఆడిట్లు అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని తీర్మానించడ మైనది. అన్ని శాఖలు తప్పనిసరిగా ఆడిట్ పూర్తి అయిన తదుపరి మాత్రమే నిర్మాణం చేయబడుతుందనీ జిల్లా ప్రధానకార్యదర్శి టి. కామేశ్వర రావు తెలియజేశారు. ఆడిట్ సందర్భంగా బ్యాంకు ద్వారా శాఖ జమా ఖర్చులు నిర్వహించబడుచున్నాయా లేదో పరిశీలించాలని, ప్రతి శాఖ ఖచ్చితంగా బ్యాంకు అక్కౌంటు ప్రారంభించి ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు తెలియజేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సూచనలు పాటించి ఆడిట్ చేసి శాఖలకు తగు సూచనలు వ్రాతపూర్వకంగా తెలియజేయవలెనని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.జి.వాషింగ్టన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాంబాబు, పి.మురళి, వై.బాలాజీ, టి.అన్నారాం, పి.నాగేశ్వరరావు, హరనాథ్‌లు పాల్గొన్నారు.

### విజయవంతమైన క్యాడర్ క్లాసులు

**తుని :**



సెప్టెంబర్ 14న తుని రాజా హైస్కూల్‌నందు తుని ఏరియా శాఖలలోని గుర్తించిన కార్యకర్తలకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిలర్ జి.అప్పలనాయుడు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ విశిష్టత పాఠాన్ని, జిల్లా కార్యదర్శి కె.సురేష్ కుమార్ విద్యారంగం సవాళ్ళు అనే అంశాన్ని, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.జి.వాషింగ్టన్ ఉపాధ్యాయ ఉద్యమం–అస్థిత్వ ధోరణులు అనే పాఠాన్ని, ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు సర్వీస్ రూల్స్‌పై అవగాహన అంశాన్ని బోధించారు. జిల్లా కార్యదర్శులు ఆర్.వి.రమణమూర్తి, యు.వి.సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**జగ్గంపేట :**




సెప్టెంబర్ 14న జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంనందు జగ్గంపేట ఏరియా శాఖలలోని గుర్తించిన కార్యకర్తలకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.వి.వి. సత్యనారాయణ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు ఉపాధ్యాయ ఉద్యమం– అస్థిత్వ ధోరణులు అనే పాఠాన్ని, జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి విద్యా రంగం సవాళ్ళు అనే అంశాన్ని, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ విశిష్టత పాఠాన్ని, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. ప్రసాద్ సర్వీస్ మేటర్స్ – అవగాహన అంశాన్ని బోధించారు. జిల్లా కార్యదర్శి యస్.వీరబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**రామచంద్రపురం :**



సెప్టెంబర్ 14న శ్రీమతి ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్ నందు రామచంద్రాపురం ఏరియా శాఖలలోని గుర్తించిన కార్యకర్తలకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ విశిష్టత పాఠాన్ని, జిల్లా కార్యదర్శి పి.సురేంద్ర కుమార్ విద్యారంగం సవాళ్ళు అనే అంశాన్ని, జిల్లా కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి ఉపాధ్యాయ ఉద్యమం–అస్థిత్వ ధోరణులు అనే పాఠాన్ని, జిల్లా కార్యదర్శి ఇ.వి.యస్.యస్.ఆర్. ప్రసాదరావు సర్వీస్ మేటర్స్– అవగాహన అంశాన్ని బోధించారు.

పశ్చిమగోదావరి జిల్లా

## దసరా సెలవుల్లో బదిలీలు చేపట్టాలి




యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన సెప్టెంబర్ 22న ఏలూరు యుటియఫ్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి  పి.బాబురెడ్డి హాజరైనారు. పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని శాఖల ఉద్యోగులకు ప్రభుత్వం బదిలీలు జరిపి ఉపాధ్యాయులకు బదిలీలు జరపకపోవడం విచారకరం అని, దసరా సెలవుల్లో బదిలీలు నిర్వహించాలని, అప్‌గ్రేడ్ అయిన పండిట్ పోస్టులకు 73,74 ఉత్తర్వులు ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని, జీవో నెం. 223ను రద్దు చేసి స్కూలు అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్స్‌గా పదోన్నతికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ తెలుగు మాధ్యమం విడిగా ఉండి, సమాంతర శిక్షణ కొనసాగిస్తున్న పాఠశాలలకు ప్యాట్రన్ ప్రకారం పోస్టులు మంజూరు చేయాలని, అప్‌గ్రేడ్ అయిన ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు కేడర్ స్ట్రెంత్ ప్రకారం పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు సెప్టెంబర్ 25న ఫ్యాప్టో పిలుపులో భాగంగా కలక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు ఎ కె వి రామభద్రం, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు కె.హరిప్రియ, జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు, జిల్లా కార్యదర్శులు పి.శివప్రసాద్, టి.జె.జయ కుమార్, పి.విష్ణుమూర్తి, ఎం.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాస్, బి.సుభాషిణి, ఎ.విక్టర్, సి.హెచ్.సత్యనారాయణ, సి.హెచ్.పట్టాభిరామయ్య, ఐ వి సత్యం, బి.బాలకృష్ణ, అల్లాడి రాజు, పి.సీతారామరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్వశ్రీ సి.హెచ్. జగన్మోహనరావు, ఆర్.రవికుమార్, కె.శ్రీదేవి, వి.కనకదుర్గ, రాష్ట్ర కౌన్సిలర్స్ సర్వశ్రీ కె.రాజశేఖర్, వి.వి.రమణ, డి.లింగేశ్వరరావు, కె.వి.అప్పారావు, వి.శంకరుడు, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో ధర్నాను జయప్రదం చేయండి



దసరా సెలవులలో ఉపాధ్యాయులకు బదిలీలు జరపాలని పలు సమస్యలపై రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు సెప్టెంబర్ 25వ తేదీన ఏలూరులో జరుగు ఫ్యాప్టో ధర్నా విజయవంతానికి సన్నాహక సమావేశం పిఎస్ఎం బాలికల ఉన్నత పాఠశాలలో కె.వి.రామచంద్ర రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి, ఫ్యాప్టో నాయకులు సాయి శ్రీనివాస్, జి.ప్రకాశంలు హాజరై మాట్లాడుతూ దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని, అప్‌గ్రేడ్ అయిన పండిట్ పోస్టులు అర్హత కలిగిన 3వ కేటగిరీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇవ్వాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్కూలు అసిస్టెంట్‌లకు జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఫ్యాప్టో నాయకులు వి.జనార్ధనరావు, బి.పాండు రంగారావు, డి.దావీదు, జి.వి.రామానుజం, జోసెఫ్‌సుధీర్‌బాబు, కె.ఆనందరావు మాట్లాడారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్. పట్టాభిరామయ్య, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, నరేష్, మహంకాళి, జి. అబ్రహం, వి.సుబ్బరాజు, మోహనరావు, సుధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడూరు మండల శాఖ నూతన కౌన్సిల్




**పోడూరు :** సెప్టెంబర్ 27న ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిన్నూరునందు యుటియఫ్ పోడూరు మండల శాఖ నూతన కౌన్సిల్ సమావేశం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు, జిల్లా అధ్యక్షులు పి.జయకర్ హాజరయ్యారు. తదుపరి ఎన్నికల అధికారిగా ఏకెవి రామభద్రం, పరిశీలకులుగా రాజశేకర్ వ్యవహరించి మండల శాఖ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికకాబడింది.

కృష్ణా జిల్లా

## మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



**గుడ్లవల్లేరు :** యుటియఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ కౌన్సిల్ సమావేశం సెప్టెంబర్ 14న పామర్రులో జరిగింది. ఈ సమావేశానికి కె.యల్.శ్రీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరైనారు.

ఈ సమావేశంలో కార్యదర్శి నివేదిక, ఆర్థిక నివేదిక అనంతరం గుడ్లవల్లేరు మండలశాఖ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రమేష్, ఎన్నికల పరిశీలకులు గా జిల్లా కార్యదర్శి కె.యల్.శ్రీనాథ్ వ్యవహరించారు.

మండల అధ్యక్షులుగా పి.హరిశ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా టి. శ్రీనివాస్, గౌరవాధ్యక్షులుగా కె.రత్నం, సహాధ్యక్షులుగా కె.టాని, పి. నరసింహారావు, కోశాధికారిగా ఎం.వి.వెంకటేశ్వరరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఏ.వి.రమేష్, మండల కార్యదర్శులుగా 9మంది, జిల్లా కౌన్సిలర్స్‌గా 5మంది ఎన్నికైనారు. అనంతరం ముఖ్య అతిథుల సమక్షంలో ఎన్నికల అధికారి నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు, సహాధ్యక్షులు టి.సీతారామయ్య, ఎల్.నరేంద్ర, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి. శ్రీనివాస్ మరియు 80మందిపైగా యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగాయలంక మండల కౌన్సిల్



**నాగాయలంక :** ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడంలోనూ, ఉపాధ్యాయుల న్యాయమైన హక్కులను సాధించుకోవడంలోనూ యుటియఫ్ ముందుంటుందని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి అన్నారు. సెప్టెంబర్ 20న స్థానిక యుటియఫ్ భవనం నందు జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు జరపాలని, ఇచ్చిన హామీ మేరకు

సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, ప్రతినెలా పారదర్శకంగా ఉపాధ్యాయుల ప్రమోషన్లు జరపాలని, పండిట్స్, పిఇటి అప్‌గ్రేడేషన్ పోస్టులు భర్తీ చేయాలని, ఉపాధ్యాయులకు రావలసిన డిఏలు మంజూరు చేయాలని, పిఆర్‌సి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక టీచర్‌ను ఇవ్వాలని కోరారు.

అనంతరం నాగాయలంక మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు పాల్గొనగా పరిశీలకులుగా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### 370 ఆర్టికల్ రద్దు - భారత లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థకు విఘాతం



భారతదేశంలో లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థను బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు చేసిందని మాజీ ఎమ్మెల్సీ మరియు ప్రముఖ విశ్లేషకులు ప్రొ॥ కె.నాగేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. యుటియఫ్, జెవివి, ఏఐఎల్‌యు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఎన్‌జిఓ కళ్యాణ మండపం, గుంటూరులో “370 ఆర్టికల్ రద్దు – పర్యవసానాలు” అంశంమీద సెమినార్ సెప్టెంబర్ 14న యుటియఫ్ జిల్లా అధ్యక్షుతు ఎండి గౌస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరయిన నాగేశ్వర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర కాలంలో సంస్థాన పరిధిలో వున్న కాశ్మీర్‌ను కొన్ని షరతులతో ప్రత్యేక ప్రతిపత్తి ఇచ్చే విధంగా ప్రజలు అందరూ అంగీకరించారని తెలిపారు.

370 ఆర్టికల్ వల్ల ప్రత్యేక రాజ్యాంగం వుంటుందని, మన దేశ రాజ్యాంగానికి విలువ లేదని, ఆస్తులను కొనకూడదని, పిల్లలను పెళ్ళిచేసుకుంటే ఆస్తులు రావని అబద్ధపు ప్రచారం జరుగుతుందని, మానవ అభివృద్ధి సూచిక ప్రకారం దేశంలో 11వ స్థానం కాశ్మీర్‌ది అని, 13 స్థానం గుజరాత్‌ది అని చెప్పారు. నీతి అయోగ్ చెప్పిన లెక్కల ప్రకారం గ్రామీణ పేదరికం తక్కువగా వున్న రాష్ట్రంలో ఢిల్లీ తరువాత కాశ్మీర్ అని చెప్పారు. ఇంత అభివృద్ధి చెందిన కాశ్మీర్‌ని మతకోణంలో చూచి ఇంతటి దారుణం చేయడం తగదని చెప్పారు. కనీసం జమ్ముకాశ్మీర్ శాసన సభ ఆమోదం కూడా తీసుకోకపోవడం ఎలాంటి ప్రజాస్వామ్యమని విమర్శించారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ విభిన్న జాతుల సమాఖ్యను ఏకజాతి సిద్ధాంతం పేరుతో నిరంకుశంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం తగదని విమర్శించారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమాఖ్య రాజ్యాంగం అని దీనికి భిన్నంగా కేంద్రం ఏక పెత్తనంతో వ్యవహరిస్తుందని విమర్శించారు. కాశ్మీర్ ప్రజలకు 370 ఆర్టికల్ రద్దు మేలు చేస్తుందని పాలకులు చెబుతున్నారని, ఇదే నిజం అయితే కాశ్మీర్‌లో ఇప్పటికీ 144 సెక్షన్ అమలు, ఇంటర్‌నెట్ కనక్షన్స్ రద్దు, ప్రతిపక్షాలపై తీవ్ర నిర్బంధం ఎందుకని ప్రశ్నించారు. కాశ్మీర్ పిల్లలు బడికి వెళ్ళి నెలరోజులు అయిపోయింది. ఇలా అన్ని రకాల వర్గాలను ఇబ్బందికి గురిచేసే నియంతృత్వం ఎంతటి దారుణం. ఇప్పటికైనా పాలకులు ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏఐఎల్‌యు జాతీయ నాయకులు నర్రా శ్రీనివాసరావు, జెవివి జిల్లా అధ్యక్షులు డా॥ ఏ.సత్యనారాయణప్రసాద్, ఎల్‌ఐసి నాయకులు వివికె సరేష్ తదితరులు పాల్గొన్నారు. యుటియఫ్, జెవివి, ఏఐఎల్‌యు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు ఆహ్వానించారు.

### సిపిఎస్ రద్దు చేయాలి




**తెనాలి :** అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా కేవలం కమిటీవేసి చేతులు దులుపుకోవడం సరికాదని, ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ కోరారు.

సెప్టెంబర్ 28న తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ప్రాంతీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి గయాసుద్దౌలా అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మండల శాఖల ఆడిట్‌లు, నిర్మాణాలు షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని కోరారు. ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత రవికుమార్‌ను అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు జి.శాంతా రావు, కె.సాంబశివరావు, వివిధ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కోటేశ్వరరావు, శివన్నారాయణ, మరియదాసు, ప్రసన్నత్‌కుమార్, శ్రీనివాసరావు, వీరాంజనేయులు, బాలరాజు, రాంప్రసాద్, ఏసుబాబు, నేతాజి, దేవదాసు, హరిబాబు, అహ్మద్ హుస్సేన్, సూర్యప్రకాశరావు, విశ్వనాథ్, స్మిత్, సుబ్బారావు తదతరులు పాల్గొన్నారు.

## దేశభక్తి గేయాలాపన - మానవహారం విజయవంతం చేయాలి




సెప్టెంబర్ 21న గరుజాడ అప్పారావు 157వ జయంతి సందర్భంగా అన్ని విద్యా సంస్థల్లో "మానవహారం ఏర్పాటు" "దేశమును ప్రేమించుమన్నా" దేశభక్తి గేయాలాపన జరపాలని యుటియఫ్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, శ్రామిక మహిళ తదితర ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు , ఐద్వా నాయకులు ఎన్.అరుణ, కె.పద్మ, ఎస్ఎఫ్ఐ నుండి పి.మనోజ్‌కుమార్, కళ్యాణ్, సందీప్, సాయి మహేష్, డివైఎఫ్ఐ, బి.లక్ష్మణ్‌రావు, పి. ఉదయ్, యుటియఫ్ నుండి కె.నాగమల్లేశ్వర రావు, బి.ఆదిలక్ష్మి, పి.ప్రేమ్ కుమార్, ఎండి షకీలా బేగం తదితరులు హాజరయినారు.

## దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలి




2019 జూన్‌లో ఉద్యోగులందరికి బదిలీలు నిర్వహించిన ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించకపోవడం సరి అయిన విధానం కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి డిమాండ్ చేశారు. యుటియఫ్ గుంటూరు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల వత్తిడితో అక్రమ డిప్యుటేషన్స్ జరగటం కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడవటమేనని విమర్శించారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ నెలవారీ ప్రమోషన్స్ వెంటనే చేపట్టాలని కోరారు. కార్యదర్శి రిపోర్టు ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు జి.విజయసారధి, కోశాధికారి ఎన్.వి. జగదీష్‌కుమార్, ప్రచురణ కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, కన్వీనర్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్, పి.ఐ.పౌల్‌రాజు, గోవిందయ్య, పుష్పావతి, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా

## దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సెమినార్

కేంద్రంలో నూతన ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత తీసుకొచ్చిన చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎన్‌జిఓ ఒంగోలు హోం సెప్టెంబర్ 15న కాశ్మీర్ అంశము, కేంద్రం ఆమోదిం చిన కొత్త చట్టాలు - పర్యవసా నాలుపై సెమినార్ నిర్వహించుట జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ ప్రొ॥ కె. నాగేశ్వర్ హాజరైనారు. డా॥ ఎన్.రంగారావు, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా యుటియఫ్ అధ్యక్షులు ఎస్.రవి, ప్రధానకార్యదర్శి ఓ.వీ. వీరారెడ్డి, ఉపాధ్యాయులు, ఎన్‌జిఓలు, ప్రజా సంఘాల కార్యకర్తలు హాజరైనారు.

కడప జిల్లా

## వంద రోజుల పాలనలో మరచిన "సిపిఎస్ రద్దు"



100 రోజుల పాలనలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు పేర్కొంటున్నారని, కానీ సిపిఎస్ రద్దు విషయాన్ని మరచిపోయారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు. సెప్టెంబర్ 14న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సిపిఎస్ రద్దు చేయాలని అనేక రూపాల్లో ఉద్యమాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇవ్వడం తప్ప రద్దు చేయడం లేదని పేర్కొన్నారు. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.జాబీర్, సిపిఎస్ కన్వీనర్ తుపాకుల మురళి, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు యం.విజయకుమార్, గంగన్న, జిల్లా కార్యదర్శులు పి. మహేష్‌బాబు, మస్తానయ్య, వివిధ మండలాల యుటియఫ్ నాయకులు వెంకట సుబ్బయ్య, రఫి, జి.పెద్దశిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

ఎన్నో సంవత్సరాలనుంచి ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్‌రూల్సు అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 15న కడప జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ లేకపోవడం వలన రాష్ట్ర విద్యారంగం కుంటుపడు తుందని, ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి సర్వీసురూల్సు,

సాంకేతిక కారణాలను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సర్వీస్‌రూల్సు సాధనతో ఖాళీగా వున్న ఎంఇఓ ఉప విద్యాధికారి, డైట్ లెక్చరర్లు, జూనియర్ లెక్చరర్ల పోస్టులు స్కూల్ అసిస్టెంట్లతో భర్తీ చేయాలని కోరారు.

మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ అకౌంట్లు తెరవాలని, మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీగా వున్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బకాయి వున్న మూడు విడతల డిఏ మంజూరు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, ఎస్.జాబీర్, సహాధ్యక్షులు హరిప్రసాద్, రూతు ఆరోగ్యమేరి, ట్రెజరర్ డి.కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు ఎం.విజయ్‌కుమార్, కె.గంగన్న, జిల్లా కార్యదర్శులు వై. మస్తానయ్య, ఎ.అశోక్‌కుమార్, శశిధర్, జి.శ్రీనివాసులు, టి.మురళి, ఎస్.దావుద్దీన్‌లు పాల్గొన్నారు.

**యురేనియం తవ్వకాలు ఆపాలి**

**యురేనియం మానవాళికి ముప్పు**

కడప జిల్లాలోని తుమ్మలపల్లె యురేనియం ప్రాజెక్టును వెంటనే మూసివేసి, రేడియో ధార్మిక వ్యర్థాలను అక్కడినుండి ప్రమాదం లేని ప్రదేశాలకు తరలించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 20న యుటియఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో యురేనియం తవ్వకాలు మానవాళికి ముప్పుగా పరిణమించాయని తెలిపారు. తుమ్మలపల్లె యురేనియం ప్రాజెక్టు వలన చుట్టు ప్రక్కల ప్రజలు, పశువులు, పంట పొలాలు కాలుష్యానికి గురి అయి తీవ్ర ఇబ్బందులు పాలయ్యాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, ఎస్.జాబీర్, జిల్లా కార్యదర్శి దావుద్దీన్, నాయకులు సి.చంద్రశేఖర్, రఫీ, సుజిత్, క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆధునిక వైతాళికుడు గురజాడ అప్పారావు**



గురజాడ 158వ జయంతి సందర్భంగా స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు గురజాడ వెంకట అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరని తెలిపారు. హేతువాదిగా ఆయన చేసిన రచనలు ఈనాటికి ప్రజల మన్ననలను పొందుతున్నాయని, ప్రజలందరికీ అర్థమయ్యే జీవ భాషలో రచనలు చేసి ప్రజల హృదయాలలో నిలచిపోయాడని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు తెలిపారు.

అభ్యుదయ భావాలతో రచించిన కన్యాశుల్కం, దేశమును ప్రేమించుచున్న దేశభక్తి గీతం మొదలగున్నవి ఎంతో ప్రాచుర్యం పొందాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్స్ కె.గంగన్న, జిల్లా కార్యదర్శులు వై.మస్తానయ్య, నాయకులు వీర నారాయణ, సుజిత్ కుమార్, జిల్లా జెవివి ప్రధానకార్యదర్శి ఏ.డి.దేవదత్తం, జిల్లా యుటియఫ్ సహాధ్యక్షుడు రూత్ ఆరోగ్యమేరి తదితరులు పాల్గొన్నారు.

**సంఘ సంస్కరణ, వర్గ సంఘర్షణ జాషువా కావ్యలక్షణం**



కవిత్వమే ఆయుధంగా మూఢాచారాలపై తిరగబడ్డ మహాకవి గుర్రం జాషువా అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా పేర్కొన్నారు. సెప్టెంబర్ 28న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో గుర్రంజాషువా జయంతిని యుటియఫ్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మిరాజా మాట్లాడుతూ ఈయన ఆర్థిక వ్యత్యాసాలు, దోపిడీ వర్గాలపై తిరుగుబాటు చేసిన అభ్యుదయవాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, ఎస్.జాబీర్, జిల్లా కార్యదర్శులు రామాంజనేయులు, మస్తానయ్య, పి.మహేష్‌బాబు, సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్, సిపిఎస్ కన్వీనర్ తుపాకుల మురళి, నాయకులు వెంకట సుబ్బారెడ్డి, మస్తాన్‌బాషా, నరసింహారావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో అక్టోబర్ 2న జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యో

గుల, ఉపాధ్యా యుల భవిష్యత్తుకు గుదిబండగా ఉన్న సిపిఎస్ రద్దుకొరకు ధర్నాలు, రాస్తారోకోలు, కార్యాలయాల ముట్టడి, యుటియఫ్ ఆధ్వర్యంలో పాదయాత్రలు చేయగా అన్ని రాజకీయ పక్షాలు సిపిఎస్ రద్దును తమ ఎన్నికల మానిఫెస్టోలో చేర్చాయని, కాని ప్రభుత్వం ఏర్పడి నప్పటికీ సిపిఎస్ రద్దుపై నాన్చివేత ధోరణి ఉద్యోగులు, ఉపాధ్యా యులకు ఆందోళనగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.వి. సుబ్బరాజు, జాబీర్, జిల్లా సహాధ్యక్షులు హరిప్రసాద్, కోశాధికారి క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### దసరా సెలవుల్లో బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి



ఉపాధ్యాయులకు దసరా సెలవుల్లో బదిలీల షెడ్యూల్ విడుదల చేసి ప్రక్రియ చేపట్టాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోని యుటియఫ్ కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలకు బదిలీలు నిర్వహించి ఉపాధ్యాయులకు నిర్వహించకపోవడం వల్ల నిరాశ చెందుతున్నారని పేర్కొన్నారు. బదిలీలను నిర్వహించకుండా డిఎస్సి-2018 నియామకాలను చేపడితే సీనియర్లు నష్టపోతారని తెలిపారు. సిపిఎస్ రద్దు హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు.

రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల పోస్టులకు అర్హులైన 1996 డిఎస్సి ఉపాధ్యాయుల నుంచి చేపట్టాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, జిల్లా ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ విద్యా విధానంలో మార్పులు అవసరం



**ఎమ్మిగనూరు టౌన్ :** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ విద్యా విధానంలో మార్పులు అవసరమని మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టణంలోని వీవర్స్ కాలనీ హైస్కూల్ ఆవరణలో యుటియఫ్ జెవివిల ఆధ్వర్యంలో నిర్వహించిన 'కేంద్ర ప్రభుత్వ సరికొత్త నిర్ణయాలు-పర్యవసానాలు' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. అంతకు ముందు మహాకవి గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ బిజేపీ కార్పొరేట్‌లకు లబ్ధిచేకూరే నిర్ణయాలు తీసుకుంటుందని ఆరోపిం చారు. నూతన విద్యా ముసాయిదా ప్రకారం 10వ తరగతి వరకు వున్న విద్యను 8వ తరగతికే పరిమితం చేసి 9వ తరగతినుండే ఆప్షనల్ కోర్సులు, వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టడం సరైంది కాదన్నారు. 370 ఆర్టికల్ రద్దుచేసి అక్కడి ప్రజల మనోభావాలతో సంబంధం లేకుండా కేంద్రం స్వయంగా నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు.

ఈ సదస్సులో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.సురేష్‌కుమార్, ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, రాష్ట్ర కౌన్సిలర్ మల్లారి నాగరాజు, నాయకులు రామాంజనేయులు, శాంతిరాజు, విజయ భాస్కర్, పెద్దారెడ్డి, ప్రకాష్, హనుమంతు, వేణుగోపాల్, విజయలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### దోచుకునేందుకు కేంద్రం కుట్ర



**ఆదోని :** రాష్ట్ర అధికారాలను దోచుకునేందుకు కేంద్రం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ ఆరోపించారు. సెప్టెంబర్ 22న మెట్రో ఫంక్షన్ హాల్‌లో యుటియఫ్, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు-పర్యవసానాలు' అంశంపై సదస్సు నిర్వహించారు. బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధికి కాకుండా కార్పొరేట్ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉన్నాయన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం ముసాయిదా-2019 ప్రకారం ప్రస్తుతం పదో తరగతి వరకు ఉన్న ఫార్మల్ ఎడ్యుకేషన్ 8వ తరగతి వరకు పరిమితం చేసి ఆప్షనల్ కోర్సులు, వృత్తి కోర్సులు ప్రవేశపెట్టి, ఏ,బి వర్గాలుగా విభజించి కొన్ని వర్గాలకే విద్యను పరిమితం చేస్తోంద న్నారు. జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి హనుమంతు, రాష్ట్ర నాయకురాలు కుమిదిని, గాది లింగప్ప, పాపయ్య, బసప్ప, గోపి, రాజా, హుస్సేన్, శేకన్న, సుధాకర్, జ్యోతి, కవిత, రుద్రమణి, సునీల్, రంగన్న పాల్గొన్నారు.

### జనరల్ కౌన్సిల్ సమావేశం



**ప్యాపిలి :** యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ జనరల్ కౌన్సిల్ సమావేశం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలనందు సెప్టెంబర్ 20న నిర్వహించడం జరిగింది.

సమావేశానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నర సింహుడు,యూటీఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి,జిల్లా కార్యదర్శులు సుబ్బారెడ్డి, లతీఫ్ మరియు శాంతి ప్రియ హాజరయ్యారు.

మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సురేష్‌కుమార్ మాట్లాడుతూ అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు నిర్వహించిన ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఎందుకు నిర్వహించడం లేదని విమర్శించారు. సి.పి.ఎస్ రద్దు విషయంలో వారం లోగా రద్దు చేస్తానని మాట ఇచ్చిన జగన్ 100 రోజులు దాటినా కమిటీ వేసి చేతులు దులుపుకున్నారని అన్నారు.

అనంతరం ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి నివేదిక ప్రవేశ పెట్టడం జరిగింది.నివేదిక పైన చర్చ అనంతరం ఆర్థిక నివేదిక కోశాధికారి మోహన్ ప్రవేశ పెట్టారు. తదనంతరం జిల్లా కార్యదర్శులు లతీఫ్ మరియు శాంతి ప్రియ మండల శాఖ పనితీరుని వివరించారు. ఎన్నికల అధికారిగా విచ్చేసిన సుబ్బా రెడ్డి ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.

అనంతపురం జిల్లా

### ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర చట్టాలు

"ఆర్థిక మాంద్యం–చట్టాల సవరణ – మధ్య తరగతి"పై ప్రభావం జిల్లాస్థాయి సదస్సు, అనంతపురం జిల్లా పరిషత్ హాల్‌నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డా॥ యం. గేయానంద్ హాజరైనారు.

ఈ సమావేశంలో 4 అంశాలపై సదస్సు నిర్వహించడం జరిగింది. జాతీయ విధానం ముసాయిదా–2019పై ఎమ్మెల్సీ వై. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జాబితాలో వున్న విద్యపై పెత్తనము సాగించి తన ఆధీనంలోకి తీసుకోవడానికే కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యావిధానం ముసాయిదా వున్నదన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగే విధంగా ఇది వున్నదని, అలాగే ప్రైవేటీకరణవైపు విద్యను, ప్రోత్సహించేలా వుందన్నారు. ఖాళీలను భర్తీ చేయకుండా, విద్యకు బడ్జెట్ పెంచకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు.

మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ మాట్లాడుతూ ఎన్ఇపిలో వృత్తి విద్య కార్పెంటర్, చేనేత తదితరాలు పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించడానికే అని, సెక్యులరిజమ్ అన్న పదమే ఈ ఎన్ఇపిలో కన్పించదని విమర్శించారు. జాతీయ విద్యా విధానము వల్ల కలిగే ముప్పును ప్రజలు, మేధావులు, కవులు, పాత్రికేయులు తెలుసుకొని, వ్యతిరేకించాలన్నారు.


2వ అంశంగా "భారత రాజ్యాంగము ఆర్టికల్ 370"పై ఎస్కె యూనివర్శిటీ ఆచార్య పుల్లారెడ్డి మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు వల్ల కాశ్మీర్ ప్రజలు వాళ్ళ హక్కులను కోల్పోయారని, ప్రజలందరికీ అవాస్తవాలు ప్రచారము చేస్తున్నారని ఆ రాష్ట్ర అసెంబ్లీ అనుమతి లేకుండా విభజించారని, దీనిపై సుప్రీంకోర్టు స్పందించాలన్నారు.

3వ అంశంగా "ఆర్థిక మాంద్యం"పై ప్రొ॥ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలలో కొనుగోలు శక్తిలేక అమ్మకాలు తగ్గి ద్విచక్ర వాహనాలు, కార్లు తదితర ఉత్పత్తి కంపెనీలు తమ ఉత్పత్తులను తగ్గించాయని, బ్యాంకుల విలీనము, చైనా వస్తువుల నిషేధం, విదేశ భాషలు నేర్పడం ద్వారా ఆర్థిక మాంద్యం తగ్గించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. అలాకాక ఉద్యోగాల కల్పన, పరిశ్రమల ఏర్పాటు చేయాలని అన్నారు.

4వ అంశంగా "హక్కులు–చట్టాల"పై ప్రముఖ న్యాయవాది రసూల్ మాట్లాడుతూ కొన్ని చట్టాలు కుట్రపూరితంగా వున్నాయని, కార్మిక చట్టాలు, ఇన్స్యూరెన్స్, బిఎస్ఎన్ఎల్ తదితర చట్టాలను సవరించాల్సిన అవసరం వుందన్నారు.

ఈ సదస్సులో అధ్యక్షవర్గంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, సురేష్, సత్యబోస్ వున్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య, నాయకులు జయచంద్రారెడ్డి, జె.వి.వి. వీరభద్రయ్య, భాస్కర్, ఎల్ఐసి రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ సూర్య చంద్రయాదవ్, సిపిఎం నాయకులు రాంభూపాల్, ఐద్వా సావిత్రి, యమున, ఆరోగ్యవేదిక, ప్రసూన, సురేంద్ర, రాజమోహన్ తదితర నాయకులు, జిల్లా నలుమూలల నుంచి అనేకమంది పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సమస్యలు తీర్చడానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి



యుటియఫ్ అనంతపురం జిల్లా కార్యాలయంలో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి ముఖ్యకార్యకర్తల సమావేశం లో ప్రసంగించారు. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ యుటియఫ్

సంఘము ఆశయాలు, లక్ష్యాలతో ఏర్పడిన సంఘమని, సంఘ అభివృద్ధికి, సంఘ పటిష్టతకు, సభ్యత్వాలను పెంచడానికి, చురుకైన నాయకులు, కార్యకర్తలను తయారు చేయడానికి కృషి చేయాలన్నారు. సమస్యలపై మాట్లాడుతూ నెలనెలా పదోన్నతులు ఇప్పించడానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా కృషి చేశామని, శాసనమండలిలో సమస్యలపై ప్రశ్నించి, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తామని, బదిలీలు దసరా సెలవుల్లో జరిగేలా సిఎం దృష్టికి తీసుకెళ్తామని, ఇహెచ్ఎస్ సమస్యమీద, రూ.398/- వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు, 500 పిల్లల సంఖ్య దాటిన పాఠశాలలను +2 కాలేజీలుగా మార్చడానికి అలాగే ఎస్ఎస్ఏలో ఇతర డిపార్ట్‌మెంట్ల వారు పిఓలుగా పైరవీలు, డబ్బులతో వస్తున్నారని, దీనికి అడ్డుకట్ట వేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.ఎస్.వి.రమణయ్య, కోశాధికారి సాయినాథ్‌బాబు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కోటీశ్వరప్ప, నాయకులు భాస్కర్, లింగమయ్య, కొండప్ప, సురేష్ పాల్గొన్నారు.

### గురజాడ అప్పారావు జయంతి



అనంతపురం జిల్లాలో 4 చోట్ల గురజాడ అప్పారావు జయంతిని నిర్వహించడమైనది.

**బుక్కరాయసముద్రం :** గురజాడ అప్పారావు 158వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుక్కరాయ సముద్రం పాఠశాల విద్యార్థుల చేత భారీ ర్యాలీ, అనంతరం యుటియఫ్, ఐద్వా ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ 1862 సెప్టెంబర్ 21న గురజాడ జన్మించారు. అతి పేదరికంలో వారాలు చేస్తూ బిఏ వరకు చదివారని, ఆపై టీచర్‌గా ఉద్యోగం చేశారని, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, కన్యక, కన్యాశుల్కం, దేవుళ్ళారా మీ పేరేమిటి అనే రచనలు చేశారని, తన రచనల ద్వారా సమాజాన్ని మార్చడానికి కృషి చేశారన్నారు.

యుటియఫ్ నాయకులు నారాయణప్ప మాట్లాడుతూ గతంలో స్త్రీలు ఎక్కువగా బాల్య వివాహాల వల్ల వితంతవులుగా మారే వారన్నారు. ఐద్వా నాయకులురాలు చంద్రిక మాట్లాడుతూ పసి బిడ్డలపై జరుగుతున్న హత్యలు, మాన భంగాలు, కుల దురహంకార హత్యలు వ్యతిరేకించాలన్నారు. కాటమయ్య, పెద్దన్న, దివాకరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, నాగరాజు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**ఉరవకొండ :** గురజాడ జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులచేత ఉరవకొండ పట్టణ వీధులగుండా ర్యాలీ సాగింది.

మహాత్మాగాంధీ జూనియర్ కాలేజీనందు గురజాడ అప్పారావు జయంతి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులనుద్దే శించి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ మాట్లాడుతూ గురజాడ అడుగుజాడల్లో నడిచి, సమాజోద్ధరణకు కృషి చేయాల న్నారు. కాలేజీ ప్రిన్సిపల్ బసవరాజు మాట్లాడుతూ ఆనాటి తరం నాయకుల త్యాగాల వల్ల రచనల ద్వారా సమాజంలోని దురాచారా లను, మూఢనమ్మకాలను ప్రారదోలగల్గిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నుండి మధు, సిద్దు, ఐద్వా నుండి రామాంజనమ్మ, అమృత పాల్గొన్నారు.

**మడకశిర :** మడకశిర మండలంలోని యెళవాయి గ్రామంలో గురజాడ జయంతి సందర్భంగా ర్యాలీ జరిగింది. "మానవత్వాన్ని కాపాడుదాం" "అత్యాచరాలను అరికడదాం" "రాజ్యాంగ విలువలను అనుసరిద్దాం" అంటూ నినాదాలతో ర్యాలీ జరిగింది. ఈ సమావేశం లో గురజాడగారిని గూర్చి ప్రసంగించడం జరిగింది. కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి మాలింగప్ప, హనుమంతరావు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా విద్యాశాఖాధికారికి యుటియఫ్ అభినందనలు



దీక్షా యాప్‌లో ఎక్కువమంది ఉపాధ్యాయులను ఎన్‌రోల్ చేసిన సందర్భంగా ఉత్తమ డిఇఓ అవార్డు పొందిన జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ఎన్ గంగాభవాని యుటియఫ్ జిల్లా నాయకత్వం అభినందించడం జరిగినది. డిఇఓని అభినందించిన వారిలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, జిల్లా కోశాధికారి ఎన్.వి.జగదీష్, జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.కళాధర్, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు రవిచంద్రశేఖర్, షకీలాబేగం, బి.లక్ష్మీ సీత, నిర్మల, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రభూజి తదితరులు పాల్గొన్నారు.

# మండల/పట్టణ శాఖల నూతన బాధ్యులు

| క్ర. సం. | శాఖ పేరు | గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | సహాధ్యక్షులు | సహాధ్యక్షులు | ప్రధానకార్యదార్శి | కోశాధికారి |
|---|---|---|---|---|---|---|---|
| | | | తూర్పుగోదావరి జిల్లా | | | | |
| 1. | అనపర్తి | వి.శ్యాంసన్ | ఎస్.శ్రీనివాస్ | ఐ.వి.రమణ | జి.మేరీరోజ్ | పి.కాశీవిశ్వనాథ్ | వివి నరసారెడ్డి |
| 2. | అల్లవరం | జి.ఎస్.వి.రమణ | జి.నాగేంద్రప్రసాద్ | డి.వి.రత్నకుమార్ | వి.మహాలక్ష్మి | డి.బి.వెంకటేశ్వరరావు | కె.సురేష్ |
| 3. | ఐ.పోలవరం | ఆర్.నాగార్జున | ఎ.వెంకటేశ్వరరావు | పి.శ్రీనివాసరావు | ఎస్.జ్యోతిలక్ష్మి | జి.సూర్యచంద్రరావు | వి.రామారాజు |
| 4. | కొత్తపేట | ఎన్.రామసుందర్రావు | ఎం.వి.వి.ఎస్.నారాయణ | ఎం.రవి | ఆర్.అన్నేమార్త | టి.విజయకృష్ణ | కె.రామాంజనేయులు |
| 5. | పెద్దాపురం(ఆర్) | డి.జానకిరామయ్య | ఎం.నాగేశ్వరరావు | వి.సూర్యనారాయణ | ఆర్.లక్ష్మీతులసి | వి.శివశంకర్ | కె.సూరిబాబు |
| 6. | కిర్లంపూడి | ఎస్.బాబులు | ఏ.వి.వి.రమణ | డి.విష్ణుమూర్తి | బి.ధనలక్ష్మి | బి.నూకరాజు | కె.ఎ.ఎన్.మూర్తి |
| 7. | ఆత్రేయపురం | బి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం | ఎం.బి.వి.రమణ | టి.రామకృష్ణ | డి.డి.ఎల్.దేవి | ఎస్.వి.వి.ఎన్.ఎస్.ప్రసాద్ | కె.ప్రసన్న |
| 8. | రామచంద్రపురం(టౌ) | డి.ఏడుకొండలు | ఆర్.శ్రీనివాస్ | జి.ఈశ్వరరావు | సిహెచ్.చంద్రకాంతం | డి.వీరేంద్రబాబు | పి.ఎస్.వి.రమణ |
| 9. | మామిడికుదురు | వై.నాగేశ్వరరావు | ఎ.కొండయ్య | టి.ఆర్.కె.గణపతిరావు | ఎన్.వరలక్ష్మి | కె.శ్రీనివాసు | బి.పెద్దిరాజు |
| | | | పశ్చిమగోదావరి జిల్లా | | | | |
| 1. | పోడూరు | టి.వెంకటేశ్వరరావు | జె.వి.రమణ | కె.చిరంజీవి | సిహెచ్.చిట్టిబుల్లమ్మ | ఎం.వి.రాజశేఖర్ | డి.క్షేమమూర్తి |
| | | | కృష్ణా జిల్లా | | | | |
| 1. | ఆగిరిపల్లి | కె.బాలరాజు | జె.జ్ఞానసుందరం | పి.రాంగోపాల్ | సిహెచ్.అనురాధ | ఎస్.జె.రాజు | జి.రామచంద్రన్ |
| 2. | తిరువూరు | ఎం.రాంబాబు | ఎన్.వెంకటేశ్వర్లు | ఎం.బాలరాజు | ఎస్.ఉషారాణి | ఎం.సుధాకర్ | పి.నాగేశ్వరరావు |
| 3. | జగ్గయ్యపేట | ఎం.రమణ | జి.ప్రవీణ్‌కుమార్ | జె.కుమార్‌బాబు | బి.భాగ్యలక్ష్మి | ఎం.కృష్ణయ్య | ఎ.నరసింహారావు |
| 4. | పెనుగంచిప్రోలు | డి.ఆర్.రాజేశ్వరి | ఎస్.కె.ఫ్రైమర్‌సాహెబ్ | బి.కోటేశ్వరరావు | వి.సరిత | సిహెచ్.రామారావు | జె.మోహనరావు |
| 5. | నందిగామ | జి.జక్కనాచార్యులు | సిహెచ్.నరసింహారావు | బి.రామారావు | ఆర్.ఉషారాణి | బి.రమణయ్య | జి.ఎల్లమందయ్య |
| 6. | చందర్లపాడు | సిహెచ్.శ్రీనివాసరావు | టి.వెంకటాద్రి | బి.సత్యనారాయణ | డి.బి.జయంతి | టి.గంగరాజు | జి.లక్ష్మీనారాయణ |
| 7. | కంచికచర్ల | ఎం.రామారావు | జి.వి.గంగాధర్ | కె.గురుబ్రహ్మచారి | కె.దుర్గాదేవి | పి.నాగేశ్వరరావు | పి.శ్రీనివాసరావు |
| 8. | వీరులపాడు | సిహెచ్.వి.నారాయణ | కె.రామకృష్ణ | ఎం.నాగబాబు | పి.మాలతీదేవి | డి.హరిప్రసాద్ | జి.శ్రీనివాసరావు |
| 9. | జి.కొండూరు | ఎ.శ్రీనివాసరావు | ఎ.భరత్ | సిహెచ్.ఆంజనేయులు | ఎన్.శ్రీలక్ష్మి | ఎం.లలితశ్రీ | వి.రాంబాబు |
| 10. | నాగాయలంక | కె.శ్రీహరి | డి.నిరీక్షణరావు | పి.రఘురామయ్య | ఎం.నాంచారమ్మ | బి.సాంబశివరావు | ఎం.శ్రీనివాసరావు |
| 11. | కోడూరు | కె.వి.నగరాయలు | ఎ.విష్ణువర్ధన్ | ఎస్‌కె మస్తాన్ | ఎన్.యామిని | ఎన్.ఎన్.స్వామి | వి.డి.వి.నాగేంద్రరావు |
| 12. | అవనిగడ్డ | బి.శివనాగేశ్వరరావు | బి.శివరామకృష్ణ | ఎస్.శ్రీనివాసరావు | పి.రజని | ఎన్.శ్రీకాంత్ | ఎం.రమేష్ |
| 13. | మోపిదేవి | ఎన్.యు.మహేశ్వరరావు | జి.శ్రీధర్ | కె.అశోక్ | సిహెచ్.విజయరమ | ఎన్.ఆర్.కె.వి.ప్రసాద్ | బి.లక్ష్మీనారాయణ |
| 14. | గుడ్లవల్లేరు | కె.రత్నం | పి.హరిశ్రీనివాస్ | టి.నరసింహారావు | కె.టాని | టి.శ్రీనివాసరావు | ఎం.వి.వెంకటేశ్వరరావు |
| 15. | ముదినేపల్లి | బి.పాండురంగారావు | ఎస్ఎంకెఎం బాయాజి | కె.వి.దినేష్‌బాబు | ఎం.సాయిలక్ష్మి | ఐ.దుర్గాప్రసాద్ | కె.యశోదకృష్ణ |
| 16. | మండవల్లి | డి.వి.ఎస్.రాజు | ఎన్.గోపాలకృష్ణ | జి.శామ్యూల్ | సిహెచ్.దేవకుమారి | ఎం.శ్రీనివాసరావు | వి.వి.కోటేశ్వరరావు |
| 17. | కలిదిండి | ఎ.రాజమోహన్ | కె.సురేష్ | ఎ.ఎం.రేణుకాలరావు | బి.ప్రసన్నకుమారి | ఎ.మధుబాబు | బి.రామాంజనేయులు |
| 18. | గుడివాడ(టౌ) | ఇ.వెంకటేశ్వరరావు | ఎం.అమ్మన్నబాబు | కె.చంద్రశేఖర్ | బి.ఉషారాణి | ఎం.డి.హుస్సేన్‌పాషా | బి.పాండురంగారావు |
| 19. | గుడివాడ(ఆర్) | ఎ.జె.ప్రసాద్ | వై.నాగరాజు | సిహెచ్.ఎల్.ఎన్. భూషణరావు | ఎ.వి.ఎస్.కామాక్షికుమారి | కె.దుర్గారావు | ఎ.సుందరమస్తాన్ |
| 20. | నందివాడ | పి.వి.ఎస్.ఎస్.జి.ప్రసాద్ | వి.అశోక్ | ఎం.చంటిబాబు | ఎం.చినకుమారి | సిహెచ్.శ్రీనివాసరావు | సిహెచ్.శ్రీధరరావు |
| 21. | పెదపారుపూడి | వి.లక్ష్మణరావు | డి.వి.ఎం.రామకృష్ణ | బి.సత్యనారాయణ | శ్యామలాంబ | పి.మోహన్‌బాబు | వై.సుధాకర్ |
| | | | కర్నూలు జిల్లా | | | | |
| 1. | ప్యాపిలి | శేషయ్య | లక్ష్మీదేవి | లక్ష్మినాయక్ | వాసవి | నరసింహారెడ్డి | మోహన్ |

# జిల్లాల కలెక్టరేట్‌ల వద్ద ఫ్యాప్టో ధర్నా

శ్రీకాకుళం జిల్లా

## విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో విఫలం



విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమవుతున్నారని, దీంతో సమస్యలు పేరుకుపోతున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా చైర్మన్ టి.చలపతి రావు విమర్శించారు. రాష్ట్రశాఖ పిలుపుమేరకు శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 25న ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, వివిధ సంఘాల నాయకులు పి.ప్రభాకరరావు, కె.భానుమూర్తి, కె.ధర్మా రావు మాట్లాడుతూ దసరా సెలవుల్లో బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అప్‌గ్రేడ్ పోస్టులను ఉద్యోగోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వా లన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సంఘాల బాధ్యులు పి.దాలి నాయుడు, రామారావు, బి.ధనుంజయరావు, జి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



ఆపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ పి.రఘువర్మ తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక (ఫ్యాప్టో) సెప్టెంబర్ 25న కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు చేపట్టిన ధర్నా శిబిరాన్ని ఆయన సందర్శించారు. తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అనంతరం ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ కె. శేషగిరి, డి.ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పండితుల అప్‌గ్రేడేషన్, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

డైట్ కళాశాలల్లో సీనియర్ అధ్యాపకులుగా పాఠశాలల ప్రధానో పాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ల పరిష్కారం కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బుకారీబాబు, టి.సన్యాసిరాజు, బి.శ్రీనివాసరావు, అప్పారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం జిల్లా

## దసరా సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించాలి



దసరా సెలవులలో ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించాలని, పలు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) డిమాండ్ చేసింది. పాఠశాల విద్యలో నెలకొని ఉన్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 25న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాఠశాల విద్యలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కార మవుతాయని ఎదురుచూసినా కాలం దొర్లిపోతుందేకానీ ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోలేదని తెలిపారు.

విద్యాశాఖమంత్రి సమస్యలు పరిష్కారిస్తానని చెప్పడం మినహా చొరవ చూపడం లేదని విమర్శించారు. అతి ముఖ్యమైన సర్వీస్ రూల్స్ విషయంలో న్యాయపరంగా ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. సర్వీస్‌రూల్స్‌లేని కారణంగా ఎంఇఓ, డిప్యూటీ ఇఓ, డైట్ లెక్చరర్స్, జెఎల్ వంటి ప్రమోషన్లు రాకుండా ఉపాధ్యా యులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన ఎస్‌జిటిలు, ఎస్ఎ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట్ర ఇన్‌చార్జ్ చందోలు వెంకటేశ్వర రావు, ఇ.ఐడిరాజు, ఎం.జె.సేవియర్, ఎవిహెచ్ శాస్త్రి, ఎ.ధర్మేంద్ర రెడ్డి, వై.సుధాకర్, టి.త్రినాథరావు, అప్పారావు, ఎం.రామకృష్ణ, ఎవిఎస్ శివాజి, ఆర్‌వి వీరభద్రరావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జి.మధు మాట్లాడారు. అనంతరం కలెక్టర్ ద్వారా పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శికి వినతిపత్రం అందించారు.

తూర్పుగోదావరి జిల్లా

## దసరా సెలవుల్లో బదిలీలు నిర్వహించండి



దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు నిర్వహించాలని కోరుతూ సెప్టెంబర్ 25న ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యాన తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మద్ధతు తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, ఫ్యాప్టో నాయకులు పి.సుబ్బరాజు, ఎన్‌జిఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పలుపులేటి శ్రీనివాస్ మాట్లాడారు.

పశ్చిమగోదావరి జిల్లా

## ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి




దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, విద్యారంగంలో ఆపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సెప్టెంబర్ 25న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి.గోపీమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూలు వెంటనే ప్రకటించాలని, బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రికి ప్రాతినిధ్యం చేస్తామన్నారు.

ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ కె.నరహరి మాట్లాడుతూ జిఓ ఎంఎస్ నం.73,74లపై ట్రిబ్యునల్‌లో ఉన్న స్టాటిస్కో తొలగింపచేసి తక్షణమే సదరు జిఓలను అమలు చేస్తూ అన్ని కేడర్ల పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు.

రాష్ట్ర ఫ్యాప్టో కో-చైర్మన్, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ రూ.398/-ల స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేస్తూ జిఓ ఎంఎస్ నం.28ను సవరించాలని, అప్‌గ్రేడ్ అయిన యుపి, ఉన్నత పాఠశాలలకు స్టాఫ్‌ప్యాటర్న్ ప్రకారం టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను మంజూరు చేయాలని, విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలని, రాష్ట్రంలోని ఐదువందలు రోల్ దాటిన అన్ని యాజమాన్యాల్లోని ఉన్నత పాఠశాలల్లో ప్లస్ టూ తరగతులను ప్రారంభించాలని, జిఓ 223ను రద్దుచేసి అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ధర్నానుద్దేశించి జెఏసి జిల్లా చైర్మన్ ఆర్ఎస్ హరనాథ్, సెక్రటరీ చోడగిరి శ్రీనివాస్, ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ బిఏ సాల్మన్‌రాజు, కో-చైర్మన్ జి.కృష్ణ, కోశాధికారి బి.సాయిరాజ్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ డి.వి.రమణ, పి.జయకర్, సాయిశ్రీనివాస్ మాట్లాడారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

కృష్ణా జిల్లా

## డిమాండ్లు పరిష్కరించేంత వరకూ నిరసనలు



విద్యారంగంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా సెప్టెంబర్ 25న నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేంత వరకు ఫ్యాప్టో పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గద్దెనెక్కిన తర్వాత హామీలను విస్మరించారని మండిపడ్డారు.

ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్.పి.మనోహర్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాఠశాల విద్యలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారమౌతాయని ఉపాధ్యాయులంతా ఎదురుచూశారని, అయితే అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్న ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకో లేదన్నారు. సర్వీస్ రూల్స్ విషయంలో న్యాయపరంగా ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయడం లేదన్నారు. సర్వీస్‌రూల్స్ లేని కారణంగా ఎంఇఓ, డివైఇఓ,

డైట్ లెక్చరర్స్, జెఎల్ వంటి పదోన్నతు లు రాకుండా ఉపాధ్యాయులు నష్టపోతున్నారన్నారు. పండిట్స్, పిఇటి అప్‌గ్రేడేషన్ పోస్టుల పదోన్నతుల్లో ఉన్న వివాదం కూడా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. దసరా సెలవుల్లోనే బదిలీలు జరపాలనే ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం ఈ యేడాది బదిలీలు లేవని ప్రకటిస్తోందని, ఉపాధ్యాయుల బదిలీల వల్ల ఎవరికి నష్టం జరుగుతుందో చెప్పాలన్నారు.

ఫ్యాప్టో నేతలు పాండురంగవరప్రసాద్, ఎం.రాజేంద్రప్రసాద్, పి.కృష్ణయ్య, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఏ.ఉమా మహేశ్వరరావులు మాట్లాడుతూ పదోన్నతుల ద్వారా ఖాళీ అయిన ఎస్‌జిటిలు, ఎస్ఏ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు మాట్లాడుతూ ఆగస్టు 8వ తేదీన విద్యాశాఖమంత్రి ఉపాధ్యాయ సంఘాలతో జరిపిన సమావేశ మినిట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నాలో ఆర్.వరుణ్‌కుమార్, వి.శ్రీనివాసరావు, ఇ.వి.రామా రావు, టి.నాగరాజు, ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్, కైతేపల్లి దాస్, కె. రాజేంద్రప్రసాద్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### విద్యారంగ సమస్యలపై సాచివేత ధోరణి




ఉపాధ్యాయులు, విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాప్టో పిలుపుమేరకు గుంటూరు కలెక్టరేట్ ఎదుట సెప్టెంబర్ 25న ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సిపిఎస్ రద్దు, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్య వక్తగా పాల్గొన్న పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ధర్నా చేయాల్సి వస్తుందని తాము అనుకోలేదని అన్నారు. ఏ సమస్యనూ పరిష్కరించ కుండా, కనీసం సిఎం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా సమస్యలపై కాలయాపన చేయటం సరికాదన్నారు. సిపిఎస్‌ను నెల రోజుల్లో రద్దు చేస్తామని చెప్పి నాలుగు నెలలైనా రద్దు చేయలేదని గుర్తు చేశారు. అప్‌గ్రేడ్ చేసిన పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఏపిజెఏసి సెక్రటరీ జనరల్ సిహెచ్.జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సమస్యలను పరిష్కరిస్తుందని ఎంతో ఓపికగా ఎదురు చూశామని, కానీ ఆ దిశగా ప్రభుత్వ చర్యలు లేవనీ అన్నారు. ధర్నాలో ఫ్యాప్టో రాష్ట్ర కోశాధికారి జి.శౌరిరాయలు, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ వివి శ్రీనివాసరావు, నేతాంజనీయ ప్రసాద్, ఫ్యాప్టో కో-చైర్మన్ బసలింగారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి గౌస్, రామచంద్రయ్య, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.

**ప్రకాశం జిల్లా**

### బదిలీల కోసం రోడ్డెక్కాలా....



ఉపాధ్యాయుల బదిలీల కోసం రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఫ్యాప్టో మాజీ చైర్మన్ పి.బాబురెడ్డి విమర్శించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 25న ఫ్యాప్టో ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం బదిలీలు చేయకపోతే మరో రెండేళ్లపాటు ఎదురుచూడాలన్నారు. దసరా సెలవుల్లోనే బదిలీలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రులు, ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్తే ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు. గత ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ ఇస్తామని ప్రకటించారని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. సర్వీస్‌రూల్స్ లేని కారణంగా ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంఇఓలు, డిప్యూటీ డిఇఓలు, డైట్ లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటన్నింటిని యుద్ధప్రాతిపదికన భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వీరారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలను చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యుటియఫ్ అధ్యక్షులు ఎస్.రవి, ఫ్యాప్టో జిల్లా జనరల్ సెక్రటరీ సిహెచ్.శ్రీనివాసులు, ఇతర సంఘాల నాయకులు జిఎస్ఆర్ సాయి, ఎన్.శరత్‌బాబు, ఐ.విజయసారధి, బి.రఘుబాబు, కె.ఎర్రయ్య, ఎస్.మాధవరెడ్డి, పివి సుబ్బారావు, శరత్ చంద్ర, డి.శ్రీను పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించాలని ఫ్యాప్టో డిమాండ్ చేసింది. సెప్టెంబర్ 25న కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యల

పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధ్యాయ సంఘాలు ధర్నా కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని భావించామన్నారు. ఇందుకు విరుద్ధంగా సమస్యలు అధికం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదన్నారు. ముఖ్యంగా సర్వీస్ రూల్స్ విషయంలో న్యాయపరంగా ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీనివల్ల ఎంఇఒ, డిప్యూటీ ఇఒ, డైట్ లెక్చరర్స్, జెఎల్ వంటి పదోన్నతులు కల్పించకపోవడంతో ఉపాధ్యాయులు నష్టపోతున్నారన్నారు. పండిట్స్, పిఇటిల అప్‌గ్రేడేషన్ పోస్టుల ఉద్యోగోన్నతిలో వివాదం పరిష్కారానికి నోచుకోలేదన్నారు.

చిత్తూరు జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



సెప్టెంబర్ 25న స్థానిక డిఇఒ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శెట్టి రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు ఆర్థిక పరమైన అంశాలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన మాసంలోనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వందరోజుల పాలనలో ఎటువంటి చర్య తీసుకోలేదని దుయ్యబట్టారు. జిల్లా వ్యాప్తంగా చాలా పాఠశాలల్లో నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిఎస్‌సి ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో విద్యారంగ వ్యవస్థ చాలా వరకు కుంటుపడుతుందని ఆయన అన్నారు. సెక్రటరీ జనరల్ జి.వి.రమణ, కోశాధికారి రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ సుబ్రహ్మణ్యం చెంగల్రాయ నాయుడు, గంటా మోహన్, త్యాగరాజులు పాల్గొన్నారు.

కడప జిల్లా

### ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ జి.వి.నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 25న ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా విస్మరించారని తెలిపారు. సిపిఎస్ రద్దు చేయకుండా కమిటీని నియమించి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలులో లేకపోవడంతో ఎంఇఒ, ఉప విద్యాశాఖాధికారి, డైట్ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్ల పోస్టులకు పదోన్నతులు లేక ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, ఫ్యాప్టో కమిటీ సభ్యులు ఎం.రఘునాధరెడ్డి, ఎ.శ్యామ్ సుందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి పథకం ప్రైవేట్ పాఠశాలలకు అమలు చేయడం ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. దసరా సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ వై.సుబ్రహ్మణ్యం రాజు, జిల్లా సెక్రటరీ జనరల్ ఎస్.వి.సుబ్బరాజు, కోశాధికారి గురయ్య మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె.బాల గంగిరెడ్డి, జి.వి.సుబ్బారెడ్డి, ఎస్.జాబీర్, శ్రీనివాసులురెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, రామకృష్ణమూర్తి, బి.హరిప్రసాద్, కె.సురేష్‌బాబు, ఎస్.ఇలియాస్ బాష, ఎం.విజయకుమార్, వెంకటరమణయ్య, ఆదిశేషారెడ్డి, పి.మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

### ఉపాధ్యాయ బదిలీలు వెంటనే చేపట్టాలి




రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయుల బదిలీలను దసరా సెలవుల్లో చేపట్టాలని ఫ్యాప్టో రాష్ట్ర నేతలు జి.హృదయరాజు, కె.సురేష్‌కుమార్, ప్రకాష్‌రావులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 25న ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా చైర్మన్ తిమ్మన్న అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అకడమిక్ సంవత్సరం ప్రారంభం కావడంతో బదిలీలను చేపట్టలేక పోతున్నామని అనడం దుర్మార్గమన్నారు. వంద రోజుల వైసిపి పాలన అట్టర్‌ఫ్లాప్ అని విమర్శించారు. పాదయాత్ర సందర్భంగా ప్రతిపక్షనేత హోదాలో ఉన్న సిఎం జగన్మోహన్ రెడ్డి సిపిఎస్ రద్దు చేస్తామని హామీలిచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి

వచ్చి 4 నెలలయినా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్, జిల్లా నాయకులు తిమ్మన్న, ఫ్యాప్టో నాయకులు డి.రామశేషయ్య, రంగన్న, కృష్ణ, మధుసూదన్, ఓంకార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## ఉపాధ్యాయ బదిలీలు చేపట్టకపోతే ఉద్యమిస్తాం




ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని పలు సంఘాల నాయకులు, ఫ్యాప్టో నేతలు హెచ్చరించారు. స్థానిక డిఇఓ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట్ర నాయకుడు రఘురామిరెడ్డి, ఇతర నాయకులు నరసింహులు, ముత్యాలప్ప, మహమ్మద్‌జిలాన్, గోవింద్, అశోక్, సూర్యుడు, రామాంజనేయులు, వెంకటరెడ్డి, రఫీ, ఎస్.వి.వి.రమణయ్య తదితరులు మాట్లాడారు. బదిలీలు చేపట్టకపోతే మరో రెండేళ్లు అవకాశం ఉండదన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే బదిలీలు చేపట్టాలని కోరారు. అప్‌గ్రేడ్ అయిన పండితులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులకు జిఓ 73,74 ప్రకారం అర్హులైన కేటగిరీ-3 ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని కోరారు. రూ.398/-లు వేతనంతో కూడిన స్పెషల్ టీచర్లందరికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. అలాగే అప్‌గ్రేడ్ అయిన స్కూళ్లలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు మంజూరు చేయాలని, రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో తెలుగు మీడియం కొనసాగించాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తరువాత డిఇఓ, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరత్నం, పెద్దన్న, నాగభూషణం, సుధాకర్, జార్జ్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి




కర్నూలు జిల్లా : ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఏపిటిఎఫ్, యుటియఫ్, డిటిఎఫ్, డిటిఏ, బిసిటియు, ఎస్‌జిటిఎఫ్, జిటిఏ, పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సెప్టెంబర్ 18న డిఇఓ కార్యాలయంను ముట్టడించారు. పదోన్నతుల విషయంలో డిఇఓ నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని, ఉపాధ్యాయుల మధ్య గొడవలకు కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు సవ్యంగా జరపాల్సిన పదోన్నతులు జిల్లాలో నిలిచిపోయాయని, పిఎస్‌హెచ్ పదోన్నతులు 1996 డిఎస్‌సి టీచర్ల జాబితా నుంచి ఇవ్వడంపై స్పష్టత ఇవ్వాలని అక్కడకు చేరుకున్న తహెరా సుల్తానాను నిలదీశారు. కాలయాపన చేస్తూ సమస్యలు సృష్టిస్తున్నారని, నిలిచిపోయిన పదోన్నతులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. పిఎస్‌హెచ్‌ఎం పదోన్నతులపై కొందరు న్యాయస్థానానికి వెళ్లారని డిఇఓ సమాధానం ఇవ్వడంతో తమ వైఖరి కారణంగానే వెళ్లారని సంఘాల నేతలు మండిపడ్డారు.

ఉపాధ్యాయ సంఘాలకు, డిఇఓకు ఈ సందర్భంగా కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. చివరికి పదోన్నతులు 1996 డిఎస్‌సి అభ్యర్థుల జాబితా నుంచి నిర్వహిస్తామని డిఇఓ హామీ ఇవ్వడంతో ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు.

అనంతరం యుటియఫ్ రాష్ట్ర నాయకుడు కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ 2017లో పాతవారికి పదోన్నతి విషయంలో చివరి అవకాశమని చెప్పి పునరావృతం చేయడంతోనే సమస్య మొదలైం దన్నారు. పైరవీలు సాగనివ్వమని, అర్హులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కుటుంబ సంక్షేమ పథకం చెక్కుల పంపిణీ



**జగ్గంపేట :** సెప్టెంబర్ 23న దివంగత జి.వెంకట లక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.2,50,000/-లు సంఘీభావ విరాళ చెక్ కుటుంబ సంక్షేమ పథకం జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకరవర్మ చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యం.వి. సాయిరామ్, రాష్ట్ర కౌన్సిలర్ పి.వి.వి.సత్యనారాయణ, జగ్గంపేట మండల శాఖ ప్రధానకార్యదర్శి జి.వి.సింగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**1.** ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గడువు పెంపు
**జిఓ ఎంఎస్ నం.114 జిఏడి; తేది.09.09.2019**

**2.** పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఎన్నికపై మార్గదర్శకాలు
**ఆర్‌సి నం.3939/ఎపిఎస్ఎస్ఏ/ఏ6/సిఎంఒ ఎస్‌పిడి; తేది.15.09. 2019**

**3.** డిపార్ట్‌మెంట్ పరీక్షల ఫీజు పెంపుదల
**జిఓ ఎంఎస్ నం.121 జిఏడి; తేది.17.09.2019**

**4.** పాఠశాల విద్యార్థులకు వైఎస్ఆర్ కంటివెలుగు కార్యక్రమం
**ఆర్‌సి నం.365/డిడి (డిఆర్‌వైఎస్ఆర్‌కెవి)/2019 సిఎస్ఇ; తేది. 18.09.2019**

**5.** మధ్యాహ్న భోజన పథకం కార్మికుల గౌరవ వేతనం పెంపుదల
**ఆర్‌సి నం. ఇఎస్ఇ02-27021/37/2019-ఎండిఎం సిఎస్‌సి; తేది.19.09.2019**

**6.** గ్రామ సచివాలయంలో నియమించబడిన విద్యా సహాయకుని విధులు
**జిఓ ఎంఎస్ నం.107 సాంఘిక సంక్షేమశాఖ; తేది.25.09.2019**

**7.** మెడికల్ రీయింబర్స్‌మెంట్ 31.12.2019 వరకు పొడిగింపు
**జిఓ ఆర్‌టి నం.482 హెల్త్ మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్; తేది. 25.09.2019**

**8.** రూ.398/-ల వేతనంపై పెన్షన్ నిర్ధారించబడిన పెన్షన్ నిలుపుదల గురించి
**మెమో నం.డి4/810034/2019 డిటిఏ; తేది.26.09.2019**

**9.** ఏపిజిఎల్ఐ ఋణాలు, క్లయిమ్‌ల చెల్లింపు నిమిత్తం బడ్జెట్ విడుదల
**జిఓ ఆర్‌టి నం.1630 ఆర్థిక; తేది.27.09.2019**

**10.** జనవరి 2019 నుండి జూన్ 2019 వరకు ఉద్యోగ విరమణ చేసిన వారికి జిఐఎస్ లెక్కింపు పట్టికలు
**జిఓ ఎంఎస్ నం.131 ఆర్థిక; తేది.27.09.2019**

**11.** పాఠశాల అకడమిక్ క్యాలెండర్ పాటించాలని ఉత్తర్వులు
**ఆర్‌సి నం.235/ఇఎస్.టిటి 1-1/2019-2 సిఎస్ఇ; తేది.28.09. 2019**

**12.** వివిధ గ్రాంట్ల వినియోగం గురించి మార్గదర్శకాలు
**ఆర్‌సి నం.94/ఎ3/ఏపిఎస్ఎస్/2019 ఎస్‌పిడి; తేది.30.09.2019**

### జనవరి 2019 నుండి జూన్ 2019 వరకు ఉద్యోగ విరమణ చేసిన వారికి జిఐఎస్ లెక్కింపు పట్టికలు

### జిఓ ఎంఎస్ నం.131 ఆర్థిక; తేది.27.09.2019

| unit start year | Andhra Pradesh State Employees Group Insurance Scheme | | | | | |
|---|---|---|---|---|---|---|
| ↓ | Accumulated Saving Fund of one unit up to Jun 2019 | | | | | |
| | ↓ closing month in the year 2019 ↓ | | | | | |
| | Jan-19 | Feb-19 | Mar-19 | Apr-19 | May-19 | Jun-19 |
| 1984 | 23239.02 | 23404.48 | 23570.00 | 23735.59 | 23904.35 | 24073.18 |
| 1985 | 21299.51 | 21452.03 | 21604.62 | 21757.28 | 21912.86 | 22068.50 |
| 1986 | 19542.41 | 19683.21 | 19824.09 | 19965.04 | 20108.66 | 20252.36 |
| 1987 | 17950.56 | 18080.75 | 18211.02 | 18341.35 | 18474.15 | 18607.02 |
| 1988 | 16508.42 | 16629.00 | 16749.65 | 16870.37 | 16993.37 | 17116.43 |
| 1989 | 15201.92 | 15313.79 | 15425.73 | 15537.74 | 15651.85 | 15766.03 |
| 1990 | 14018.29 | 14122.27 | 14226.32 | 14330.44 | 14436.50 | 14542.63 |
| 1991 | 12945.98 | 13042.81 | 13139.71 | 13236.68 | 13335.45 | 13434.29 |
| 1992 | 11974.52 | 12064.87 | 12155.30 | 12245.79 | 12337.95 | 12430.19 |
| 1993 | 11094.42 | 11178.91 | 11263.47 | 11348.10 | 11434.27 | 11520.52 |
| 1994 | 10267.26 | 10346.21 | 10425.23 | 10504.31 | 10584.84 | 10665.44 |
| 1995 | 9175.42 | 9247.09 | 9318.82 | 9390.63 | 9463.74 | 9536.91 |
| 1996 | 8205.33 | 8270.53 | 8335.80 | 8401.14 | 8467.65 | 8534.23 |
| 1997 | 7343.42 | 7402.87 | 7462.40 | 7521.99 | 7582.64 | 7643.36 |
| 1998 | 6577.62 | 6631.97 | 6686.39 | 6740.88 | 6796.32 | 6851.83 |
| 1999 | 5897.22 | 5947.03 | 5996.92 | 6046.87 | 6097.69 | 6148.57 |
| 2000 | 5291.59 | 5337.37 | 5383.21 | 5429.13 | 5475.83 | 5522.59 |
| 2001 | 4747.13 | 4789.28 | 4831.50 | 4873.78 | 4916.78 | 4959.84 |
| 2002 | 4251.53 | 4290.38 | 4329.29 | 4368.27 | 4407.89 | 4447.59 |
| 2003 | 3798.30 | 3834.12 | 3870.01 | 3905.97 | 3942.51 | 3979.12 |
| 2004 | 3382.89 | 3415.94 | 3449.06 | 3482.26 | 3515.97 | 3549.76 |
| 2005 | 2999.38 | 3029.88 | 3060.45 | 3091.08 | 3122.19 | 3153.37 |
| 2006 | 2645.09 | 2673.22 | 2701.42 | 2729.70 | 2758.40 | 2787.16 |
| 2007 | 2317.77 | 2343.72 | 2369.74 | 2395.84 | 2422.31 | 2448.85 |
| 2008 | 2015.38 | 2039.32 | 2063.32 | 2087.40 | 2111.81 | 2136.30 |
| 2009 | 1736.02 | 1758.09 | 1780.24 | 1802.45 | 1824.97 | 1847.55 |
| 2010 | 1477.93 | 1498.29 | 1518.71 | 1539.20 | 1559.96 | 1580.79 |
| 2011 | 1239.50 | 1258.26 | 1277.10 | 1296.00 | 1315.14 | 1334.35 |
| 2012 | 1019.89 | 1037.19 | 1054.56 | 1072.00 | 1089.65 | 1107.36 |
| 2013 | 818.52 | 834.48 | 850.51 | 866.60 | 882.88 | 899.23 |
| 2014 | 633.77 | 648.50 | 663.29 | 678.16 | 693.18 | 708.27 |
| 2015 | 464.26 | 477.86 | 491.52 | 505.26 | 519.13 | 533.06 |
| 2016 | 308.55 | 321.11 | 333.74 | 346.44 | 359.25 | 372.13 |
| 2017 | 164.82 | 176.42 | 188.09 | 199.83 | 211.66 | 223.56 |
| 2018 | 31.71 | 42.42 | 53.20 | 64.05 | 74.98 | 85.98 |
| 2019 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |

# ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

## తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు



చింతా శ్యామ్‌కుమార్, ఆత్రేయపురం మండలం
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత



షేక్. సాయిబాబ్జీ కోరుకొండ మండలం
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత



అమెరికా వారి ప్రతిష్టాత్మక పురస్కారం 2019
Literacy and Education రంగంలో పొందిన
శ్రీమతి మొతికి విజయగౌరి గారికి శుభాకాంక్షలు



ఎ.బి.వి.ప్రసాద్ ఏలేశ్వరం (మం)



సి.హెచ్.తులసీరావు, కడియం (మం)



పి.సత్యసాయిబాబు, మామిడికుదురు (మం)



రేవు అప్పలస్వామి ఐ.పోలవరం (మం) పదోన్నతి శుభాకాంక్షలు



కె.కృపదేవ్ సీతానగరం (మం)



వై.శ్రీదేవి కడియం (మం)



సి.హెచ్.షారోన్‌రోజ్, రావులపాలెం(మం)

యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ




పి.శాంతిజ్యోతి ఆత్రేయపురం (మం)



గుడాల సువర్ణజ్యోతిరాజు అనపర్తి (మం)



జి.నాగసుబ్రహ్మణ్యం గోకవరం (మం)



ఎమ్.వరహాలరావు జగ్గంపేట (మం)



బి.తుక్కయ్య పెద్దాపురం (మం)



వై.నాగేశ్వరరావు పెద్దాపురం (మం)
పదవీ విరమణ శుభాకాంక్షలు



సిహెచ్.ప్రమీల కాకినాడ రూరల్ (మం)



ఎ.సత్యనారాయణ కోరుకొండ (మం)



గుడాల వెంకటరమణ అల్లవరం (మం)

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub:07/10/2019 Dt.of Posting: 11,12/10/2019 No.of Pages : 44 Licence No. D/VJ/159/2018-20

# జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశాలు


పశ్చిమగోదావరిలో


కర్నూలులో


తూర్పుగోదావరిలో


కడపలో


శ్రీకాకుళంలో


గుంటూరులో


నెల్లూరులో


ప్రకాశంలో


అనంతపురంలో


కృష్ణాలో


చిత్తూరులో


కర్నూలు సదస్సులో


శ్రీమతి కె.వినోద కుమారి, ఎస్‌జిటి, ఎంపిపిఎస్, అంకమ్మ సత్రం, ఇందుకూరుపేట, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా వారి రిటైర్‌మెంట్ సందర్భంగా రాష్ట్ర కేంద్రానికి రూ.2000/-లు విరాళం


శ్రీ పి.వి.ఆర్.ఎస్.ఎస్.సూర్యానారాయణ బిఏ, బిఇడి ప్రధానోపాధ్యాయులు, ఎంపిపిఎస్, ఎల్.వి.ఎన్.పురం భీమవరం (మం), పశ్చిమగోదావరి జిల్లా వారి రిటైర్‌మెంట్ సందర్భంగా రాష్ట్ర కేంద్రానికి రూ.2000/-లు విరాళం

TO

________________________

________________________

________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520 002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao